ఆదివారం
నీ వారంతోబాటు నీ బెలిస్తే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

27-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 27, పేజీలు : 10+6 వెల : 6.50

ఇ-సంజీవని యాప్‌తో 10 కోట్ల మందికి లబ్ధి

సముద్రంలో ఓడ మునక: 43 మంది మృతి 13లో



## జోడో-2కు రాహుల్ సిద్ధం

### ఈసారి తూర్పు నుంచి పశ్చిమకు యాత్ర

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 26:** భారత్‌జోడో యాత్రను విజయవంతంగా ముగించిన ఎఐసిసి మాజీఅధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఈసారి తూర్పు నుంచి పశ్చిమప్రాంతానికిపాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. భారత్‌జోడో యాత్రను అన్ని వాతావరణాల్లోను విజయవంతంగా ముగించిన కారణంగా ప్రజలసమస్యలను మరింతగా అవగాహన చేసుకునేందుకు వీలయిందని, విద్వేష ప్రచారాలు, నిరుద్యోగం ఏ స్థాయిలో ఉందోకూడా ప్రజలు తెలియ జెప్పారని ఎఐసిసికార్యదర్శి జైరామ్‌రమేష్ చెప్పారు. ఒక తపస్య మాదిరిగా రాహుల్ భారత్ జోడోయాత్రను ముందుకు తీసుకెళ్లార న్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహించిన ఈ జోడోయాత్రలో వేలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు వివిధ రంగాలప్రముఖులు కూడా పాల్గొన్నా రన్నారు. ఇపుడు తూర్పునుంచి పశ్చిమ ప్రాంతానికి యాత్ర నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు వేస్తోందన్నారు. అరుణా చల్‌ప్రదేశ్‌లోని పాశి ఘాట్ నుంచి గుజరాత్ లోని పోర్బందర్‌వరకూ ఈ యాత్ర జరుగుతుందని తెలిపారు. ఈయాత్ర జోడోయాత్ర కంటే ≫2

## లారీని ఢీకొన్న కారు

### కుప్పంలో దుర్ఘటన

### ముగ్గురు విద్యార్థులు మృతి

**కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలో గుడుపల్లె మండలం శెట్టిపల్లి వద్ద ఆదివారం వేకువ జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వైద్య విద్యార్థులు, ఓ ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం చెందాడు. ఈసంఘటనకు సంబంధించి రూరల్ సిఐ రియాజ్ అహ్మద్, గుడుపల్లె ఎస్సై రామాంజనేయులు తెలిపిన మేరకు వివరాలిలా.. నెల్లూరు జిల్లా పెనుంబర్తి గ్రామానికి చెందిన సచీంద్రరెడ్డి కుమారుడు శ్రీవికాస్‌రెడ్డి (21), అన్నమయ్య జిల్లా రెడ్డివారిపల్లికి చెందిన సుబ్బారాయుడు కుమారుడు తలారి ప్రవీణ్‌కుమార్ (24)లు కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో చదువుతున్నారు. వీరిలో శ్రీవికాస్‌రెడ్డి ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం, ప్రవీణ్‌కుమార్ మూడో సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్నాడు. వీరిలో ఒకరి జన్మదినం నేపథ్యంలో మదనపల్లి మిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో చదువుతున్న ≫2



## కళాతపస్వి విశ్వనాథ్ సతీమణి జయలక్ష్మి కన్నుమూత

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కళాతపస్వీ, ప్రముఖ దర్శకుడు, దర్శకదిగ్గజం కాశీనాథుని విశ్వనాథ్ కుటుంబంలో మరో విషాదం చోటుచేసుకుంది. ఈ నెల 2న కె.విశ్వనాథ్ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన చనిపోయిన 24 రోజులకే ఆదివారం ఆయన అర్ధాంగి జయలక్ష్మి(86) తీవ్ర గుండె పోటుతో తుదిశ్వాస విడిచారు. కొన్ని రోజుల వ్యవధిలోనే కె.విశ్వనాథ్ దంపతులు ఈ లోకాన్ని వీడడం వారి కుటుంబ సభ్యులను మరింత విచారానికి గురిచేస్తోంది. కె.విశ్వనాథ్ మరణించినప్పటి నుంచి ఆమె తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. జయలక్ష్మి ≫2




## మార్చి 14 నుంచి అసెంబ్లీ సమావేశాలు

### 17న బడ్జెట్ సమర్పించే అవకాశం

### తొలిరోజునే కొత్త గవర్నర్ ప్రసంగం

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు మార్చి14న జరగనున్నాయి, ఈ సమావేశాల్లో తొలి రోజునే శాసనసభ, శాసన మండలిలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. గవర్నర్ ప్రసంగానికి 15వ తేదిన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ప్రవేశపెడతారు. అదే రోజున ముఖ్య మంత్రి వైఎస్ జగన్ సమాధానం ఇస్తారు. సభలను 10 నుంచి 12 రోజుల్లో ముగించే దిశలో కార్యాచరణ రూపొందించారు. సమావేశాల్లో కీలకమైన బడ్జెట్‌ను 17వ తేదిన ప్రవేశపెడతారు. సమావేశాలకు ఉగాది సందర్భంగా మార్చి22న,ఆ మరుసటి దినాన శెలవులను ఇచ్చే అవకాశాలున్నాయి. విశాఖలో మార్చి 28,29 తేదిల్లో జీ-20 సదస్సులు జరుగుతాయి. ఆ దృష్ట్యా అసెంబ్లీ సమావేశాలను వాటికన్నా ముందుగా 25వతేది, తప్పితే 27వ తేదిన ముగిస్తారు. ఈ సమావేశాల్లో పరిపాలనా వికేంద్రీకరణ, రాజధానుల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించే అవకాశంగాని, తీర్మానం చేసే అవకాశంగాని లేదంటున్నారు.

ఈ వ్యవహారం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఆ దిశలో చర్చ అనవసరం అని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అయితే విశాఖపట్టణానికి తాను కార్యనిర్వాహణ అంశాల పరంగా వెళ్లడం, తన మజిలీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలపై సిఎం జగన్ ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశాలున్నాయని ≫2

# సిసోడియా అరెస్టు

### ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక మలుపు

### 8 గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి ఢిల్లీ డిప్యూటీ సిఎంను అరెస్టు చేసిన సిబిఐ

### ఈ కేసులో ఇప్పటిదాకా అరెస్టయినవారు 12 మంది

### ఢిల్లీ అంతటా భారీ భద్రత



ఆదివారం సిసోడియాను అరెస్టుచేసి తీసుకెళుతున్న పోలీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం ఆదివారం నాడు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో మొదటి నుంచి మొదటి ముద్దాయిగా సిబిఐ చెబుతూ వచ్చిన ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను ఎనిమిదిన్నర గంటల సుధీర్ఘ విచారణ తరువాత సిబిఐ అధికారులు ఆదివారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో అరెస్టు చేశారు. ఉదయం నుంచి ఢిల్లీలో జరిగిన నాటకీయ పరిణామాల మధ్య 11 గంటల సమయంలో సిసోడియా భారీ కాన్వాయ్‌తో సిబిఐ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లారు. అంతకు ముందే ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈరోజు తనను అరెస్టు చేసే అవకాశాలున్నాయని, తాను జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా వున్నానని తెలిపారు. సిసోడియా అరెస్టుతో ఈ కేసులో సిబిఐ అరెస్టు చేసిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. ఇంతకు ముందు విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, గోరంట్ల బుచ్చిబాబులను అరెస్టు చేసిన సిబిఐ తాజాగా ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను కటకటాల్లో నెట్టింది. కాగా సిసోడియా అరెస్టుపై ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు. కేంద్రంలోని బిజెపి సర్కారు కావాలనే తమను టార్గెట్ చేసిందని, దీనివల్ల వారికి ఒరిగేది ఏమీ వుండదని ఆయన అన్నారు. కాగా సిసోడియాను సోమవారం నాడు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచనున్నారు.

మరోవైపు సిసోడియాను మరింతగా విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని సిబిఐ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేయనుంది. సిసోడియా అరెస్టు క్రమంలో సిబిఐ ప్రధాన కార్యాలయ సమీపంలో 144 సెక్షన్ అమలు చేశారు. సంచలనంరేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో సిబిఐ విచారణకు సంబంధించి దాదాపు ఏడాది తరువాత కీలక పరిణామాలు ≫2

# ఎస్సీ, ఎస్టీల పరిరక్షణకు చర్యలు

### • అత్యాచార నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు • అత్యాచారం, హత్యకు గురైనవారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం • బాధితులకు రూ. 10 లక్షల దాకా పరిహారం: సిఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక పరిరక్షణ కోసం పూర్తి స్థాయి కార్యచరణను ప్రభుత్వం చేపట్టింది. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు ఆయా కేసుల విచారణ వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంది. ఈ కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంది. ఈ కేసులో దోషులు తప్పించుకోకుండా అన్ని సాక్ష్యాధారాలను సేకరించాలని సిఎం జగన్ పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. అంతేకాకుండా ఎస్టీ,ఎస్సీ అత్యాచార నిరోధక చట్ట పరిధిలో కేసుల విచారణ వేగవంతంగా జరగాలని ఎపి సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరగాలన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు,సూచనలపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఈ అంశంపై స్పష్టమైన విధి,విధానాలతో కార్యచరణకు దిగాలన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై. వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులకు వ్యతిరేకంగా రూపొందించిన చట్టంపై ప్రజలందరికి, కీలకంగా దళిత, గిరిజన, ఆదివాసీ వర్గాలకు విస్తృత ప్రచారంద్వారా అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను అడ్డుకునేందుకు యత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేసేందుకు పూర్తి స్థాయి నిఘాను ఏర్పాటు చేసింది. ఎస్టీ.,ఎస్సీ అత్యాచార చట్టాల పరిధిలో ఏ కేసు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఎస్టీ,ఎస్సీ వర్గాలకు చెందిన బాలికలపై లైంగిక వేధింపులు, దాడులు, అత్యాచార ఘటనల్లో దోషులను నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని నిర్ణయం తీసుకుంది.

అంతేకాకుండా ఈ కుటుంబాలకు తక్షణం నష్టపరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అన్ని సందర్భాల్లో అండగా నిలిచేందుకు వీలుగా అత్యాచార నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. ఎస్సీ,ఎస్టీఅత్యాచార నిరోధక చట్టం అమలు, ఆయా ఫిర్యాదుల పరిష్కారంలో సాధిస్తున్న ఫలితా ≫2

## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ: మంత్రులు

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** 2024లో జరగనున్న ఎన్నికల్లో కూడా వార్‌వన్‌సైడ్‌గానే ఉంటుందని వైఎస్సార్సీ మంత్రులు ధీమా వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో తామే గెలుస్తామని, 18 మంది ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తే అందులో 11మంది బిసిలేనని తెలిపారు. జగన్ సంక్షేమపథకాలే గెలిపిస్తాయని అభిప్రాయం వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సి నవ్యూహం, అభ్యర్థులతో కలసి ప్రచారం తదితర అంశాలపై ఆదివారం తిరుపతిలోని ఓ హోటల్‌లో ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, రాష్ట్రమంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, ప్రభుత్వ విప్,చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీమంత్రి,ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి,ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన రెడ్డి, ఆదిమూలం, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వత ≫2

## చర్చలు కాదు.. జీతాలు కావాలి



### కిరాణా కొట్టువారు ప్రభుత్వ ఉద్యోగులను చులకన భావంతో చూస్తున్నారు : ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు

### సమస్యల పరిష్కారం కోసం మార్చి9 నుంచి దశల వారీ ఆందోళన

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో జరిపిన చర్చల వలన ఎటువంటి ప్రయోజనం లేదని ఎపి ఉద్యోగులు సంయుక్త కార్యచరణ సమితి(ఎపిజెఎసి) అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. మంత్రుల బృందంతో మాటలు ఛాయ్ బిస్కెట్ సంప్రదింపులే తప్ప ఫలితం లేదన్నారు. విజయవాడ రెవెన్యూ భవన్‌లో ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలప చర్చించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిందిచాలు ఇక ఉద్యమ కార్యచరణ చేపడదామన్నారు. మార్చి 9,10 తేదిల్లో నల్లబ్యాడ్జీ ధరించి నిరసన నిర్వహించాలన్నారు. మార్చి 13,14న కలెక్టరేట్లు, ఆర్డీవో కార్యాలయాల వద్ద భోజన విరామ సమయంలో ఆందోళన చేపడతామన్నారు. మార్చి 15,17,20 తేదిల్లో అన్ని జిల్లా కలెక్టరేట్లవద్ద ధర్నాలు నిర్వహించాలన్నారు. మార్చి 21 నుంచి ఉద్యోగ సమయ వేళల్లోన పనిచేసేలా వర్క్ రూల్ అమలుచేయాల్నారు. మార్చి 21 నుంచి సెల్‌డౌన్, అన్ని ప్రభుత్వ యాప్‌లను బంద్ చేస్తామన్నారు. మార్చి24న హెచ్‌వోడీ కార్యాలయాల వద్ద ధర్నాలు, మార్చి 27న కరోనాతో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలను పరామర్శిస్తామన్నారు. ఏప్రిల్1న చనిపోయి ఉద్యోగుల కుటుంబాలు సహా సమస్యల్లో ఉన్న ఉద్యోగులు కుటుంబాలు సహా సమస్యల్లో ఉన్న ఉద్యోగుల కుటుంబాలన పరామర్శిస్తామన్నారు.

ఏప్రిల్ 3న ఛలో స్పందన కార్యక్రమం ద్వారా మెమోరాండం ఇస్తామన్నారు. ఏప్రిల్ 5న రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో మలిదశ ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామన్నారు. తమ సమస్యల పరిష్కారంపై ఇక రాజీలేని పోరు సాగుతుందన్నారు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిబ్రవరి13న ఎపీజెఏసీ 50 పేజీల వినతి పత్రం ఇచ్చామన్నారు. ఐనా ఎలాంటి స్పందన లేదన్నారు. ఉద్యోగులు చట్టబద్దంగా దాచుకున్న డబ్బును రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన జీత భత్యాలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులను చులకనగా భావిస్తోందన్నారు. ఉద్యోగులు ఎంతో ఓర్పుతో ఎదురు చూస్తుంటే దాన్ని చేతగానితనంగా చూస్తోందన్నారు. చలో విజయవాడ కార్యక్రమం జరిపి ఏడాది గడిచినా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించలదన్నారు. మంత్రుల బృందంతో జరిపిన చర్చలన్నీ టీ.బిస్కెట్లు తంతుగా మారిందని బొప్పరాజు పదే,పదే వ్యాఖ్యానించారు. నెల్లో 20వ తేది వరకు ఉద్యోగులకు జీతాలు ఇస్తునే ఉన్నారన్నారు. జీతాలు రాకపోవడంతో ఆర్థిక సమస్యలతో ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కిరాణా కొట్టువారు కుడా ప్రభుత్వ ఉద్యోగులను చులకన భావంతో చూస్తున్నారన్నారు. మా ఉద్యమానికి అన్ని ప్రజా సంఘాలు సహకరించాలని, ఉద్యోగ సంఘాలు కలిసి రావాలని కోరుతున్నామన్నారు.

## టిడిపికి అధికారంవస్తే స్వర్ణముఖిపై శాశ్వత కాజ్‌వే: లోకేష్

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగుసంవత్సరాల వైఎస్సార్సీ అసమర్థ ప్రభుత్వం పోవాలని, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం రావాలని తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారిని వేడుకున్నట్లు టిడిపి యువనేత నారాలోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్రలో భాగంగా 28వరోజు ఆదివారం ఉదయం మాజీమంత్రి అమరనాథరెడ్డి, చిత్తూరుజిల్లా పార్లమెంట్ ఇన్‌ఛార్జి, చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పులివర్తినాని, రాయలసీమ మీడియా ఇన్‌ఛార్జి శ్రీధర్‌వర్మతో కలసి తిరుచానూరు పద్మావతి అమ్మవారినిదర్శించుకున్నారు. అనంతరం తిరుచానూరు సమీపంలోని తనపల్లి వద్ద 2021లో వరదలకు కొట్టుకుపోయిన స్వర్ణముఖి కాజ్‌వేను పరిశీలించారు. గతవరదలకు కొట్టుకుపోయిన స్వర్ణముఖి 7లో కాజ్‌వేలు ≫2



ఆదివారం ప్రధాని మోడీతో భేటీ అయిన గవర్నర్ అబ్దుల్ నజీర్

## ప్రధాని మోడీతో గవర్నర్ నజీర్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. శనివారం నుంచి ఆయన ఢిల్లీలో పర్యటిస్తున్నారు. తన పర్యటనలో రెండవ రోజైన నేడు ఆయన ప్రధాని నరేంద్రమోడీని కలుసుకున్నారు. ఏపీ గవర్నర్‌గా బాధ్యతలను స్వీకరించిన జస్టిస్ అబ్దుల్ నశీర్‌ను ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపీ గవర్నర్ బాధ్యతలు తనకు అప్పగించినందుకు జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. మోడీకి పుష్ప గుచ్ఛానీ, జ్ఞాపికను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అందజేసారు. ఈ సందర్భంలో ప్రధాని నరేంద్రమోడీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కొద్ది సేపు మర్యాద పూర్వకంగా సంభాషణ కొనసాగించారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌ను కలుసుకున్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

## హైదరాబాద్‌లో మెడికో ప్రీతి మృతి

### ఐదు రోజులు మృత్యువుతో పోరాడి తుదిశ్వాస



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి26:** వైద్య విద్యార్థిని ప్రీతి ఐదురోజులుగా మృత్యువుతోపోరాడి ఆదివారంరాత్రి మృతి చెందింది. సీనియర్ వేధింపులు తట్టుకోలేక వరంగల్ ఎంజీఎంలో ఆత్మహత్యకు యత్నించిన పీజీ వైద్య విద్యార్థినికి నిమ్స్‌లో చికిత్స అందించారు. ఆరోగ్యం మరింత క్షీణించడంతో రాత్రి 9.10 గంటలకు ఆమె తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ప్రకటించారు. కాకతీయ మెడికల్ కాలేజీల్లో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతిని సీనియర్ పీజీ విద్యార్థి సైఫ్ కొన్నాళ్లుగా వేధిస్తుండటంతో తాళలేక ఆమె హానికరమైన ఇంజెక్షన్ చేసుకుని బలవన్మరణానికియత్నించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన ప్రీతికి... తొలుత వరంగల్ ఎంజీఎంలో చికిత్స ≫2

27-02Pg2exHNWMJQE:Layout 1 2/27/23 12:56 AM Page 1





కేంద్రమంత్రి అమిత్‌షాను కలిసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

# అమిత్‌షాతో గవర్నర్ నజీర్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నూతన గవర్నర్ అబ్దుల్ నజీర్ తన ఢిల్లీ రెండవ రోజు పర్యటనల్లో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత నజీర్ తొలిసారిగా ఢిల్లీవచ్చారు. ఇప్పటికే ఆయన రాష్ట్రపతి,ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి నరేంద్రమోడీని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ క్రమంలోనే ఆయన అమిత్‌షాను కలిసి పుష్పగుచ్ఛాన్ని, జ్ఞాపికను అందజేశారు. కొద్ది సేపు అమిత్‌షాతో మర్యాద పూర్వకంగా ముచ్చటించారు.

# హైదరాబాద్‌లో మెడికో ప్రీతి మృతి

≫ అందించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తీసుకొచ్చారు. ఆమె ప్రాణాలు కాపాడేందుకు నిమ్స్ వైద్యుల బృందం ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. కాగా, ప్రీతి మృత దేహాన్ని అధికారులు అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించాల్సి ఉండగా, భారీ పోలీసుల బందో బస్తుతో మృతదేహాన్ని తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా, ప్రోటోకాల్ ప్రకారం కుటుంబ సభ్యులు సంతకం చేయకుండా ప్రతీ మృతదేహాన్ని తరలించేందుకు వీలు లేదు. దీంతో నిమ్స్‌లో ఐసియు లోనే ప్రీతి మృత దేహం ఉంది. ప్రీతి ఎలా చనిపోయిందో చెప్పకపోతే ప్రీతి మృతదేహాన్ని తీసుకెళ్లబోమని తల్లిదండ్రులు చెప్పగా, మృత దేహాన్ని తీసుకెళ్లకపోతే ప్యాక్ చేస్తామని ఐసియులోని కొందరు డాక్టర్లు నోరు జారడంతో తల్లిదండ్రులు కోపోద్రిక్తులయ్యారు.

ప్రీతి ఏ విధంగా చనిపోయిందో, ఐదు రోజుల పాటు జరిగిన ట్రీట్‌మెంట్ ఏంటో డాక్టర్లు మీడియాకు స్వయంగా తెలియజేయాలని ప్రీతి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. గిరిజన సంఘాల నేతలు, వివిధ పార్టీల నేతలు నిమ్స్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రీతి ఆత్మహత్య ఘటనపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని, విచారణ వేగవంతంగా జరిగేలా కమిటీని నియమించాలని నేతలు డిమాండ్ చేశారు. రాత్రి పొద్దుపోయే వరకు నిమ్స్ వద్ద ఉద్రిక్తత కొనసాగింది. ప్రీతి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రీతి కుటుంబానికి రూ.5కోట్ల ఆర్థిక సహాయం చేయాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

దీంతో నిమ్స్ ఉద్రిక్తతకు కారణమైన గిరిజన సంఘాల నేతలను,వివిధ పార్టీల నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వం స్పష్టమైన హామి ఇవ్వకుండా ప్రీతి మృతదేహాన్ని తరలింపును ఒప్పుకునేది లేదని తల్లిదండ్రులు ఆందోళన చేయగా, వారికి నచ్చ చెప్పేందుకు అధికారులు యత్నాలు చేస్తున్నారు. రాత్రి పొద్దుపోయాక ప్రీతి మృత దేహాన్ని బయటకు తరలించేందుకు వైద్య సిబ్బంది,పోలీసులు యత్నించగా, తల్లిదండ్రులు అడ్డుకున్నారు. దీంతో లోపలికి తీసుకెళ్లారు. మరోవైపు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కాలేజీ వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సిసోడియా అరెస్టు

≫ చోటుచేసుకున్నాయి. ఈ కేసులో సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా పేరును మొదటి ముద్దాయిగా చూపడం తెలిసిందే. అయితే సిసోడియాను అరెస్టు చేసేందుకు సిబిఐకి ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో ఆ విషయం ఏమీ తేయలేక పోయిందని వార్తలు వచ్చాయి. సిసోడియా ఇంటితో పాటు కార్యాలయంలో పలుదఫాలు తనిఖీలు చేయడం తెలిసిందే. ఇదే సమయంలో సిసోడియాను పలుమార్లు సిబిఐ విచారించడం విదితమే. సోదాల్లో ఏమీ దొరకలేదని సిసోడియా మీడియాకు చెప్పగా సిబిఐ అధికారులు దీనిపై మౌనం వహించారు.

ఇదే సమయంలో ఈ కేసులో సిబిఐ ఇప్పటి వరకు ముగ్గురిని అరెస్టు చేయగా ఈడీ ఎనిమిది మందిని అరెస్టు చేసింది. ఇదే సమయంలో సిబిఐతో పాటు ఈడీ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పలు ఛార్జీషీట్లు దాఖలు చేసినా ఇందులో ఎక్కడా సిసోడియా పేరును ప్రస్తావించక పోవడంతో ఆయన అరెస్టు వుండక పోవచ్చని ఆప్ కార్యకర్తలు భావించారు. ఇదే సమయంలో ఈ కేసులో సిబిఐతో పాటు ఈడీ అరెస్టు చేసిన వారిలో అరబిందో ఫార్మ డైరెక్టర్ శరత్‌చంద్రా రెడ్డి, విజయ్ నాయర్, సమీర్ మహేంద్రు, అభిషేక్ బోయినపల్లి, గోరంట్ల బుచ్చిబాబు, ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి తదితరులు వున్నారు. ఇదిలావుండగా ఢిల్లీ రాష్ట్ర డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను సిబిఐ అధికారులు ఇప్పటి వరకు అనేకసార్లు విచారించడంతో పాటు ఆయన ఇంటితో పాటు కార్యాలయంలో పలు దఫాలు సోదాలు కూడా నిర్వహించారు. అయితే తాజాగా ఈ కేసులో మాగుంట రాఘవను ఈడీ అరెస్టు చేసిన తరువాత వెలుగు చూసిన దక్షిణాది గ్రూపు లింకుల ఆధారంగా సిసోడియాను ఈ నెల 19వ తేదీన విచారణకు రావాలని సిబిఐ ఆదేశించింది.

అయితే ఢిల్లీ రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనలో తాను బిజీగా వున్నానని, ఆ రోజు విచారణకు రాలేనని సిసోడియా చెప్పడంతో పాటు నెలాఖరులోగా మరో రోజున విచారణకు హాజరవుతానని చెప్పారు. సిసోడియా విజ్ఞప్తి మేరకు సిబిఐ అధికారులు ఆదివారం నాడు విచారణకు రావాలని తాఖీదులు జారీ చేశారు. సిబిఐ నోటీసులకు అనుగుణంగా సిసోడియా ఉదయం 11గంటల సమయంలో సిబిఐ కార్యాలయానికి వచ్చారు. అయితే అంతకు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను ఈరోజు సిబిఐ అరెస్టు చేసే వీలుందని, తాను జైలుకు వెళ్లేందుకు రెడీగా వున్నానని తెలిపారు. తనను కావాలనే సిబిఐ చేత కేంద్రంలోని బిజెపి సర్కారు అరెస్టు చేయిస్తోందని ఆయన ఆరోపించారు. తాను జైలుకు వెళితే అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన ఆప్ కార్యకర్తలను కోరారు. ఢిల్లీ ప్రజలతో ఆప్ కార్యకర్తలు సంయమనంతో వుండాలని ఆయన కోరారు. ఇలా సిసోడియా మీడియాతో మాట్లాడిన తరువాత 11 గంటల సమయంలో సిబిఐ కార్యాలయానికి వెళ్లగా ఆయనను రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో అరెస్టు చేశారు.మరోవైపు సిసోడియా సిబిఐ కార్యాలయానికి వెళ్లడానికి ముందు ఢిల్లీ సిఎం ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా మీడియాతో మాట్లాడుతూ బిజెపి సర్కారుపై దుమ్మెత్తి పోశారు. అధర్మ యుద్ధంలో బిజెపి తమను అకారణంగా వేధించడంతో పాటు అక్రమ అరెస్టులకు పాల్పడు తోందని ఆయన అన్నారు. దేశం కోసం, సమాజం బాగుకోసం సిసోడియా జైలుకు వెళ్లడం ఎంత మాత్రం శాపం కాదని ఆయన తెలిపారు.

# గెలిపిస్తాయి..

≫ నేని చంద్రశేఖర్‌రెడ్డి,స్థానిక సంస్థల నుండి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంతో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని మాట్లాడుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష నిర్వహించామన్నారు. వారివారి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పూర్తిగా సహకరిస్తారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంఖాయమని అన్నారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూన్నా ప్రతిపక్షాల కళ్ళకు కనిపించట్లేదని ఎద్దేవాచేశారు. ప్రతిపక్షాల తీరును రాష్ట్రప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఎన్ని కల హామీలు నెరవేర్చారని తెలిపారు. మ్యాని ఫెస్టోలో ఇచ్చినహామీల్లో 98.4శాతంజగన్ అమలు చేశారని తెలిపారు.

ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే వందశాతం గెలవబోతున్నామని స్పష్టం చేశారు. తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాలుగుస్థానాలను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ సమావేశాలు

≫ అధికార పార్టీ నేతలు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 29న పదవి కాలం ముగియ నున్న శాసనసభనుంచి ఎన్నికైన ఏడుగురు ఎంఎల్‌సిల పదవికాలం ముగుస్తుంది. ఈ సమావేశాలు జరుగుతుండగానే ఏడుగురి ఎంపిక కోసం ఎన్నికలు జరుగుతాయంటున్నారు. వాస్తవానికి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 27నుంచి ప్రారంభమవుతాయని తొలుత ప్రకటించారు.



రాయ్‌పూర్‌లో మూడోరోజు జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో సోనియాగాంధీకి మంచినీరు అందిస్తున్న రాహుల్

# ఎస్సీ, ఎస్టీల పరిరక్షణకు చర్యలు

≫ లపై సిఎం జగన్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నత పోలీసు అధికారులకు కీలకమార్గ దర్శకాలు జారీ చేసారు. ఎస్టీ,ఎస్టీ వర్గాలకు సంబంధించి వచ్చిన అత్యాచారఘటనలు,ఇతరంశాలపై ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని ఈ సందర్భంగా సిఎం జగన్ స్పష్టం చేసారు. ఈ కేసుల్లో ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత ఫిర్యాదుదారుల పట్ల పోలీసు స్టేషన్‌లో మానవతాదృక్పథంతో వ్యవహరించాలన్నారు. తమ హక్కుల రక్షణకు పోలీసులు, ఇతర యంత్రాంగం అండగా నిలుస్తాయనే నమ్మకం ఎస్సీ,ఎస్టీ వర్గాల ఫిర్యాదు దారులకు కలగాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా,ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా,బాదితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగంకలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు.ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు. ఎస్సీ,ఎస్టీల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు.ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు.అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ శోచనీయ పరిస్థితులుండవన్నారు. జరిగిందెదో జరిగిపోయిందన్నారు.ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పుటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్‌ఓపి పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా, లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు.లోటు పాట్లును మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు.అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు. ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్టీ,ఎస్సీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న నేరాల్లో బాధితులకు రూ.10లక్షల నష్ట పరిహారం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ అని ప్రశంసించారు.ఆరేళ్ల డేటాను చూస్తే 2021లో ఎస్సీ,ఎస్టీల హత్య కేసుల్లో కేసుల్లో భారీ తగ్గుదల కన్పించిందన్నారు.ఆస్తులకు నిప్పుపెట్టిన కేసుల్లో 46శాతానికిపైగాఇతర ఐపీసీ కేసుల్లో 11శాతంపైగా ఎస్సీ,ఎస్టీ 18శాతం పైగా తగ్గుదల కన్పించిందన్నారు.గతంలో ఈ కేసుల దర్యాప్తుకు 178 నుంచి 264 రోజులు పట్టేదన్నారు.అయితే గత ఏడాది ఈ కేసులను 50 రోజుల్లో పరిష్కరించడం జరిగిందన్నారు.

గతంలో ఆయా కేసుల్లో చార్జి షీటు నమోదులో 55శాతం కుదాలేని పరిస్థితులున్నాయన్నారు. ఎస్టీ,ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్రచరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిననిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమవారైనాసరే, సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంద న్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారం, హత్యకు గురైనవారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. ఎస్సీలకు,ఎస్టీలకు అన్యాయం జరుగు తుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు.అయితే తమ ప్రభుత్వం బలహీన,బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు.చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ,నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్టీ,ఎస్సీ వర్గాల హక్కులకు భంగం వాటిల్లితే సహించేది లేదన్నారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్పి.సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామ న్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు, రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు. జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశంకావాలన్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధకచట్టంపరిధిలో కేసులపైజరిగే సమీక్షలో పాల్గొనాల న్నారు. ఈ సమావేశాల నివేదికలు ఎప్పటికప్పుడు సీఎంవోకి చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
**DrawDate on:26/02/23**

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 743941
2nd Prize Rs.7000/- 22671
3rd Prize Rs.3500/-
00707 04985 13512 20527 20839
25890 33422 52774 81595 82083
4th Prize Rs.200/-
1580 2308 3033 3623 3663 4928 6558
6962 8205 8700
5th Prize Rs.100/-
0759 3051 3151 3367 3749 3771 4275
6378 8754 9084
6th Prize Rs.50/-
0007 0690 2396 3549 5023 6623 8871
0012 0735 2482 3555 5117 6680 8886
0099 0972 2653 3851 5227 6865 8952
0156 1067 2658 3906 5565 6921 9069
0190 1698 2899 3923 5728 7335 9098
0193 1785 3028 4005 5747 7444 9151
0229 1806 3118 4157 5858 7617 9331
0401 1865 3123 4232 5899 7934 9507
0415 1905 3226 4320 5975 7964 9859
0426 1939 3267 4472 6013 8106 9934
0428 2050 3396 4519 6118 8221
0432 2063 3414 4531 6200 8246
0582 2073 3474 4569 6429 8342
0659 2107 3516 4699 6465 8388
0670 2162 3522 4869 6483 8627

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 964175
2nd Prize Rs.7000/- 88647
3rd Prize Rs.3500/-
07121 23203 25940 38133 80392
85102 87733 91871 94123 98653
4th Prize Rs.200/-
1962 3826 4415 4746 4946 5487 6619
7270 8068 9193
5th Prize Rs.100/-
0956 1196 1228 3104 3495 3940 5461
6021 6296 9416
6th Prize Rs.50/-
0053 1468 2602 4496 5914 7361 8656
0081 1554 2731 4560 6069 7397 8749
0096 1790 2741 4579 6148 7467 8773
0184 1791 2855 4957 6237 7507 8992
0233 1830 3172 5059 6404 7521 9046
0338 1975 3378 5092 6496 7612 9296
0439 1976 3435 5191 6497 7726 9400
0447 2089 3439 5313 6785 7888 9489
0551 2135 3468 5404 6809 7898 9736
0557 2248 3490 5446 6849 8050 9770
0829 2265 3577 5515 7029 8104
0921 2322 3603 5535 7053 8154
0950 2431 3802 5669 7157 8263
1314 2476 4045 5823 7160 8298
1342 2550 4066 5890 7189 8431

**ROSA DEAR SILVER SUNDAY**
**DrawDate on:26/02/23**

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 168738
2nd Prize Rs.7000/- 31803
3rd Prize Rs.3500/-
13659 21919 25712 28359 36828
39884 41680 57912 66364 91414
4th Prize Rs.200/-
0338 0344 0889 1784 2111 2665 3333
4892 9642 9746
5th Prize Rs.100/-
1049 2094 2377 4513 4923 5182 5747
6087 7604 9489
6th Prize Rs.50/-
0075 0858 3069 4292 6172 7746 9145
0091 1170 3244 4570 6194 7938 9192
0101 1261 3248 4663 6221 8029 9331
0205 1286 3276 4842 6280 8067 9397
0266 1293 3454 4880 6386 8148 9458
0393 1401 3562 5056 6471 8155 9490
0398 1413 3610 5149 6646 8170 9662
0475 1672 3652 5166 6686 8495 9666
0499 1856 3683 5250 6860 8652 9687
0531 1897 3728 5346 6976 8748 9948
0602 2255 3753 5406 7217 8789
0664 2303 3756 5605 7378 8887
0792 2470 3984 5978 7407 8944
0794 2867 4159 5990 7453 9020
0837 2868 4250 6043 7613 9075

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 639627
2nd Prize Rs.7000/- 91849
3rd Prize Rs.3500/-
04693 05064 32546 50715 50773
62353 79183 89400 91160 94540
4th Prize Rs.200/-
1238 1320 2256 6467 6932 7289 7448
8193 8793 9422
5th Prize Rs.100/-
0019 1239 1732 2549 4951 7387 7825
7927 9275 9509
6th Prize Rs.50/-
0122 1468 3254 4722 5737 7530 9229
0144 1840 3257 4741 5782 7639 9312
0230 1919 3315 5004 6127 7723 9370
0292 2054 3398 5109 6445 7756 9395
0362 2174 3732 5247 6451 7800 9502
0693 2345 3810 5341 6464 7977 9506
0751 2473 3846 5372 6503 8276 9606
0778 2708 3865 5454 6732 8768 9684
0881 2779 3924 5480 6781 8859 9686
0884 2890 4256 5557 6941 8902 9717
0980 2924 4390 5566 7054 8979
1093 2935 4432 5661 7063 9043
1159 3055 4441 5673 7234 9156
1369 3105 4488 5685 7245 9198
1410 3241 4611 5691 7433 9204

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
**DrawDate on:26/02/23**

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 298264
2nd Prize Rs.7000/- 59165
3rd Prize Rs.3500/-
08966 21172 26778 39370 39626
56719 72064 73915 85663 98991
4th Prize Rs.200/-
0091 1624 2077 2079 2133 3151 3788
4443 4521 5902
5th Prize Rs.100/-
0054 0749 0823 2216 2228 2244 2696
3701 4146 5376
6th Prize Rs.50/-
0060 1559 3367 4290 5487 7180 8859
0170 1584 3558 4412 5577 7235 8955
0211 1585 3645 4452 5670 7624 9162
0226 1890 3672 4483 5686 7650 9170
0570 1903 3673 4517 5809 7713 9176
0624 2007 3687 4564 5856 7716 9278
0679 2178 3841 4575 5874 7725 9419
0706 2208 3871 4787 5982 7864 9779
0718 2388 3878 4813 6153 7971 9928
0806 2502 3944 4961 6284 8014 9984
0816 2531 4053 5194 6386 8170
1235 2558 4138 5287 6405 8334
1316 2684 4248 5393 6920 8527
1372 3223 4253 5406 7000 8537
1451 3325 4287 5465 7172 8613

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 413792
2nd Prize Rs.7000/- 18792
3rd Prize Rs.3500/-
01960 08688 27827 34646 45864
71003 74818 75334 81021 92768
4th Prize Rs.200/-
0169 0697 0773 1375 2671 3473 4673
7301 9836 9884
5th Prize Rs.100/-
0686 1064 1300 1369 2386 6640 6925
7185 7584 8945
6th Prize Rs.50/-
0134 1654 2882 3697 5893 7806 9153
0166 1781 2929 3886 6022 7866 9346
0193 1941 2952 3897 6099 7910 9366
0202 1992 2979 4105 6232 7931 9447
0217 2031 3013 4388 6444 8333 9472
0312 2068 3049 4835 6603 8384 9697
0468 2103 3150 4881 6684 8701 9804
0668 2106 3173 4906 6839 8805 9922
0830 2110 3321 4997 6891 8849 9973
1020 2131 3396 5176 7006 8918 9979
1045 2135 3407 5496 7393 8956
1136 2225 3412 5607 7417 8987
1276 2368 3547 5645 7500 8999
1559 2404 3585 5672 7528 9012
1590 2520 3667 5729 7615 9079

**NALLANERAM MANI EFFORT SUNDAY**
**DrawDate on:26/02/23**

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 924910
2nd Prize Rs.7000/- 48988
3rd Prize Rs.3500/-
02047 04585 40454 50178 51207
52595 68288 69295 78634 94907
4th Prize Rs.200/-
0410 3449 3485 3773 5061 7063 8070
8546 9646 9728
5th Prize Rs.100/-
3345 3831 5726 6165 6380 6971 7395
8376 9742 9994
6th Prize Rs.50/-
0117 1483 3292 4516 5902 7285 8895
0242 1523 3309 4556 6056 7385 8953
0278 1541 3408 4608 6164 7614 9031
0603 1670 3498 4625 6188 7676 9252
0650 1840 3579 4650 6215 7893 9383
0752 1884 3655 4743 6309 7900 9390
0763 1945 3688 4785 6321 8052 9443
0795 1969 3819 4937 6354 8286 9640
0989 2099 3861 5030 6474 8309 9803
0997 2200 3942 5039 6475 8336 9811
1132 2438 4221 5131 6669 8421
1157 2549 4279 5208 6757 8456
1172 2708 4336 5241 6828 8579
1309 2714 4493 5269 6902 8766
1360 3017 4498 5495 6962 8821

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 548523
2nd Prize Rs.7000/- 88206
3rd Prize Rs.3500/-
01257 03677 13542 16885 17756
59484 67773 68633 83688 89617
4th Prize Rs.200/-
1122 1140 2914 4263 4944 5358 6872
6881 7621 8511
5th Prize Rs.100/-
1215 2709 4184 4454 5333 6183 6294
7017 8987 9700
6th Prize Rs.50/-
0073 1698 3097 4397 5732 7523 8756
0094 1918 3110 4407 5968 7570 8865
0338 1958 3310 4671 6032 7672 8930
0460 2008 3361 4890 6189 7774 9158
0826 2031 3399 4891 6363 7803 9567
0871 2059 3459 4894 6648 7889 9619
0887 2167 3519 4897 6660 7910 9843
0920 2173 3818 4904 6755 7934 9878
0963 2226 3877 5106 6836 8004 9901
1059 2474 3952 5154 6955 8173 9903
1141 2597 3986 5222 6979 8185
1380 2841 4142 5276 6996 8374
1514 2848 4188 5515 7028 8432
1621 2936 4217 5528 7220 8505
1668 3016 4369 5625 7365 8544

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
**DrawDate on:26/02/23**

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 279387
2nd Prize Rs.7000/- 83811
3rd Prize Rs.3500/-
12816 32929 58451 58977 64452
70658 76168 79279 84661 96239
4th Prize Rs.200/-
0875 0988 1006 1310 2640 2641 2983
3024 3571 4541
5th Prize Rs.100/-
0685 0785 1059 1925 2718 3256 3532
4128 6177 6408
6th Prize Rs.50/-
0027 0649 2421 4740 5831 7363 9237
0044 0830 2444 4885 6037 7435 9276
0047 1164 2511 4890 6192 7546 9389
0050 1270 2579 4905 6383 7604 9477
0206 1470 2725 5035 6406 7875 9586
0241 1605 2779 5092 6540 7945 9598
0293 1622 2796 5118 6564 7990 9603
0356 1668 3103 5257 6648 8255 9635
0365 2044 3578 5260 6723 8292 9683
0410 2104 3799 5266 6727 8294 9904
0458 2129 3896 5353 6813 8695
0489 2261 3905 5559 7172 8705
0494 2295 4002 5625 7190 9055
0624 2316 4005 5690 7284 9086
0626 2408 4287 5779 7285 9150

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 948772
2nd Prize Rs.7000/- 85186
3rd Prize Rs.3500/-
04604 10460 14216 22125 25914
28799 34719 42562 77860 93440
4th Prize Rs.200/-
0403 0416 2646 3783 4618 5522 6654
8424 9000 9841
5th Prize Rs.100/-
3093 6619 6693 6837 7722 8245 8631
8821 8829 9614
6th Prize Rs.50/-
0112 1108 2651 4106 5734 7117 8960
0143 1157 2700 4428 5814 7144 9142
0194 1312 2849 4431 5825 7260 9205
0196 1388 2875 4572 6024 7403 9266
0316 1471 2887 4616 6201 7449 9451
0329 1486 2905 4872 6448 7479 9673
0369 1495 2930 4888 6471 7522 9829
0448 1588 2932 5221 6477 7682 9831
0470 1618 3049 5234 6600 7737 9951
0541 2097 3084 5347 6912 7905 9983
0719 2131 3278 5433 6921 8291
0814 2204 3547 5470 6965 8413
0831 2234 3750 5560 7045 8643
0878 2303 3877 5663 7076 8773
1007 2399 4001 5703 7109 8938

**SWARNALAXMI LION RUBY SUNDAY**
**DrawDate on:26/02/23**

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 672401
2nd Prize Rs.7000/- 83970
3rd Prize Rs.3500/-
15945 26429 37202 48749 59273
61329 61829 72646 83189 94481
4th Prize Rs.200/-
0033 0278 1137 2892 4534 5345 5947
8143 8335 9030
5th Prize Rs.100/-
0562 1757 2830 3490 4593 4696 7469
8199 9068 9756
6th Prize Rs.50/-
0001 1162 2657 4529 6104 7960 9041
0123 1306 3097 4586 6308 8038 9117
0183 1500 3122 4745 6418 8073 9328
0298 1517 3215 4942 6503 8102 9347
0309 1722 3243 5027 6594 8153 9482
0325 1927 3392 5097 6732 8169 9500
0342 1938 3574 5192 6972 8276 9572
0481 1979 3616 5252 6991 8340 9666
0532 2036 3869 5259 7104 8363 9703
0566 2067 3945 5456 7182 8603 9917
0601 2098 4084 5569 7283 8612
0669 2137 4107 5652 7305 8839
0923 2196 4118 5733 7482 8855
0946 2341 4143 5901 7683 8962
1149 2509 4409 6062 7863 8981

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 469442
2nd Prize Rs.7000/- 93989
3rd Prize Rs.3500/-
14246 14895 25641 36301 47630
47905 58920 69899 71690 82348
4th Prize Rs.200/-
0382 3352 4008 4158 4698 5957 6303
6792 7913 9614
5th Prize Rs.100/-
0108 1515 2173 3563 4903 6181 8437
8548 9171 9927
6th Prize Rs.50/-
0075 1262 3050 4977 6545 7710 9224
0082 1743 3496 5146 6581 8000 9284
0110 1797 3608 5241 6735 8079 9291
0198 1888 3861 5367 6839 8081 9292
0217 2197 3929 5535 6852 8218 9415
0262 2289 4013 5559 6960 8514 9510
0414 2366 4137 5569 7188 8704 9626
0429 2468 4371 5571 7381 8727 9678
0449 2489 4375 5645 7424 8801 9881
0625 2579 4412 5687 7623 8808 9926
0812 2690 4424 5830 7637 8811
0832 2712 4426 5856 7638 8951
1011 2858 4440 5932 7674 8975
1030 2913 4671 6114 7684 9048
1171 2915 4709 6119 7698 9110

# స్వర్ణముఖిపై శాశ్వత కాజ్‌వే: లోకేష్

≫ కొట్టుకుపోయాయని, తాత్కాలికంగా పైపులు,మట్టి పోసి వదిలేశారని స్థానికులు తెలిపారు. పూర్తి స్థాయిలో పటిష్టమైన కాజ్‌వేలు నిర్మించలేకపోవడంతో ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని తనపల్లి ప్రజలు లోకేష్‌కు వివరించారు. ఈ విషయంగా యువనేత మాట్లాడుతూ అసమర్థ వైసిపి పాలన,అవగాహన లేని సిఎం జగన్ వల్ల ఈ దుస్థితి ఏర్పడిందన్నారు.కాజ్‌వేలు కొట్టుకుపోయి ఏడాది అవుతున్నా కనీసం ప్రభుత్వం శాశ్వత పరిష్కారానికి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యని శాశ్వతంగా పరిష్కరిస్తామని, కాజ్‌వేలు పటిష్టంగా నిర్మిస్తామని లోకేష్ భరోసానిచ్చారు.

# రాహుల్ సిద్ధం

≫ కొంతమేర భిన్నంగా ఉంటుందన్నారు. ఈ యాత్రలో అడవులు నదులు కూడా ఉంటాయని, ఇదొక భిన్నమైన యాత్ర అని అన్నారు.

**ఆదాని,మోడీ బంధంపై నిరంతరం ప్రశ్నిస్తాం**

ఆదాని కుంభకోణంపై నిజాలు వెల్లడించేంతవరకూ తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ వెల్లడించారు. కాంగ్రెస్ ప్లీనరీ సందర్భంగా ఆయన రాయ్‌పూర్‌లోమాట్లాడుతూ ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంలో వాస్తవాలు బయటికి రావాలని, బిజెపి నాయకులు పార్లమెంటులో ఆదానికి మద్దతుగా నిలుస్తున్నారని ఆయన విమర్శించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తపస్య పాద యాత్రను కొనసాగించేందుకు పార్టీ ఒక ప్రణాళికను రూపొందించాలని సూచించారు. భారత్ జోడో యాత్రతరహాలో ఏవిధంగా దేశంమొత్తం పాలు పంచుకుందో అదేవిధంగా తపస్య యాత్రకూడా ఉండాలనిసూచించారు. ఆదానితో ప్రధానికి ఉన్న సంబంధాలపై పార్ల మెంటులో ప్రశ్నిస్తే తమ ప్రసంగం మొత్తం రికార్డులనుంచి తొలగించారని, ఆదానిపై నిజాలు వెల్లడించేంతవరకూ పార్లమెంటులో వేలాదిసార్లు అయినా ప్రశ్నిస్తునే ఉంటామన్నారు.

# జయలక్ష్మి కన్నుమూత

≫ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వెంటనే కుటుంబ సభ్యులు అపోలో ఆసుపత్రికి తరలించగా కొద్దిసేపటికే ఆమె చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విశ్వనాథ్ 20ఏళ్ల వయసులో జయలక్ష్మిని వివాహం చేసుకున్నారు. అప్పటికి తాను స్థిరపడకపోయినా అమ్మానాన్నలు చెప్పడంతో వివాహానికి అంగీకరించారు. సినిమా విషయాలను విశ్వనాథ్ ఎప్పుడూ ఇంట్లో చర్చించేవారు కాదు. 'నా భార్య నా సినిమాలు చూసి అలా ఉన్నాయి'..ఇలా ఉన్నాయి అని విశ్లేషించదు, బాగుంది అని మాత్రం చెబుతుంది' అంటూ ఓ సందర్భంలో విశ్వనాథ్ తన సతీమణి గురించి చెప్పడం గమనార్హం. జయలక్ష్మి స్వస్థలం కర్నూలు జిల్లా కాగా ఆమె తండ్రి ఒక రైల్వేస్టేషన్ మాస్టర్. ఆమెకు ఇద్దరు కుమారులు రవీంద్రనాథ్ విశ్వనాథ్, నాగేంద్రనాథ్ విశ్వనాథ్, ఒకు కుమార్తె పద్మావతి విశ్వనాథ్‌తో పాటు ఆరుగురు మనవరాళ్లు ఉన్నారు. ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. వీరంతా చిత్ర పరిశ్రమపై ఆసక్తి లేకపోవడంతో వారికి వారివారి ఇష్టమైన రంగాల్లో స్థిరపడ్డారు. కాగా కె.విశ్వనాథ్ పెద్దకుమారుడు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఆయన వచ్చిన తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలిసింది. జయలక్ష్మి మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# లారీని ఢీకొన్న కారు

≫వారి బంధువు అయిన రాజ ఒపేటకు చెందిన రమణయ్య కుమారుడు కళ్యాణ్ (19) వీరిని కలిశాడు. ఆదివారం వేకువజామున వీరు ముగ్గురు కలిసి కారులో కుప్పం వైపు బయలుదేరారు.కారును శ్రీవికాస్‌రెడ్డి నడుపుతుండగా ముందర వెళ్తున్న ఓ లారీని వీరు ముగ్గురు ప్రయాణిస్తున్న కారు ఢీకొందని తెలిపారు. లారీని ఢీకొన్న కారు మరలా కుడివైపు రోడ్డుపై బోల్తాలు పడుతూ రాగా ఎదురుగా వచ్చిన మరో లారీ ఢీకొందన్నారు. దీంతో సంఘటనా స్థలంలోనే ముగ్గురు విద్యార్థులు మృతి చెందినట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందించి మృతదేహాలను పంచనామా నిమిత్తం కుప్పం ఏరియా ఆస్పత్రికి పోలీసులు తరలించారు. గుడుపల్లె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ సంఘటనపై తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం తనను కలచి వేసిందని చిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన సంతాపం తెలియజేశారు.

## వారం - వర్జ్యం

**27-2-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
అష్టమి తె.05-18; కృత్తిక ఉ.08-55
వర్జ్యం రా.01-43 ల 03-23
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రశంసలు లభిస్తాయి.

**వృషభం:** ధన లాభాలుంటాయి. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మిథునం:** అధికారం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**కర్కాటకం:** దుర్మార్గులతో కలహాలకు అవకాశాలున్నాయి.

**సింహం:** గౌరవ మర్యాదలు లభిస్తాయి. పదోన్నతి లభిస్తుంది.

**కన్య:** రుణాలు బాధిస్తాయి. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**తుల:** శుభ వార్తలు వింటారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ధన లాభాలుంటాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** ఆర్థికంగా బాగుంటుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మకరం:** వృత్తి ఉద్యోగాల్లో ఉన్నవారికి బాగుంటుంది. ఆర్థిక లాభం.

**కుంభం:** సామాన్య ధన లాభం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**మీనం:** ఉద్యోగులకు పదోన్నతి సూచనలున్నాయి. ఒత్తిడి ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

27-02Pg3exHMNWJQE:Layout 1 2/27/23 12:58 AM Page 1



# వేదం జీవన నాదం - శాంతికి చిహ్నం



వేద సభలో పాల్గొన్న మూడు రాష్ట్రాల వేదపండితులను సత్కరిస్తున్న ఆలయాధికారులు

## దక్షిణ కైలాసంలో వేద సభ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో భారీ ఎత్తున వేదసభను ఏర్పాటు చేశారు. ధూర్జటి కళాప్రాంగణంలో ఈ సభను నిర్వహించారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి ప్రత్యేంగా వేదపండితుల్ని రపించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ వేద సభలను ఏర్పాటు చేసి నిర్వహించారు. ఆలయానికి చెందిన వేదపండితులు అలయ పారోహితులు అర్ధగిరి సారధ్యంలో ఈ వేదసభకు సంబంధించి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వి కె సాగర్ బాబులు అనుమతించారు. మహాశివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని శివప్రసాద్ శర్మ ఇఓతో చర్చించారు. మహాశివరాత్రి తరువాత ఏర్పాటు చేయటం ఇదే మొదటి సారి. ఇఓగా వికె సాగర్‌బాబు బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎన్నో సంస్కరణలు, ఎన్నో ధార్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ధూర్జటి కళాప్రాంగణంలో వేద పండితులు వేదాల్ని పఠిస్తుండగా సభలో పాల్గొన్న వారు తన్మయత్వంతో ఆలకించారు. అప్పటి వరకు ఇటు ఎండ, అటుచలికి తల్లడిల్లిన వారు ఒక్కసారిగా ఆకాశంలో మేఘాలు, చల్లదనాన్ని పరచుకోవటం గమనించారు. కొత్త ధర్మకర్తల మండలి, కొత్త ఇఓ పర్యవేక్షణలో విజయ వంతంగా జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా 'వేద సభను' ఏర్పాటు చేయటం పట్ల పలువురు అభినందించారు.

**విశ్వశాంతికే వేదసభ:శివప్రసాద్ శర్మ**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని ఇఓకు సూచించిన ఆలయ వేదపండితులు హెచ్‌వి శివప్రసాద్‌శర్మ వేదసభకు సంబంధించి వివరిస్తూ ఇది లోకకళ్యాణార్థం, విశ్వ శాంతి కోసం ఏర్పాటు చేసినట్లు వివరించారు. దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో రాహుకేతుదోష నివారణ పూజలు విశేషంగా జరుగుతున్నాయి. కాబట్టి ఇలాంటి సభలతో ఉపశమనం ఉంటుందన్నారు. దేశం, రాష్ట్రం, జిల్లా, మనఊరు సుభిక్షంగా ఉండాలనే మహోన్నత లక్ష్యంతో ఆలయం తరఫున ఏర్పాటు చేశామన్నారు. 13 రోజుల పాటు ఈ దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో ఉత్సవర్లకు శాంతి హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద సభను ఏర్పాటు చేయటం అదృష్టమన్నారు.

ఋగ్వేదం,శుక్ల యజుర్వేదం,కృష్ణ యజుర్వేదం, సామవేదం,అధర్వణ వేదం, వేద స్వస్తి,ఆశీర్వాదం నిర్వహించారు. ఈ వేదసభకు శివప్రసాద్‌శర్మ, హేమంత్‌కుమార్, సంఘమేశ్వరశాస్త్రి, దేవస్థానం వేదపండితులు, శ్రీశైలం, విజయవాడ, అన్నవరం, సింహాచలం, అన్నవరం, కాణిపాకం వచ్చిన నుంచి 60 మంది వేదపండితుల్ని రప్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ వికె సాగర్ బాబు దంపతులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఏర్పాట్లును ఆలయ అధికారులు పర్యవేక్షించారు.



## సులువుగా అర్థమయ్యేలా టిటిడి ప్రచురణలు రావాలి

### ప్రపంచవ్యాప్తంగా హిందూ ధర్మప్రచారం : రాష్ట్రమంత్రి బుగ్గన

**తిరుమల, ఫిబ్రవరి 26ప్రభాతవార్త ప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారానికి, భారతీయ సంస్కృతికి సంబంధించి ఎంతో ఉపయోగపడే పుస్తకాలను, నేటితరంవారికీకూడా సులువుగా అర్థమయ్యేలా టిటిడి ప్రచురించాలని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సూచించారు. వివిధ భాషల్లో టిటిడి ప్రచురిస్తున్న పురాణాలు, గ్రంధాలు హిందూధర్మప్రచారానికిఎంతో ఉపయోగపడుతున్నాయని మంత్రి అభినందించారు. తిరుపతిలోని టిటిడి ప్రచురణల విభాగం కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి టిటిడి జెఇఓ సదాభార్గవి, సాహితీవేత్త, పండితులు లక్ష్మీనారాయణ, డాక్టర్ సుధ, పాతూరి నాగరాజు, సత్యమూర్తి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు విభీషణశర్మ, సప్తగిరి ప్రధాన సంపాదకుడు రాధారమణ, సంపాదకుడు చొక్కలింగంతో కలసి పలు ప్రచురణలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ హిందూ ధర్మప్రచారానికి ఉపయోగపడే గ్రంధాలను సులభంగా అర్థమయ్యేలా ప్రచురించే మంచిపనిని టిటిడి మాత్రమే చేయగలుగుతుందని అన్నారు. డిజైన్, కంటెంట్, ప్రజెంటేషన్, అర్థ, తాత్పర్యాలు చెడిపోకుండా విషయాన్ని వాడుక భాషలో చెప్పడం వల్ల ప్రైవేట్ ప్రచురణ కర్తలకు పోటీగా టిటిడి ప్రచురణలు విశేష ఆదరణ పొందుతాయని మంత్రి సూచించారు. ముద్రణలో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని ఆయన చెప్పారు. అనేకమంది ప్రముఖ సాహితీవేత్తలు, పండితులు ఈ అంశంలో టిటిడికి స్వచ్ఛందంగా సహకరించడానికి ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు.

టిటిడి ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా హిందూ ధర్మాన్ని ప్రచారం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. టిటిడి జెఇఓ సదాభార్గవి మాట్లాతుడూ టిటిడి ప్రచురణలను మరింతగా జనబాహుళ్యంలోనికి ,ముఖ్యంగా యువతకు చేరువ చేయడానికి అనేక చర్యలు తీసుకుంటున్నామనివివరించారు. శ్రీవారి కల్యాణోత్సవాలు, వైభవోత్సవాలు జరిగే ప్రాంగణాల్లో టిటిడి స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని, సదస్సులు కూడా నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి రాజేంద్రనాధరెడ్డి కోరిక మేరకు విమానాశ్రయాల్లోనూ టిటిడి ప్రచురణలు అందుబాటులో ఉంచే ఆలోచన చేస్తామని చెప్పారు.



ఆలయంలో శయనోత్సవానికి పట్టు పాన్పులు అందిస్తున్న లోకేష్ యాదవ్

### స్వామి అమ్మవార్ల శయనోత్సవానికి

## పరుపులు బహూకరణ

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ ఏడాది లోకేష్‌యాదవ్ శయన మందిరాన్ని మరమ్మత్తులు చేయించారు. అలాగే పురాతన కాలం నాటి అద్దాలను మార్చారు. ధార్మిక కార్యక్రమాల్లో లోకేష్ యాదవ్ తనదైన శైలిలో విరాళాల్ని అందిస్తున్నారు. ఈ నేపధ్యంలో దాతల్ని సాదరంగా ఆహ్వానించి భాగస్వాముల్ని చేయటంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబు చొరవ చూపారు. ఈ నేపధ్యంలో శనివారం శయనోత్సవం నిర్వహించారు. ఈ సేవకు పట్టణానికి చెందిన వైఎస్సార్సీ బిసి నాయకుడు, యాదవ సంఘానికి చెందిన లోకేష్‌యాదవ్ స్వామి అమ్మవార్ల శయనోత్సవానికి పరుపులు, దిండ్లు బహూకరించారు. గత 10 సంవత్సరాలుగా లోకేష్ యాదవ్ శయనోత్సవానికి స్వామి అమ్మవార్లకు ఈ సేవలందిస్తున్నారు. ఇఓ వారి సిబ్బంది అందించారు. వారికి ప్రత్యేక దర్శనంతో పాటు వేద పండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## పాలకులు ప్రశ్నించే తత్వాన్ని సహించలేకపోతున్నారు

### యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్



యుటిఫ్ జిల్లా కౌన్సిల్ సమాశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నక్కావెంకటేశ్వర్లు, వేదికపైన హజరైన ప్రముఖులు

**తొట్టంబేడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** పాలకులు ప్రశ్నించే తత్వాన్ని సహించలేకపోతున్నారని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా.వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం తిరుపతి జిల్లాశాఖ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్ఎస్ కన్వెక్షన్ హాలులో ప్రధమ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిధులుగా ఉపాధ్యాయ ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం, జిల్లా అధ్యక్షుడు కెఎస్‌బిసూర్యప్రకాష్‌లు విచ్చేయగా జాతీయ పతాకావిష్కరణ యుటిఎఫ్ సీనియర్ నాయకులు సూళ్ళూరుపేటకు చెందిన సి.చంద్రశేఖర్, ఎస్‌టిఎఫ్ఐ పతాకావిష్కరణను తిరుపతి మాజీ జిల్లాకోశాధికారి ఎం.జనార్ధన్‌రెడ్డి, యుటిఎఫ్ పతాకావిష్కరణను సీనియర్ నాయకులు ఎన్.నరసింహారెడ్డిలు పతాకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభను అతిధులు జ్యోతివెలిగించి ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షులు నక్కావెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి పాలకులు సమస్యలపై ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారని ధ్వజమెత్తారు. సెకండరీ గ్రేడ్ టీచర్ల వ్యవస్థ డైనోసార్లలా అంతరించిపోయేపరిస్థితి ఉందని కొన్ని రోజులు వెళ్లాక సెకండరీ గ్రేడ్ టీచర్లు కూడా ఉన్నారని మనం మ్యూజియంలో చూసుకునే పరిస్థితి రాబోతుందన్నారు. ఉపాధ్యాయులపై దుర్మార్గపు దాడి నుంచి రక్షణకు తిరుగుబాటు రావాలని యుద్ధానికి సన్నదం కావాలని తెలిపారు. ప్రస్తుత వ్యవస్థలను నాశనం చేసే విధంగా పాలనకు చరమగీతం పాడుతూ సమాజంలో సమూల మార్పులకు యుటిఎఫ్ నాయకత్వ వచ్చేలా క్రియాశీలక పాలక పోషించాలని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులుగా పొక్కిరెడ్డిబాబురెడ్డి, గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడవెంకటేశ్వర్లు కూడా విచ్చేసి ప్రసంగించారు. ప్రధమ జిల్లా కౌన్సిల్ సమావేశానికి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు హాజరయ్యారు. సమావేశంలో ఉపాధ్యాయ ఎంఎల్‌సి విఠపుబాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపుమురళీ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్.నాయుడు, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీసభ్యుడు కె.సదాశివరెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి కె.ముత్యాల రెడ్డి, జిల్లా కార్యదర్శి జె.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.జయంతి, జిల్లా అధ్యక్షులు జిజె.రాజశేఖర్, జిల్లా కోశాధికారి పి.రమేష్‌నాయుడు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.సురేష్, జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ కెఎంఎస్.సుశీల, జిల్లా సిపిఎస్ కమిటీ కన్వీనర్ కె.భాస్కర్, సోషల్‌మీడియా కన్వీనర్ ఓ.విజయ కుమార్, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ ఇంగిలాల మస్తానయ్య, జిల్లా అకడమిక్ కమిటీ కన్వీనర్ సి.వెంకటకృష్ణ, కుటుంబ సంక్షేమ పథకం నివేదిక డైరెక్టర్ బి.రాజేష్, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ ఎస్.బాబు, జిల్లా గౌరవాధ్యక్షులు కె.శేఖర్, జిల్లా కార్యదర్శి ఎం.దామోదరశెట్టిలు వ్యవహరించగా సాయంత్రం జిల్లా కమిటీ ఎన్నికలను ఎన్నికల అధికారి బి.లక్ష్మీరాజా, పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్‌నాయుడులు వ్యవహరించి నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## బ్యాంకు ఆఫ్ ఇండియాలో గోల్డ్ స్కామ్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో జరిగిన గోల్డ్‌స్కామ్ వెలుగు చూడటంతో బంగారంపై రుణాలు తీసుకున్న వారు ఆందోళన చెందుతున్నారు. సాధారణ తనిఖీలో భాగంగా బంగారంపై రుణం తీసుకున్న 21ప్యాకెట్లను అధికారులు తనిఖీ చేయగా, ఈ ప్యాకెట్లలో బంగారానికి బదులుగా రోల్డ్ గోల్డ్ ఉంచారని గుర్తించారు. ఈ బ్యాంకులో 200 ప్యాకెట్లకు పైగా బంగారంపై రుణాలు తీసుకున్న ఖాతాలు ఉన్నాయి. ఒక వ్యక్తి మూడేళ్లుగా అదే బంగారం ప్యాకెట్‌పై రుణం తీసుకుంటూ ఉంటే బ్యాంకు ఆఫ్ ఇండియా హెడ్ ఆఫీస్, ముంబై నుంచి గైడ్ లైన్స్ ప్రకారం సమీపంలోని బ్రాంచ్ మేనేజర్, అప్రైజర్‌లు కలిసి తనిఖీ చేయాలి. ఈ స్కామ్‌పై జీలుగుమిల్లి మండలం దర్భగూడెం బ్రాంచ్ మేనేజర్ వినోద్‌కుమార్‌ను తనిఖీ కోసం హెడ్ ఆఫీస్ వారు పంపించారు. ఆయన గత రెండు, మూడు రోజులుగా తనిఖీలు చేస్తున్నారు. దీంతో ఆయన ఈస్కామ్‌ను గుర్తించినట్లు సమాచారం. మిగిలిన గోల్డ్ లోన్ సంచులను కూడా తనిఖీచేస్తే, మరికొన్ని నిజాలు వెలుగు చూసే అవకాశాలుఉన్నాయి. 2020వ సంవత్సరం నుంచి ఈ స్కామ్ జరుగుతుందని అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ బ్యాంకుకు అప్రైజర్‌గా తీసుకొచ్చిన మరో వ్యక్తి ఈ కుంభకోణంలో ప్రధాన పాత్రధారుడని అనుమానిస్తున్నారు.

## శివపార్వతులకు శాంతి అభిషేకాలు

### పరవశించిన భక్త జనం, ఉత్సవాల ముగింపులో అధికారులు, నాయకులు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో 13 రోజుల పాటు నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం శాంతి అభిషేకాలు నిర్వహించారు. స్థానిక ఆచారం మేరకు సంప్రదాయం ప్రకారం అభిషేకాలు నిర్వహించారు. ఆదివారం కావటంతో స్థానిక భక్తులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులుకూడా పాల్గొన్నారు. దాంతో కన్నుల పండువగా మారింది. అలంకార మండపం వద్ద స్థానిక సంప్రదాయం మేరకు ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ పారోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలనుచదువుతుండగా ఆలయ అభిషేక ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ పూజలు జరిపారు. ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, సూరిగురుకుల్, శ్రీనివాసులు గురుకుల్, దక్షిణమూర్తి ఆలయంలోని అలంకార మండపంలో పంచమూర్తులను ఏర్పాటు చేసారు.

అలంకార మండపం సమీపంలో హోమాలు ఏర్పాటు చేసారు. కలశ స్థాపన జరిపారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ అందరిచే సంకల్పం చేయించారు. మొదట పంచమూర్తులకు అభిషేకించిన తరువాత స్వామి అమ్మవార్లను తీసుకొచ్చి అభిషేకించారు. తరువాత పంచమూర్తులకు అఖండ హారతులిచ్చారు. 13 రోజుల పాటు గ్రామోత్సవంలో ఎలాంటి ఒడుకులు లేకుండా జరిగినందుకు పరిహారంగా శాంతి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ఇఓ వి కె సాగర్‌బాబు దంపతులు ధర్మకర్తల మండలికి చెందిన పసల సుమతి, జూలుగంటి సుబ్బారావు, శ్రీదేవి తదిరులు పాల్గొన్నారు. ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్పెక్టర్లు నాగభూషణం యాదవ్, సుదర్శనం, సిఐ అంజూయాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

## విశాఖ నుంచి లోక్‌సభకు పోటీ

### సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ



**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటు ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తానని సీబీఐ మాజీ జెడీ వివి లక్ష్మీనారాయణ స్పష్టం చేసారు. విశాఖపట్టణం లోక్‌సభ నియోజకవర్గం నుంచే తాను ఎన్నికల బరిలో దిగుతానని తెలి పారు. ఏ రాజకీయ పార్టీ తరపున పోటీ చేయాలనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. విజయవాడలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా బ్యాంకు ఉద్యోగులు సమాఖ్య సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. బ్యాంకర్లు రైతుల పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచించాలన్నారు. కీలకంగా కౌలు రైతుల విషయంలో సున్నితాలోచన చేయాలన్నారు. వారికి వ్యవసాయ అవసరాల కోసం రుణాలను అందజేయాలన్నారు. రైతులకు, కౌలు రైతులకు వేర్వేరు రుణాలు ఇచ్చేలా సహకరించాలని సూచించారు.

దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరిచే సత్తా బ్యాంకర్లకు ఉందన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లా డుతూ వచ్చే ఎన్నికల్లో పోటీ గురించి ప్రస్తావిస్తూ విశాఖనుంచి కచ్చితంగా తాను పోటీలో ఉంటానన్నారు. కచ్చితంగా తాను రాజకీయ పార్టీ అభ్యర్థిగా రంగంలో ఉంటానన్నారు. తన ఆశయాలకు, ఆలో చనలు అనుగుణంగా ఉన్న పార్టీ నుంచే పోటీ చేస్తాన్నారు. అయితే ఈ విషయంలో తన ఆలోచనా విధానంతో సరితూగే పరిస్థితుల్లో రాజకీయ పార్టీలుఉంటే వాటి దూరంగా జరుగుతానన్నారు. అప్పుడు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల రంగంలో ఉంటానన్నారు. ఇప్పటి వరకు ఏ పార్టీ నుంచి పోటీ చేయాలనే విషయంపై ఇంకా ఒక నిర్ణయం తీసుకో లేదన్నారు. ఎపికి ప్రత్యేక హోదా సహా విభజన చట్టంలోని హామీలన్నింటిని నేరవేర్యాలన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. విశాఖకు రైల్వే జోన్ ఇవ్వాలన్నారు.

### సంక్షేమ కార్యక్రమాల అమలులో

### దేశంలోనే తెలంగాణ

## రోల్‌మోడల్

### తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం



**తిరుమల, ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్‌మోడల్‌గా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. తన నేతృత్వంలోని రాష్ట్ర బిసి కమిషన్ ఈ వర్గాల వికాసం నేపథ్యంగా పలు అంశాలపై అధ్యయనం కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్‌గా నియామకమైన తరువాత మరోసారి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఇది మూడవసారి అని ఆయన తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నారని, కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. తెలంగాణా ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆత్మసంతృప్తినిచ్చిందని డాక్టర్ వకుళాభరణం అన్నారు. ఆదివారం ఉదయం తన అనుచరులతో కలసి డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శేషవస్త్రం బహుకరించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సిఎం జగన్ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు

### 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బాపట్ల ఎంపి నందిగం సురేష్

**సచివాలయం, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల పోస్టర్‌ను ఆదివారం అమరావతిలో బాపట్ల ఎంపి నందిగం సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షూటింగ్ బాల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కేజీ జోసఫ్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండల పరిధిలోని మందడం గోల్డెన్ రూల్ పాఠశాల ఆవరణలో మార్చి 3 నుంచి 5 వరకు 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ 2023 సీనియర్ విభాగం పోటీలు డే అండ్ నైట్ జరగనున్నట్టు తెలిపారు. 3వ తేదీ క్రీడాకారుల వివరాలు నమోదు చేస్తారని.. 4,5 తేదీల్లో షూటింగ్ బాల్ పోటీలు జరుగుతాయన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 36 జట్టు పాల్గొంటున్నాయని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈపోటీలకు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని హామీఇచ్చిన ఎంపి నందిగం సురేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంపి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. దేశం గర్వించదగ్గ క్రీడాకారులను తయారుచేయాలన్నదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. 41వ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు అవసరమైన భోజన, వసతి ఏ అవసరమున్నా చూసుకుంటానని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే మరికొన్ని ప్రత్యేక రైళ్లు జూన్ వరకు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి గురువారం సికింద్రాబాద్ నుంచి డిబ్రుఘర్ టౌన్‌కు బయల్దేరే నెంబర్07046 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు మార్చి 09 నుంచి ఏప్రిల్ 27 వరకు పొడిగించారు. అలాగే తిరుగు ప్రయాణంలో డిబ్రుఘర్ టౌన్ నుంచి సికింద్రాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07047 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 12 నుంచి ఏప్రిల్ 30 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 02575 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 03 నుంచి జూన్ 30 వరకు పొడిగించగా, తిరుగు ప్రయాణంలో గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరి నెంబర్ 02576 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 05 నుంచి జులై 02 వరకు పొడిగించారు.

ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్07115 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 03 నుంచి జూన్ 30 వరకు, తిరుగు ప్రయాణంలో జైపూర్ నుంచి హైదరాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07116 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 05 నుంచి జులై 02 వరకు పొడిగించారు. ప్రతి మంగళవారం హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 07 నుంచి 28 వరకు, తిరుగు ప్రయాణంలో ప్రతి బుధవారం యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్07266 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 08 నుంచి 29 వరకు పొడిగించామన్నారు.

## ప్రతిపక్ష నేతల అక్రమ అరెస్టులే వైఎస్సార్సీ ప్రభుత్వ అభివృద్ధి

### టిడిపి అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు వంతల రాజేశ్వరి



పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజేశ్వరి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధానిపై నేటికీ స్పష్టత లేకుండా అరాచక పాలన సాగిస్తూ ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష టిడిపి పార్టీ నేతలను అక్రమ అరెస్టులు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసామని వైఎస్సార్సీ ప్రభుత్వ ఎమ్మెల్యేలు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ మహిళాఅధ్యక్షురాలు, రంపచోడవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఆరోపించారు. ఆదివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ ఈప్రభుత్వ నాలుగు సంవత్సరాల అభివృద్ధిలో పథకాలనుఅందిస్తామని చెబుతూనే ట్రాక్టరు, భూమి, విద్యుత్ వాడకం ఏదో సాకుతో రేషన్ కార్డులు, పించన్లను తొలగించారన్నారు. నిరుపేదలకు పథకాలు అందకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు దంతులూరి శివరామచంద్రరాజు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న ఇదేముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమరావతిని రాజధానిగా అంగీకరించారన్నారు. నేడు రాష్ట్రాన్ని మూడు ముక్కల రాజధానిగా చేస్తున్నారని వెల్లడించారు. రాజధాని కూడా లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు.

మండల టిడిపి పార్టీ అద్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ ఈప్రభుత్వంలో నియమించిన వలంటీర్లు ప్రభుత్వతీరుకు నేడు భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు. ఇప్పుడు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు అంటూ కొత్తగా ఏర్పాటు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతోందని పెద్దిరాజు ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని, టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పెద్దిరాజు వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ మహిళా అద్యక్షురాలు వంతల రాజేశ్వరి, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అద్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, జెట్టి మధు, రంపచోడవరం మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, మరిచర్ల గోపి, మరిచర్ల శ్రీను, సుంకర ప్రసాద్, కిలాడి రాంబాబు పాల్గొన్నారు.


నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
NFL
జోనల్ కార్యాలయం: 3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం, ఫోన్ నెం.040-29701389, మొబైల్: 9177377174

ఇ-టెండర్ ద్వారా హ్యాండిలింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం

ప్రీమియర్ CPSU అయిన M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారు 2 సం॥ల కాలానికిగాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రేక్ పాయింట్ల వద్ద రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం చేయగోరుచున్నారు. ప్రతీ రేక్ పాయింట్ యొక్క టెండరు డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్: www.nationalfertilizers.com మరియు http://etenders.gov.in/eprocure/app నుండి డౌన్‌లోడ్ చేసుకొని చూడవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్ | దరఖాస్తు చివరి తేదీ |
| --- | --- | --- |
| తెలంగాణ | కామారెడ్డి, జగిత్యాల, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, గద్వాల్, వరంగల్ | 20-03-2023 |
| ఆంధ్రప్రదేశ్ | కర్నూలు, ప్రసన్నాయపల్లి & ఆదోని | 27-03-2023 |

కేవలం ఇ-టెండర్లు మాత్రమే ఆమోదించబడతాయి. టెండరుసకు ఏదైనా సవరణ/చేర్పు పై వెబ్‌సైట్లలో మాత్రమే డిస్‌ప్లే చేయబడును.

జోనల్ మేనేజర్

27-2Pg4 :Layout 1 2/27/23 12:59 AM Page 1



వార్త

ప్రకృతిని కాపీకొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

-రేనాల్డ్స్

# ఉక్రెయిన్‌కు ధైర్యం నింపిన బైడెన్ పర్యటన!

యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో అగ్ర రాజ్యం అధ్యక్షుడు హఠాత్తుగా పర్యటన చేయడం ఇపుడు ప్రపంచ దేశాలను ఎంతో ఉత్కంఠకు గురిచేసింది. సహజంగా తాను వినియోగించే ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో కాకుండా రైలులో పదిగంటలుప్రయాణించి ఆ తర్వాత విమానంలో ఉక్రెయిన్ రాజధాని క్యీవ్‌కు చేరుకుని ఉక్రెయిన్ వాస్తవ పరిస్థితిని కళ్లారాచూసారు. ఆదేశంపై రష్యాదాడిని ప్రారంభించి ఏడాదిపూర్తి అయిన సందర్భంగా యుద్ధం విరమించేందుకు అవసరమైన ప్రక్రియనుచేపట్టాలని ప్రపంచంలోని ఇతర దేశాలను కోరుతూనే అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఉక్రెయిన్‌లోపర్యటించి నెత్తురోడుతున్న ఆవాసాలు, నేలకూలిన భవనాలను కళ్లారాచూసారు. ప్రపంచశాంతికి రష్యా విఘాతం కలిగిస్తోందని వ్యాఖ్యలుచేస్తూనే ఉక్రెయిన్‌కు చివరి నిమిషం వరకూ అండగానిలుస్తామని ప్రకటించారు. గతంలో ఉక్రెయిన్‌లోబ్రిటన్ ప్రధాని రిషిసునక్ కూడా పర్యటించారు. అలాగే ఫ్రాన్స్,జర్మనీ వంటి అగ్ర రాజ్యాలు తమవంతుగా ఆయుధాలు,నిధులు అందచేస్తున్నాయి. ఇపుడు జోబైడెన్ తన పర్యటనలో అక్కడికక్కడే 200 కోట్ల డాలర్ల విలువైన డ్రోన్లు, ఇతర ఆయుధ వనరులన్నింటినీ సమకూరుస్తామని ప్రకటించారు. దీనితో ఉక్రెయిన్‌ప్రజలకు కొండంత ధైర్యం లభించినట్లయింది. ఇతర అధినేతల పర్యటన ఒకఎత్తయితే బైడెన్ స్వయంగా ఆదేశంలో పర్యటించడం ఉక్రెయిన్‌వాసుల గుండెల్లో ధైర్యం నింపినట్లయింది. తొలినాళ్లనుంచి పెద్దన్నగా ఉక్రెయిన్‌కు అండనిచ్చిన అమెరికా మరింతగా సాయం చేసేందుకు ముందుకువచ్చినమాట నిజమే.అయితే ఏడాది కాలంగా భారీ విధ్వంసం జరిగినా, ఇరువైపులా చెప్పలేనంతగా నష్టం జరిగినా రష్యా తన యుద్ధం విరమణ ప్రక్రియను ప్రారంభించలేదు సరికదా రాజధానిని కైవసం చేసుకునేందుకు శతవిధాలా కృషిచేస్తోంది. ఇప్పటికే అమెరికా తన ఆంక్షలను కొనసాగిస్తోంది. మరోవైపునుంచి ఐరోపాకూటమి దేశాలుసైతం పదోవిడత ఆంక్షలను ప్రకటించాయి. ఎగుమతులపై ఆంక్షలు విధించాయి. యుద్ధానికి మద్దతిచ్చే సంస్థలపై పరిమితులు, కఠిన ఆంక్షలు విధించాయి. రష్యా వినియోగించే డ్రోన్లను సరఫరాచేసే దేశాలపైనా ఈ ఆంక్షలు వర్తిస్తాయని ఈయూ ప్రకటించింది. ఈ ఆంక్షలు ఈసారి యుధానికి అవసరమైన ఆర్థికవనరులు అందించే వ్యవస్థలపై ప్రభావం చూపేవిధంగా ఉన్నాయి. రష్యాకు మద్దతుగా వ్యవహరించే పారిశ్రామికవేత్తలుకానీ, వ్యవస్థలుకానీ, సంస్థలు అన్నింటినీ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం ఈ పదోవిడత ఆంక్షల జాబితాలోచేర్చారు. అయినాసరే రష్యా అధినేత వెనక్కి తగ్గుతున్న దాఖలాలు లేవు. హత్యకేసుల్లో శిక్షలుపడిన వారినిసైతం విడుదలచేసి వారిని ఉక్రెయిన్‌లో యుద్ధానికి రష్యా పంపించింది. ఇంధన ఆహారధరలపై ఈ యుద్ధం ప్రభావం పడింది. ఆహారభద్రతకు ఎంతో ముప్పు వాటిల్లింది. కేవలం ప్రాదేశిక విస్తరణకోసమే వ్లాదిమిర్ పుతిన్ ఈ దండయాత్రచేస్తున్నారా? లేక పాత సమైక్య సోషలిస్టు రష్యా పునరుద్ధరణకే ఈ కసరత్తులా అన్నది ఇపుడు అంతుబట్టడంలేదు. వచ్చేఏడాదే రష్యాలో అధ్యక్ష ఎన్నికలు ఉన్నాయి. తనపట్టు నిరూపించుకునేందుకు రష్యాలో శాశ్వత అధ్యక్షునిగా కొనసాగేందుకు వీలుగా అక్కడి రాజ్యాంగ సవరణలకు సైతం పుతిన్ తీవ్రస్థాయి కసరత్తులుచేస్తున్నారు. అందువల్లనే ఉక్రెయిన్‌పై దండయాత్ర పొరపాటన్న ఏకోశానా కూడా అంగీకరించడం లేదు. పాశ్చాత్యదేశాల వైఖరే ఈ యుద్ధానికి కారణమని, నాటో కూటమి దేశాలు కూడా ఉక్రెయిన్‌కు ఏకపక్షంగా మద్దతిచ్చాయని, రష్యాను ఏకాకిని చేయడం ఎప్పటికీ ఎవ్వరికీ సాధ్యం కాదని ఇటీవలి తన ప్రసంగంలో తేల్చి చెప్పిన పుతిన్‌నోట యుద్ధాన్ని ముగిస్తామన్న మాట మాత్రం రాలేదు. వీటిపై పాశ్చాత్యదేశాలుసైతం పుతిన్‌పై మండిపడుతున్నాయి. చిన్నదేశం ఉక్రెయిన్‌పై దండయాత్రను ఏడాదిగా కొనసాగిస్తూ గతంలోని అన్ని ఒప్పందాలను ఉల్లంఘించారని చెపుతున్నాయి. కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ ఏర్పాటుపై ఒప్పందం, రష్యా ఉక్రెయిన్‌లమధ్య ద్వైపాక్షిక ఒప్పందం వంటివి ఇప్పటికే ఉల్లంఘించారన్నది పాశ్చాత్యదేశాల వాదన. రెండుదేశాల మధ్య సరిహద్దు ఒప్పందం, యుఎన్‌చార్టర్ 1975 నాటి హెల్సింకీ చట్టం, బుడాపెస్ట్ ఒడంబడిక ఇలా చెపుతూపోతే అనేక ఒప్పందాలను ఉల్లంఘించారని జెలెన్‌స్కీ మిత్రదేశాలు చెప్పుకొస్తున్నాయి. అయితే నాటోకూటమిని తూర్పువైపు విస్తరించకుండా జరిగిన ఒప్పందాన్ని కూడా ఈ దేశాలు ఉల్లంఘించాయని రష్యా ఆరోపణగా ఉంది. రష్యా వైఖరి ఇదేవిధంగా కొనసాగితే నాటో దేశాలు, అగ్ర రాజ్యాలు మరింతగా ఆయుధచేయూతనిస్తాయి?ఫలితంగా యుద్ధం మరింత ఉద్రిక్తతలకు దారితీస్తుంది.రష్యా అక్కడితో ఆగుతుందా ఈ యుద్ధకాండకు ముగింపు ఏమిటి అన్న ప్రశ్నలకు సమీపభవిష్యత్తులో సమాధానంలేదు. వాగ్నార్ వంటిప్రైవేటు సైన్యం ప్రాబల్యం ఇపుడు అత్యధికంగా ఉంది. ఒక్క సైనిక ప్రతిఘటనతో తప్ప మరే ఇతర మార్గాల్లోను పుతిన్‌ను ఈ పరిస్థితుల్లో నిలువరించడం సాధ్యం కాదని తెలుస్తోంది.మరో ప్రపంచ యుద్ధానికి దారితీయకుండా ఇప్పటికైనా ప్రపంచదేశాలు యుద్ధ విరమణదిశగా తీవ్రస్థాయి ప్రయత్నాలు జరగాలి. యుద్ధం జరిగిన ఏడాదికాలంలో భారీ ఎత్తున జరిగిన ఆస్తి, ప్రాణనష్టం చెప్పనలవికాకుండా ఉంది. ఈపరిస్థితుల్లో ఉక్రెయిన్ పునర్వ్యవస్థీకరణ జరగాలంటే కనీసం రెండులక్షలకోట్ల డాలర్లు అయినా అవసరమవుతాయని ఇప్పటికే అగ్రరాజ్యాలు అంచనా వేసాయి. యుద్ధం ప్రపంచ శాంతికి భంగం వాటిల్లే దశకు చేరకుండా ఇప్పటినుంచే విరమణ ప్రయత్నాలు ప్రారంభించకపోతే పుతిన్ రానున్న కాలంలో మరింత నియంతగా చెలరేగిపోయే ప్రమాదం లేకపోలేదు.

బలహీనమైన మనస్సు ఎప్పుడూ మాట్లాడాలని ఉబలాటపడితే, దృఢమైన మనస్సు మాత్రం మౌనాన్ని కోరుకుంటుంది.



చెస్టర్ ఫీల్డ్

మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్ని మించిన పేదరికం లేదు.



హెచ్.డబ్ల్యు. ఆర్నాల్డ్

# మానవ హక్కులను మంటగలుపుతున్న కస్టడీ మరణాలు!

**నేరమెంత తీవ్రమైనా, నేరస్తులను అరెస్ట్‌చేసి విచారణ, తగుశిక్ష నిర్ధారణ కోసం న్యాయస్థానంలో ప్రవేశపెట్టడంవరకే పోలీసుల బాధ్యత తప్పశిక్షించే హక్కువారికిలేదు. నేరాభియోగంతో అనుమానితులు లాకప్‌లో ఉన్నప్పుడు వారి వివరాలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.యస్.ఆర్ రూపంలో ఉన్నతాధికారులకు తెలియచేయాలి. నేర విచారణ, పరిశోధనలో భాగంగా నేరాభియోగం మోపబడిన వ్యక్తులపై థర్డ్‌డిగ్రీని ఉపయోగించే హక్కు,అధికారం పోలీసుశాఖ కు లేదు. నిజానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తోడ్పాటుతో కృత్రిమ మేధస్సుని ఉపయోగిస్తూ నేరవిచారణ చేయడంద్వారా నేరస్తులను భౌతికంగా ఏమాత్రం నొప్పించకుండానే వారి నేరాన్ని తేటతెల్లంచేయవచ్చు.**



నీలం సంపత్

జాతిపిత మహాత్మాగాంధీ మాటల్లో మన ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే యజమానులు, ప్రభుత్వాధికారులెవరైనా వారికి సేవకులే.ప్రజలకు శాంతి యుత జీవనాన్ని కొనసాగించేహక్కు రాజ్యాంగంలోని 21వ అధికరణ కానుకగా ఇచ్చిన వైనం బహిరంగ రహస్యమే. దేశంలోఅంతర్గత శత్రువుల బారి నుండి ప్రజలను కాపాడే దుర్భేద్యమైన రక్షణ కవచంగా వ్యవహరించాల్సిన పోలీసు శాఖే కంచే చేను మేస్తున్న చందంగా ప్రజల ప్రాణాలను కబళిస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతుండడం ఆ శాఖ పనితీరుపైనే కాదు పౌరహక్కుల పరిరక్షణ పట్ల ప్రభుత్వాల చిత్తశుద్ధిపై మాయని మచ్చగా అభివర్ణించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు.ఈ నేపథ్యంలో మరియమ్మ కన్నా ముందు కస్టడీ హత్యలు జరగలేదనీ, ఖదీర్‌ఖాన్ తర్వాత కస్టడీ హత్యలు ఇక జరగవని చెప్పడం సాధ్యం కాదేమో. నిజానికి రాజ్యాంగ నిబంధనల ప్రకారం సంఘ విద్రోహశక్తుల బారి నుండి ప్రజల ప్రాణాలను కాపాడాల్సింది పోలీసులే. కాగా వారి ఇల్లీగల్ కస్టడీలో రోజుకి నాలుగు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయనే ఓ స్వతంత్ర మానవ హక్కుల పరిరక్షణ సంస్థ చేసిన పరిశోధన ఆందోళన కలిగిస్తోంది. రికార్డులోలకి వచ్చేవి ఇన్నైతే, ప్రభుత్వం, పోలీసుల ఒత్తిళ్లతో రికార్డులలోకి రాకుండా జరుగుతున్నవి మరెన్నోనని ప్రజాస్వామ్యవాదులు ఆందోళన చెందుతున్నారు. ఓవైపు ఎంత ఘోర నేరం చేసినా మరణశిక్షను అమలు పరచరాదని ప్రపంచ వేదికలపై అనేక దేశాలు ఘోషిస్తుంటే అసలు నేర నిర్ధారణ కన్నా ముందే ఓ ముద్దాయి పోలీసుల ఇంటరాగేషన్‌లో ప్రాణాలు కోల్పో తుండటం వల్ల న్యాయమూర్తులే విస్తుపోతున్నారు. దీనికి ప్రధా నమైన కారణం మన పోలీసులు ఇంకా ఆంగ్లేయుల పాలనలోనే పనిచేస్తున్నామనే భావనలో కొనసాగుతుండడమని న్యాయనిపుణు లనుకుంటున్నారు. సమాజంలో ఏ నేరం జరిగినా సదరు నేరానికి పాల్పడిన వ్యక్తులను భారత శిక్షాస్మృతిననుసరించి అరెస్టు చేసి న్యాయస్థానంలో విచారణ కోసం ప్రవేశపెట్టాల్సిన బాధ్యత నిస్సందేహంగా పోలీసుశాఖదేనని చెప్పకతప్పదు. అయితే సదరు అరెస్టులకు ముందు సి.ఆర్.పి.సిలోని సెక్షన్ 41 ప్రకారం నేరారోపణ అభియోగం మోపబడిన వ్యక్తులకు నోటీసు ఇవ్వాలి. ఆ తర్వాత వారి కుటుంబ సభ్యులకు అరెస్టు విషయం తెలియచేసి వారి సంతకం తీసుకున్న తర్వాతే నేరారోపణ గల వ్యక్తులను సాక్షుల సమక్షంలో తమ కస్టడీలోకి తీసుకోవాలని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్పష్టంగా చెబుతోంది. ఈ నిబంధన రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఏ పోలీసు స్టేషన్‌లోనూ అమలు జరగని నేపథ్యంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం అప్పుడెప్పుడో తాను జారీ చేసిన మార్గదర్శకాలను అమలు పరచడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని పోయినేడాది ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు, పోలీసులకు తాఖీదులిచ్చిన నేపథ్యంలోనే మనరాష్ట్ర పోలీసుశాఖ ఈ మధ్యకాలంలో సిఆర్‌పిసి సెక్షన్ 41 ప్రకారం నోటీసు ఇచ్చిన తర్వాతే నేరారోపణగల వ్యక్తులను అరెస్టు చేస్తున్న వైనం బహిరంగ రహస్యమే. అయితే కస్టడీలోకి తీసుకున్న సదరు వ్యక్తులను పోలీసు స్టేషన్‌లోకి తీసుకువచ్చిన తర్వాత నేర సంఘటనతోపాటు అందులో పాలుపంచుకున్న అభియోగం మోపబడిన వారి వివరాలను సిడిలో నమోదుచేసి ఉన్నతాధికారులకు సమాచారాన్ని చేరవేస్తూ రిమాండ్ రిపోర్టు తయారు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచాలి. సదరు అభియోగం మోపబడిన వ్యక్తులను న్యాయస్థానాల అనుమతి ద్వారానే పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని విచారించే హక్కును కలిగివుంటారు.అరెస్టులకు సంబంధించిన ఈ నేర న్యాయచట్టాల ప్రాథమిక నిబంధనలపట్ల ప్రజలకు అవగాహన కలిగించాల్సిన బాధ్యతహక్కుల సంఘాలతోపాటు బుద్ధి జీవులదేన




ని చెప్పకతప్పదు.వందల, వేల కోట్ల రూపాయల కుంభకోణాలతో దేశ ఆర్థికవ్యవస్థ వెన్ను విరుస్తున్న వైట్‌కాలర్ నేరస్తులను అరెస్టు చేసే సందర్భంలో సి.ఆర్.పి.సిలోని సెక్షన్ 41 ప్రకారం నోటీస్ ఇవ్వాలనే నిబంధనను పాటిస్తుండడంతోపాటు పోలీసు కస్టడీలో మాత్రమే కాదు జ్యుడిషియల్ కస్టడీలో కూడా రాచమర్యాదలు పొందగలుగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి భిన్నంగా సాధారణ నేరాలు చేస్తున్న అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులను అరెస్టు చేసేటప్పుడు ఈ నిబంధనను ససేమిరా పాటించకుండా ఏఅర్ధరాత్రో, అపరాత్రో ఇల్లీగల్‌గా తమ కస్టడీలోకి తీసుకుని థర్డ్‌డిగ్రీతో చిత్రహింసలకు గురిచేస్తూ కొన్ని సందర్భాల్లో నేరంచేయకున్నా,వారే నేరం చేసినట్లుగా కన్ఫెషన్ స్టేట్‌మెంట్ తీసుకోవడానికి పోలీసులు ప్రయత్నం చేస్తున్నారనే అభియోగాలు పెచ్చుమీరుతున్నాయి.అయితే పోలీసు కస్టడీలో ముద్దాయిల నేరాంగీకార ప్రకటన న్యాయస్థానాలలో చెల్లదనే సత్యం పోలీసులకు తెలిసికూడా వారెందుకు ఈప్రయత్నం చేస్తున్నారో అంతుపట్టడం లేదు.నిజానికి థర్డ్‌డిగ్రీ చట్ట విరుద్ధమైన అమానవీయ చర్యే. కాబట్టి దానికి పాల్పడుతున్న పోలీసులు శిక్షార్హులే. భారత శిక్షాస్మృతిప్రకారం నేరాన్నిబట్టి శిక్ష ఉంటుంది తప్ప నేరానికిపాల్పడిన వ్యక్తుల సాంఘిక,ఆర్థిక,అధికార స్థాయిని బట్టి కాదు.నేర విచారణలో భాగంగా పోలీసులు దీనిని ఉపయోగించడానికి కారణం రాజకీయ ఒత్తిళ్లో లేదా లంచాల ప్రేరణోకా వచ్చనే న్యాయవాదుల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. వివక్షతో తమ స్వార్థ ప్రయోజనాలకోసం ఒకరికి ఫేవర్ చేయాలనే దృక్పథంతో కిందిస్థాయి పోలీసులు అతిఉత్సాహంతో, ఉన్నత స్థాయి పోలీసు అధికారుల పర్యవేక్షణలోపంతో కస్టోడియల్ హింస పెరుగుతోంది.పోలీసు కస్టడీలో ముద్దాయిలు మరణిస్తున్నక్రమంలో ప్రభుత్వం ఆత్మరక్షణలో భాగంగా తమపోలీసు ఉన్నతాధికారుల సపోర్ట్‌తో రికార్డులను తారుమారు చేస్తూ సాక్ష్యాలను ఏమారుస్తూ కస్టడీమరణాలలో పాలుపంచుకున్న పోలీసులను రక్షించేప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో ఈ తరహా ఆకృత్యాలు మళ్లీమళ్లీ జరుగుతున్నాయని మానవ హక్కుల పరిరక్షణ సంస్థలు ఆరోపిస్తుండడం గమనార్హం. కస్టడీలో నేరాభియోగం మోపబడిన ముద్దాయిలు ప్రాణాలను కోల్పోయినప్పుడుదానికి కారుకులైనపోలీసులను కొంత కాలంపాటు సస్పెండ్ చేయడం లేదా మరోప్రాంతానికి బదిలీచేయడంతో ప్రభుత్వం చేతులు దులుపుకోవడం,మరణించినవ్యక్తులకూ, వారి కుటుంబాలకు ఏరకమైన స్వాంతనను కలిగించదనే నిష్ఠుర సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఈ నేపథ్యంలో నిస్సహాయులైన బాధితులకు న్యాయంచేయడానికి సదరు అమానవీయ సంఘటనలపై సుమోటోగా విచారణకు ఆదేశించడం ప్రజాస్వామ్యవ్యవస్థలో శాసన, కార్య నిర్వాహకవ్యవస్థల పనితీరుని విశ్లేషించే రాజ్యాంగ బద్ధమైన బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తిస్తున్న న్యాయస్థానాలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు అభినందించడం గమనార్హం.నేరం, శిక్షలకు సంబంధించిన ఇండియన్ పీనల్ కోడ్‌తోపాటు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్,ఎవిడెన్స్ యాక్ట్, ఇతర నేరన్యాయచట్టాలురాజ్యాంగ చట్టాలననుసరిస్తూ ఎలాంటి వివక్షకు తావులేకుండా నేర విచారణ జరిపి దోషులను శిక్షించాల్సిందే.కానీ ఆచరణలో నేరాన్ని బట్టి శిక్షకాకుండా నేరం చేసిన వారి సామాజిక, ఆర్థిక స్థాయిని బట్టి విచారణ సంస్థలు వివక్షాపూర్వకంగా విచారణ జరిపి శిక్షలు విధిస్తున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వాలు తమ నిజాయితీని, నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్,జాతీయ మానవ హక్కుల కమిషన్‌లను స్థాపించి రాష్ట్రంలో దేశంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న వైనం బహిరంగ రహస్యమే. వీటికితోడు అంతర్జాతీయ స్థాయిలో మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా అకుంఠిత దీక్షతో పనిచేస్తున్న ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లాంటిప్రపంచస్థాయి మానవ హక్కుల పరిరక్షణ స్వచ్ఛంద సేవాసంస్థలు సైతంకులవివక్ష దాడులు, పరువుహత్యలు,మూకదాడులు, ఇల్లీగల్ ఎన్‌కౌంటర్లు, లాకప్ హత్యలు లాంటి ఉదంతాలతో రాష్ట్రంలో,దేశంలో మానవహక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు సదరుదాడుల్లో ప్రాణాలు కోల్పోతున్న వారికి, వారికుటుంబ సభ్యులకు సముచిత న్యాయాన్ని కలిగించడానికి త్రికరణశుద్ధితో పాటుపడుతుండడం అభినందనీయమే. నేరమెంత తీవ్రమైనా, నేరస్తులను అరెస్ట్‌చేసి విచారణ, తగుశిక్ష నిర్ధారణ కోసం న్యాయస్థానంలో ప్రవేశపెట్టడంవరకే పోలీసుల బాధ్యత తప్పశిక్షించే హక్కువారికిలేదు. నేరాభియోగంతో అనుమానితులు లాకప్‌లో ఉన్నప్పుడు వారి వివరాలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.యస్.ఆర్ రూపంలో ఉన్నతాధికారులకు తెలియచేయాలి. నేర విచారణ, పరిశోధనలో భాగంగా నేరాభియోగం మోపబడిన వ్యక్తులపై థర్డ్‌డిగ్రీని ఉపయోగించే హక్కు,అధికారం పోలీసుశాఖ కు లేదు. నిజానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తోడ్పాటుతో కృత్రిమ మేధస్సుని ఉపయోగిస్తూ నేరవిచారణ చేయడంద్వారా నేరస్తులను భౌతికంగా ఏమాత్రం నొప్పించకుండానే వారి నేరాన్ని తేటతెల్లంచేయవచ్చు. నేరం చేసిన వారు ఎవరైనా శిక్షాస్మృతి ప్రకారంవారిని విచారించి శిక్షించాల్సిందే. అది పోలీసులకు సైతం వర్తిస్తుంది. అది జరగడం లేదు. కాబట్టే కస్టోడియల్ డెత్‌లు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయి. అందులో బడుగు బలహీనవర్గాలకు

# పర్యావరణ పరిరక్షణ అవసరం

డాక్టర్ ముచ్చుకోట సురేష్‌బాబు

ప్రకృతిలో సహజంగా, కాలానుగుణంగా వచ్చిన మార్పుల వలన కొన్ని జాతులు అదృశ్యమై, మరికొన్ని కొత్త జాతులు ఆవిర్భవిస్తాయి. ప్రస్తుతం ప్రకృతిలో వస్తున్న మార్పులను తట్టుకోలేక ఎన్నో జీవజాతులు అంతరించిపోతున్నాయి. దీనికి ప్రధాన కారకుడు మానవుడు. విధ్వంసకరమైన అభివృద్ధి పేరిట మానవుడు చేస్తున్న చేష్టలు. మానవుడు జరిపే ప్రకృతి ప్రతికూల చేష్టల వలన యేటా కొన్నివందల జాతులు అంతరించిపోతున్నాయి. ప్రధానంగా భౌగోళిక, జీవావరణ మార్పుల వలన ఇప్పటివరకు ఐదుసార్లు జీవవైవిధ్యం చాలావరకు అంతరించిపోయింది. దాదాపు 350 సంవత్సరాల క్రితం ఐరోపా ఖండంలో మొదలైన పారిశ్రామిక విప్లవం ప్రపంచమంతా వ్యాపించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడి తద్వారా మానవ జనాభా 18 రెట్లు పెరిగింది. సాంకేతిక పరిజ్ఞానంతో సగటు జీవన ప్రమాణాలు మెరుగుపడి మానవుడు అవసరాలు విపరీతంగా పెరిగాయి. పెరిగిన ఆ అవసరాల నిమిత్తం సహజ వనరులు మట్టి, నీరు,గాలి, జంతు, వృక్షజాతులను అస్థిరమైన పద్ధతిలో వినియోగించుకుని పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఈ మానవ చర్య అణు యుద్ధం కన్నా తీవ్రమైనదని శాస్త్రవేత్తల అభిప్రాయం. ఒక జాతి నిశిస్తే మనిషి దాన్ని తిరిగి సృష్టించలేడు. జీవవైవిధ్యం దెబ్బతింటే పర్యావరణానికే ముప్పు ఏర్పడుతుంది. జీవుల మధ్య ఆహార గొలుసు దెబ్బతిని ప్రాణులన్నింటికి ప్రమాదం వాటిల్లుతుంది. భూమిపై ఆహారపంటలు, ఫలాలు, ఔషధాలు ఇచ్చే 90 శాతం మొక్కలకు కీటకాలు,పక్షులు పరాగసంపర్క సహకారాలుగా ఉంటాయి.మొక్కలు నశిస్తే వాటిమీద ఆధారపడిన జంతువులు నశిస్తాయి.పక్షులు నశిస్తే మొక్కలు పెరగడం,పంటలు పండటం ఆగిపోతుంది. అంతిమంగా ఏ జీవికైనా ఆహారోత్పత్తి దెబ్బతిని మనుషల మనుగడకే ముప్పు వాటిల్లుతుంది. నాగరికత నేర్చిన మానవుడి విచక్షణారాహిత్యం వల్ల ఈ జీవవైవిధ్యం ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటున్నది. యేటా కీటకాల్లో 2.5శాతం క్షీణత కలుగుతున్నది. ఫలితంగా అనేక చోట్ల పంటల దిగుబడి తగ్గుతున్నదని అధ్యయనాలు తెలియచేస్తున్నాయి.పర్యావరణ సమతుల్యత అంటే ప్రకృతి వనరులే కాకుండా, అమూల్యమైన జంతుజాలాన్ని కాపాడుకోవడం. ప్రపంచంలో 2.3 శాతం భూభాగంలో 12 శాతం జీవవైవిధ్య జాతులకు నిలయంగా ఉన్న భారత్‌లో కూడా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. 60 శాతం ఉభయచరాలు, 47 శాతం సరీసృపాలు ప్రమాదపుటంచుకు చేరుకున్నాయి. కొన్ని జీవరాసులు నశించినా వాటి ప్రభావం అన్ని జీవుల మీద పడుతుంది. దాంతో పర్యావరణం దెబ్బతిని ఆ దుష్ఫలితం మనుషుల మీద పడుతుంది. ఏ దేశంలోనైతే జీవ వైవిధ్యం కాపాడబడుతుందో ఆ దేశంసమృద్ధిగా ఉంటుంది. జీవవైవిధ్యం దెబ్బతినడానికి ప్రధానకారణం అడవులపై మనిషి దృష్టిపడటమే.అడవుల్లో అణువిద్యుత్ కేంద్రాలు, ఖనిజాల తవ్వకం జరగడం వల్ల జంతుజాలం కనుమరుగవుతున్నది. ప్రతి జీవికి జీవించే హక్కున్నది.కానీ ఇష్టానుసారంగా ప్లాస్టిక్‌వాడకం, వ్యవసాయ ఉత్పత్తులకోసం యంత్రాలవాడకం, శిలాజ ఇంధనాలను మండించడం, గనులతవ్వకం, కర్బన ఉద్గారాలు జీవ వైవిధ్య విధ్వంసానికి ప్రధాన కారణాలు. ప్రపంచ జనాభా విపరీతంగా పెరుగుతున్నది. మనిషి మనుగడకు కీలకమైన జీవ వైవిధ్యానికి ప్రమాదం పొంచి ఉంది. ●

# ప్రజావాక్కు



## పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

దేశం స్వచ్ఛభారత్‌వైపు ముందుకు సాగుతూ ఉంది. కాబట్టి ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా గ్రామ స్థాయి నుండి నగరస్థాయి వరకుప్రజలు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలి. పారిశుధ్య కార్మికులతోపాటు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే బహిరంగ ప్రదేశాలైన బస్టాండ్, రైల్వేస్టేషన్, పార్కులు, సినిమాహాళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.అలాగే నగర పాలక సంస్థ వారు నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలి. నగరంలో ఆవులు,గేదెలు,గాడిదలు, గుర్రాలు, కుక్కలు లాంటి జంతువులు నగరరోడ్లపై వెళ్లడం నిషేధించాలి.అలాంటి జంతువుల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం జరుగుతుంది. అలాగే ఆ జంతువులు మొక్కలను నాశనం చేస్తాయి. కావున ప్రజలు, అధికారులు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి.

-డి.చాంద్ బాషా, కర్నూలు

## పోలీసుల వైఫల్యంపై విచారణ జరగాలి!

రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల క్రితం ఎంతో సంచలనం సృష్టించిన వివేకానంద రెడ్డి హత్యపై ఇప్పుడిప్పుడే వాస్తవాలు బయటకు వస్తున్నాయి. అయితే హత్య జరిగిన నాటి నుంచి సి.బి.ఐ దర్యాప్తు పక్క రాష్ట్రానికి తరలించిన రోజువరకు రాష్ట్ర పోలీసు యంత్రాంగంపాత్రపూర్తిగా లోపభూయిష్టంగా, అనుమానాస్పదంగా ఉంది.దీనిపైకూడా లోతైన విచారణ జరగాలి. రాష్ట్ర పోలీసులు హత్యజరిగిన నాటి నుంచి ఏ దశలోనూ చట్ట బద్ధంగాక్రియాశీలకంగా దర్యాప్తుకొనసాగించలేదు. పైగా సి.బి.ఐ దర్యాప్తునకు సహకరించకపోగా అనేక రకాలుగా అడ్డంకులు సృష్టించారు. నేరస్తులను పట్టుకోవడానికి భిన్నంగా వారిని రక్షించడానికి కుట్రపూరితంగా వ్యవహరించారని సామాన్యుడికి సైతం అనుమానాలు కలుగుతున్నాయి. పోలీసులపై రాజకీయ పరమైన ఒత్తిళ్లు ఉన్నాయన్న అనుమానాలు నివృత్తికావాలి. కేంద్ర నేర దర్యాప్తు సంస్థ సి.బి.ఐ వీటిపై కూడా విచారణ జరగాలి. అప్పుడే వ్యవస్థలపై, వ్యవస్థల పనితీరుపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ప్రజలను బికారులుగా మారుస్తున్న కేంద్రం

ప్రజలకు రోజూ అవసరపడే వస్తువుల ధరలను పెంచుతూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నది కేంద్రప్రభుత్వం. నోట్ల రద్దు, జిఎస్టీ నిర్ణయాలు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టయింది. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల మాట దేవుడెరుగు చేస్తున్న ఉద్యోగాలకే భరోసా లేకుండాపోయింది.

-మిథునం, హైదరాబాద్

## రహదారి ప్రమాదాలను అరికట్టాలి

రహదారి ప్రమాదాలలో మనదేశం ప్రపంచవ్యాప్తంగా 13వ స్థానంలో నిలిచి బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకుంటోంది. ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, రోజూ కొత్త వాహనాలు కూడా అదనంగా రోడ్లపైకి చేరి ట్రాఫిక్ కిక్కిరిసిపోతున్నా రోడ్ల నిర్మాణం, నిర్వహణలో మాత్రం ఏం మార్పు ఉండటం లేదు. రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా,ఇటలీ, బ్రిటన్,ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు ఎన్నో విస్తృత పరిశోధనలను చేపట్టి రహదారుల నిర్మాణంలో కొత్త పోకడలను అనుసరిస్తుంటే మనదేశంలో మాత్రం పాతచింతకాయ పచ్చడి పద్ధతులనే పట్టుకొని వేళ్లాడుతున్నాం. ప్రస్తుతం ట్రాఫిక్ అవసరాలతోపాటు వచ్చే 20 సంవత్సరాలకు కావల్సిన వసతులు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టాల్సి ఉండగా, మనదేశంలో రహదారుల నిర్మాణం ప్రస్తుత అవసరాలకు కూడా సరిపోకపోవడం దురదృష్టకరం. ప్రమాదాలలో తీవ్రంగా గాయపడిన వారికి కూడా అత్యవసర వైద్యం అందించడంలో ప్రభుత్వాలు వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## అంబులెన్స్‌లకు అనారోగ్యం?

రాష్ట్రవ్యాప్తంగా 108 అంబులెన్సులు మరమ్మత్తులకు నోచుకోక మూలనపడుతున్నాయి. ఉన్నకొద్దిపాటి అంబులెన్సులు సమయానికిరాక ఎంతోమంది పేదలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మహాప్రస్థానం అంబులెన్సులు అసలు పనిచేయడం లేదు. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని చెప్పడంలో నిజంలేదు. క్షేత్రస్థాయిలో వైద్యసేవలు లోపభూయిష్టంగా ఉన్నాయి. బిల్లులు, వేతనాలు సకాలంలో చెల్లించకపోవడం సేవల్లో లోపానికి మూల కారణం. పరిస్థితి మెరుగుపడాలంటే ప్రభుత్వంవైద్యశాఖలో పెండింగ్‌బిల్లులను తక్షణమే చెల్లించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## గ్రామీణ వలసలను నిరోధించాలి

నానాటికి మన ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలపై శీతకన్ను వేస్తూ, చిన్నతరహా నీటిప్రాజెక్టులను సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం, స్థానిక సంస్థల బకాయి నిధులు విడుదల చేయకపోవడం, ఉపాధి హామీ పని దినాలను తగ్గించడం వంటి కారణాలతో తాగునీరు, సాగునీరు, ఉపాధి సక్రమంగా లభించక, కరవు కాటకాలతో గ్రామీణ రైతులు, రైతు కూలీలు పట్టణబాటపట్టడం ఎక్కువైంది. ఈవారంలోనే ఒక్క కర్నూలు జిల్లా గ్రామాల నుండి పదివేల మంది బతుకు తెరువు కోసం పట్టణాలకు వలస వెళ్లారనే వార్తలు వెలువడ్డాయి.

-టి. సాంబశివరావు, నరసరావుపేట

# వివాదాస్పద వ్యాఖ్యలు ఏ పార్టీకి లాభం?

శ్రీనివాస్ గుండోజు

రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్ష పీఠం అధిష్టించిన తరువాత జరిగిన ప్రతి ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఘోర పరాభావాన్ని చవిచూస్తూ వచ్చింది. ఈ పరాభవాలకు కేవలం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మాత్రమే తప్పుపట్టాల్సిన అవసరం లేదు. రేవంత్ పెద్దరికాన్ని అంగీకరించలేని పార్టీలోని ఒక సెక్షన్ నాయకులు, సీనియర్లే కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాభవాలకు అత్యధిక కారుకులు అనేదివాస్తవం. ఇక కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన మునుగోడు కాంగ్రెస్ స్థానాన్ని దక్కించుకోకపోగా కనీస డిపాజిట్ దక్కించుకోడానికి సైతం పోరాడవలసి రావడంతో తెలంగాణలో ఇక కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ కాపాడలేరనే అభిప్రాయాలు ప్రజల్లో, విశ్లేషకుల్లో వెల్లువెత్తాయి. అందుకు తగినట్టుగానే ఆ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర సైతం తెలంగాణలో పెద్దగా ప్రభావాన్ని చూపలేదు. ఇక భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్), బిజెపిల మధ్య చోటు చేసుకుంటున్న పరస్పర తిట్ల దంకడంతో రాష్ట్రంలో మీడియా అటెన్షన్‌ను ఇరు పార్టీలు పొందుతూ ప్రధాన వార్తల్లో కాంగ్రెస్ నాయకులకు కనీస చోటు దక్కకుండా వ్యూహాత్మక గేమ్‌ప్లాన్ ద్వారా ముందుకు సాగుతున్నట్టు గత రెండు,మూడు సంవత్సరాల రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. ఈ గేమ్‌ప్లాన్‌తో రాష్ట్రంలో రెండో స్థానంలోఉండాల్సిన కాంగ్రెస్‌ను మూడోస్థానానికి పరిమితంచేసేలా రెండు పార్టీలు పావులు కదుపుతూ గత రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో జరిగిన ఉపఎన్నికల్లో బిజెపిని రెండోస్థానంలో నిలిచేలా, కాంగ్రెస్‌ను మూడోస్థానానికి పరిమితం చేసేలా పరిస్థితులనుమార్చగలిగారని భావించవచ్చు.ఈ వ్యూహాత్మక ఎత్తుగడలతో రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం, ప్రధాన ప్రతిపక్షం కేవలం బిజెపి మాత్రమే అనే అభిప్రాయాలను ప్రజల్లో కలిగించేలా పరిస్థితులు తయారయ్యాయి. రాష్ట్రస్థాయి నుండి జిల్లాలస్థాయి వరకు బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ప్రతిరోజు ఏదో ఒక సందర్భంలో పరస్పర విమర్శలు,తిట్లదండకాలతో జిల్లా,రాష్ట్రవార్తల్లో నిలవడం, కాంగ్రెస్ పార్టీనాయకుల వ్యాఖ్యలకు బిఆర్ఎస్ నాయకులు పెద్దగా పట్టించుకోకపోవడంతో మీడియాస్పేస్ కేవలం బిఆర్ఎస్, బిజెపిలకే దక్కడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ దాదాపు కనుమరుగయిందనే అభిప్రాయాలు ప్రజల్లో ఏర్పడుతూ వచ్చాయి. అయితే ఈ మధ్యే టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రారంభించిన 'హాత్ సే హాత్ జోడో యాత్ర'కు ప్రజల్లో మంచిస్పందన లభిస్తోంది. ఈ యాత్ర ద్వారా రేవంత్ ప్రజల్లోకి చొచ్చుకుపోయి,అటు ప్రజాసమస్యలను ఓపికతో వింటూనే ఇదివరకటిలా కేవలం కెసిఆర్ అండ్ ఫ్యామిలీని టార్గెట్ చేసి విమర్శలను గుప్పించడమేకాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు నియోజకవర్గ స్థాయిలోని ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రుల అక్రమాలను ఎత్తిచూపుతూ అధికార ప్రభుత్వాన్ని, వారి ఎమ్మెల్యేలను, ఎంపిలను, మంత్రులను ఇరకాటంలో పెట్టేలా పదునైన విమర్శలుచేస్తూ ముందుకు సాగుతుండడంతో భారత రాష్ట్రసమితి నేతలు రేవంత్ వ్యాఖ్యలపై స్పందించక తప్పనిసరి పరిస్థితి నెలకొనిఉంది.దీనితో జిల్లా, నియోజకవర్గస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రస్తుతం రేవంత్ రెడ్డి చేపట్టిన 'హాత్ సే హాత్ జోడో' యాత్రకు మీడియా స్పేస్ అధికంగా దక్కుతోంది. ఈపరిస్థితులను రేవంత్ తనకు అనుకూంగా మలచుకుంటూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలను, ఎంపిలను మంత్రులను టార్గెట్ చేసుకుంటూ పదునైన విమర్శలతో ముందుకుసాగితే బిఆర్ఎస్,కాంగ్రెస్ మధ్య చోటు చేసుకునే విమర్శలు ప్రతివిమర్శలు, తిట్ల దండకాలకు సంబంధించిన వార్తలకు ప్రధాన దినపత్రికలు, ఛానెళ్లలో, సోషల్ మీడియా వేదికల్లో అత్యధిక స్థానం దక్కే అవకాశాలు ఉంటాయి. తద్వారా బూత్‌స్థాయిలో నైరాశ్యంలో ఉన్న కాంగ్రెస్ కేడర్‌లో నూతనోత్తేజం మొలకెత్తి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ శ్రేణులు చురుకుగా పాల్గొనేలా పరిస్థితులు తయారవ్వొచ్చు. మొత్తం మీద రేవంత్ చేపట్టిన 'హాత్ సే హాత్ జోడో' యాత్ర తెలంగాణలో కాంగ్రెస్‌కు పునరుజ్జీవం పోస్తుందా? బిజెపి బిఆర్ఎస్‌ల గేమ్ ప్లాన్‌ను మార్చేసి అధికార బిఆర్ఎస్ పార్టీకి తామే అసలైన ప్రత్యామ్నాయమని ప్రజల్లో అభిప్రాయం కలిగేలా చేస్తుందా? అనే ప్రశ్నలను రేకెత్తిస్తోంది. అయితే ఓ పక్క రేవంత్ తన యాత్రతో రాష్ట్రంలో పార్టీకి జీవం పోస్తూ ముందుకు సాగాలనే పట్టుదలతో యాత్ర కొనసాగిస్తోంటే మరో పక్క పార్టీలోని సీనియర్‌నాయకులు కోమటిరెడ్డి వెంటక్ రెడ్డి మాత్రం రేవంత్ యాత్రద్వారా పార్టీకి లభించే క్రెడిట్‌ను జీర్ణించుకోలేని స్థితిలోకి వెళ్లిపోయినట్టు ఆయన ఇటీవలే చేసిన వ్యాఖ్యలను గమనిస్తే ఇట్టే అర్థమవుతుంది. ఓపక్క రేవంత్ తన యాత్రలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులపై తనదైన శైలిలో తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూ కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయశక్తి అని ప్రజల్లో అభిప్రాయాలను కల్పించేలా కృషిచేస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేయడం, అందుకు అనుగుణంగా కెసిఆర్ వ్యూహాత్మకంగా రేవంత్ ప్రభావానికి చెక్ పెట్టేలా శాసనసభలో మోడీని విమర్శిస్తూ కాంగ్రెస్‌పై అనుకూల వ్యాఖ్యలు చేయడంతో బిఆర్ఎస్‌పై పదునైన విమర్శలు చేస్తూ ముందుకెళ్తున్న రేవంత్ యాత్ర శ్రమబూడిదలో పోసిన పన్నీరులా మారిపోయేలా పరిస్థితులు తయారయ్యాయి. ఎందుకంటే బిఆర్ ఎస్, కాంగ్రెస్‌లు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలున్నా యని కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు తోడు కెసిఆర్ కాంగ్రెస్‌పై అనుకూల వ్యాఖ్యలను ప్రజలు సీరియస్‌గా తీసుకుంటే అప్పుడు ప్రజల్లోని బిఆర్ఎస్ వ్యతిరేకులు కాంగ్రెస్‌కు ఓటువేసే అవకాశాలు సన్నగిల్లే అవకాశాలుంటాయి. అప్పుడు ఎలాగూ బిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి ఒకేప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయేమో అనుకున్న ప్పుడు రేవంత్ బిఆర్ఎస్‌పై చేసే విమర్శలకు ప్రజల్లో విలువ ఉండని పరిస్థితి నెలకొని ఉంటుంది. తదనుగుణంగా ప్రజలు కాంగ్రెస్‌ను బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయశక్తిగా చూడలేదు. అప్పుడు పరిస్థితులు బిజెపికి అనుకూలంగా మారిపోయి తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ శక్తి ఒక్క బిజెపి మాత్రమేననే భావన ప్రజల్లో కలిగేలా పరిస్థితులు తయారవచ్చు. మొత్తం మీద రేవంత్ యాత్ర ప్రభావాన్ని ప్రజల్లో తగ్గించడానికి కోమటిరెడ్డి, కెసిఆర్ కలిసి పన్నిన వ్యూహమా? ఇప్పటికైనా పార్టీలో రేవంత్ పెద్దరికాన్ని అంగీకరించలేని కొందరు నాయ కులు, సీనియర్లు వారితీరును మార్చుకొని బేషజాలకు తావివ్వకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రేవంత్‌తో కలిసి అడుగేస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతోకొంత అవకాశాలను పొందవచ్చు. అధికారంలోకి రాలేక పోయినా తెలంగాణలో తమ స్థానాన్ని బిజెపికి అప్పచెప్పకుండా జాగ్రత్తపడి ప్రధాన ప్రతిపక్ష హోదాను నిలుపుకోవచ్చు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం 27 ఫిబ్రవరి 2023






## టీటీడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి ఘన స్వాగతం పలికిన రొంగలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

విశాఖకు వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి ఆదివారం ఉదయం విశాఖ విమానాశ్రయంలో యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం ఘన స్వాగతం పలికారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ వై.వి.సుబ్బారెడ్డి రాకతో వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కొత్త జోష్ అందుకుందని అన్నారు.

## పార్టీ సిద్ధాంతాలను మరింతగా ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తా

**జిల్లా వైసీపీ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనురాధ**



12లో

## ప్రకృతి వ్యవసాయంలో ఏపీ బెస్ట్

**- రాష్ట్రంలో పారిశ్రామికభివృద్ధి పరుగులు**
**- 44 నెలల్లోరూ. 75,649.77 కోట్ల పెట్టుబడులు : ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రకృతి వ్యవసాయానికి అరుదైన గౌరవం దక్కిందని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం ఇటీవల విడుదల చేసిన సమాజిక ఆర్థిక సర్వేలో ఏపీలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయాన్ని ప్రశంసించిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 3,730 గ్రామాల్లో 6.30 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు.

## శిక్షణ పొందిన ప్రతీ విద్యార్థి ఉద్యోగాల్లో స్థిరపడాలి

**ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి**




విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి ఉద్యోగాల్లో స్థిరపడాలని ప్రభుత్వ సలహాదారులు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ (ఐఎస్‌టిడి) జాతీయస్థాయి సొసైటీ నేషనల్ ఎగ్జిక్యుటివ్ మెంబరైన గాది శ్రీధర్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారులుగా నియమించిన నేపధ్యంలో దొండపర్తిలోని బెస్ట్ వెస్ట్ హోటల్లో ఆదివారం ఆయనకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం జెఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్ వెంకటసుబ్బయ్య ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఒరవడితో స్కిల్ ట్రైనింగ్ ద్వారా శిక్షణ పొందిన వారంతా ఆయా రంగాల్లో స్థిరపడేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సుధాకర్ అనంతరం శ్రీధర్‌రెడ్డిని దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ సౌత్ ప్రొఫెసర్ ఎన్ సాంబశివరావు, విశాఖ చాప్టర్ చైర్మన్ ఓ.ఆర్.ఎం రావు, సెక్రటరీ హేమ యాదవల్లి, ఎన్‌సి మెంబర్స్ ఠాగూర్, అప్పారావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఏపీ నలుగురు మంత్రులకు డేంజర్ బెల్స్

## మార్పుకు రంగం సిద్ధం



విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఏపీలో మంత్రి విస్తరణ జరగనుందా ఎవరి పైన వేటు పడనుంది ఇప్పుడు ఏపీ అధికార పార్టీలో ఇదే చర్చ మొదలైంది. ప్రస్తుతం ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం సీఎం జగన్మోహన్‌రెడ్డి కసరత్తు ప్రారంభించారు. పార్టీ పాలనా పరంగా మార్పులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా కేబినెట్ ప్రక్షాళన మరోసారి తప్పదనే సాంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన వెంటనే ఇందుకు ముహూర్తం ఖరారవుతుందని చెబుతున్నారు. నలుగురు మంత్రులు సీఎం అంచనాలను చేరుకోవడంలో విఫలమయ్యారని సమాచారం. వీరి స్థానంలతో కొత్తగా ఎన్నిక అవుతున్న ఎమ్మెల్సీలకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది, దీంతో ఇప్పుడు తప్పించే మంత్రులు ఎవరు..... కొత్తగా ఛాన్స్ దక్కేదెవరికనే చర్చ మొదలైంది.

### నలుగురు మంత్రులను తప్పిస్తారంటూ...

ఏపీ కేబినెట్‌లో నలుగురు మంత్రులను తప్పిస్తారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. వచ్చేనెల 14 నుంచి ఏపీ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి జగన్ ఎన్నికలకు సమాయత్తంలో భాగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. సుప్రీంకోర్టులో రాజధానుల కేసు పైన వచ్చే మార్గదర్శకాలకు అనుగుణంగా అడుగులు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో కేబినెట్ లోనూ మార్పుల దిశగా కసరత్తు పూర్తి చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుత కేబినెట్‌లో నలుగురు తప్పించి.. వారి స్థానాల్లో ప్రాంతీయ సామాజిక సమీకరణాలు దెబ్బ తినకుండా కొత్త మంత్రులతో భర్తీ చేయనున్నట్లు సమాచారం. దీనికి అనుగుణంగానే ప్రస్తుత వైసీపీ ప్రకటించిన 18మంది ఎమ్మెల్సీల నియమాకాలు జరిగినట్టు చెబుతున్నారు. దీంతో ప్రస్తుత కేబినెట్‌లో తప్పించే నలుగురు మంత్రులు ఎవరనే దానిపైన పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నలుగురు ఎమె ్మల్సీలకు ఛాన్స్ జగన్ 2019లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలి కేబినెట్‌లో ఇద్దరు మండలి సభ్యులకు అవకాశం ఇచ్చారు. పిల్లి సుభాష్ చంద్రబోస్ మోపిదేవి వెంకటరమణ ఎన్నికల్లో ఓడినా వారికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చి మంత్రులను చేశారు. ఆ తరువాత ఆ ఇద్దరినే రాజ్యసభకు పంపారు. అప్పుడు తొలిసారిగా ఇద్దరు మంత్రులతో కేబినెట్ విస్తరణ జరిగింది. తన తొలి కేబినెట్‌లో పని చేసిన వారికి రెండున్నారేళ్ళ మాత్రమే మంత్రులుగా ఉంటారని తరువాత కొత్త వారికి అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. గత ఏడాది చేసిన విస్తరణలో 11మంది పాతమంత్రులను కొనసాగించారు. సామాజిక సమీకరణాల ఆధారంగా కొత్త వారికి ఛాన్స్ ఇచ్చారు. ఇక ఇప్పుడు జరిగే విస్తరణలో నలుగురు కొత్త ఎమ్మెల్సీలకు ప్రాధాన్యత దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుత కేబినెట్‌లో మండలి నుంచి ఎవరికీ ప్రాతినిధ్యం లేదు. కానీ ఇప్పుడు తీసుకునే వారిలో మండలి నుంచి కొత్తగా ముగ్గురి పేర్లు ప్రచారంలో ఉన్నాయి. నలుగురు ఔట్.....నలుగురు ఇన్ ప్రస్తుత కేబినెట్‌లో ఒక మహిళా మంత్రి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది ఆస్థానంలో అదే జిల్లాకు చెందిన కోస్తా జిల్లాల్లో ప్రధాన సామాజిక వర్గనికి చెందిన సీనియర్ నేతకు అవకాశం ఇస్తారని చెబుతున్నారు. అదేవిధంగా అనేక వివాదాల్లో ప్రతిపక్షాలకు టార్గెట్ అయిన సీమ జిల్లాకు చెందిన మంత్రిని కూడా తప్పిస్తారని తెలుస్తోంది. ఆ మంత్రి స్థానంలో అదే జిల్లాలో.. అదే సామాజిక వర్గానికి చెందిన నేతకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఆయన గతంలో వైఎస్సార్...ఇప్పుడు జగన్‌కు విధేయుడిగా పేరుంది. అదేవిధంగా ఉత్తరాంధ్ర జిల్లా నుంచి ఒక యువ మంత్రిని తప్పిస్తారంటూ ప్రచారం సాగుతోంది. ఆ మంత్రి సామాజిక వర్గానికి చెందిన మరోసీనియర్ నేతకు తాజాగా ఎమ్మెల్సీని చేశారు. ఆ మంత్రి స్థానంలో ఈ సీనియర్ మంత్రివర్గంలో చేరే అవకాశం ఉంది. గోదావరి జిల్లా నుంచి ఒక సీనియర్ మంత్రి పేరు కూడా వినిసిస్తోంది. అదే జిల్లాలో అదే సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతకు ఇప్పుడు కేబినెట్‌లోకి లైన్ క్లియర్ అయినట్లు తెలుసో ్తంది. దీంతో ఇప్పుడు జగన్ తీసుకునే నిర్ణయాలు...అమలు చేసే సమీకరణాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

# సమన్వయంతో పనిచేసి గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు-2023ను విజయవంతం చేయాలి



విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

అధికారులంతా సమన్వయంతో పనిచేసిగ్లోల్ ఇన్వ్సస్టర్‌స సదస్సు-2023ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జు అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ కారా ్యలయ సమావేశ మందిరంలో గ్లోబల్ ఇన్వఎస్టర్‌స సదస్సు-2023 ఏర్పాట్లు, ధికారులు చేపట్టాల్సిన పనులపై పరిశ్రమల శాఖ కమిషనర్ డాక్టర్ జి.సృజన, జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాధన్, జివిఎంసి కమిషన్ రాజాబులతో కలిసి కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని మార్చి 3,4 తేదీల్లో నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు-2023కు నియమించిన నోడల్ అధికారులత భాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు రానున్నట్టుతెలిపారు. ముఖేష్ అంబానీ, నవీన్‌మిట్ల్ వంటి ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, అంబాసిడర్లు, వ్యాపారవేత్తలు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు కేటాయించిన విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. సదస్సుకు సంబంధించి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ప్రతినిధులు బస చేసే హోటల్‌వద్ద సహాయ కేంద్రాలు ఏర్పాటు గావించాలని చెప్పారు. అతిదులు బస చేయు హోటల్స్ వద్ద , విమానాశ్రయం వద్ద, ఎయు గ్రౌండ్‌లోను వైద్య ఆరోగ్యశాఖ నుండి మెడికల్ టీంలు, ఆంబులెన్స్, మందులు అందుబాటులో పక్కాగా ఉంచుకోవాలనిఆదేశించారు. ఎంజిఎంలో సాంస్కృతికకార్యక్రమకాలను టూరిజం అధికారులు చూసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇని ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయాలన్నారు.అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ కమిషనర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు-2023కు నవీన్‌మిట్టల్, ముఖేష్ అంబానీ, తదితర ప్రముఖ వ్యాపార వేత్తలు, అంబాసిడర్లు,పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నట్టుచెప్పారు. అధికారులకు అప్పగించిన విధులను భాధ్యతతో నిర్వహించి సమ్మిట్‌ను



విజయవంతంచేయాలని తెలిపారు. సమ్మిట్‌కు వచ్చే పారిశ్రామిక వేత్తలను విమానాశ్రయంలో రిసీవ్‌చేసుకోవాలని, వారికి అవసరమైన వాహనాలు ఏర్పాట్లుగావించాలన్నారు. ఆంధ్రా యూనివర్శిటి ఇంజనీరింగ్ మైదానంలో ఏర్పాటుచేసిన గ్లోబల ఇన్‌వెస్టర్‌ససదస్సు ఏర్పాట్లను వెన్యూవైజ్‌గా వివరించారు. ప్రారంభోత్సవంలో లేజర్‌షో, మా తెలుగుతల్లికి మల్లెపూదండ పా ఉంటుందని వివరించారు. ఎంజిఎం గ్రౌండ్‌లో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్‌సదస్సు 2 రోజుల కార్యక్రమాలను ఆమె పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమ్మిట్‌కు వస్తున్న అతిధులకోసం రిసెప్షన్,రవాణా, వసతి సౌకర్యాలపై చర్చించి పలు సూచనలు చేశారు. సమ్మిట్‌కు వచ్చే ప్రముఖుల రాక, విమానాశ్రయంలో విమానాల రాకపోకలు అక్కడిఏర్పాట్ల గురించి ఎయిర్‌పోర్టుఅధికారులతో చరి ంచారు. ఎగ్జిబిషన్‌స్టాల్‌స ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మీడియా బ్రీఫింగ్‌హాల్,తదితర ఏర్పాట్లు గురించి వివరించారు. సమ్మిట్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అవసరమైన ఎంట్రీపాస్‌లను తీసుకోవాలన్నారు. సమ్మిట్‌లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికిఇక ఎ్రంటీపాస్‌లను అందించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సిహెచ్ రంగయ్య, పరిశ్రమల శాఖ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతగా ముందుకొచ్చిన దివీస్

**- సిఎస్ఆర్ నిధులతో విశాఖ సీపీ కార్యాలయం అంతస్తు నిర్మాణం - కృతజ్ఞతలు తెలియజేసిన సీపీ శ్రీకాంత్**



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా దివీస్ సంస్థ విశాఖ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం అంతస్తుకు సహకరించింది.

ఈ సందర్భంగా ఆదివారం నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ దివీస్ సంస్థ సిఎస్ఆర్ నిధుల సహకారంతో నూతనంగా నిర్మించిన నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం అంతస్తును దివీస్ సంస్థ ప్రాజెక్ట్స్ మధుసూదనరావు, జనరల్ మేనేజర్ (పిఏ) వైఎస్.కోటేశ్వరరావు, సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్ సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా దివీస్ సంస్థ ముందుకు వచ్చి నూతన కార్యాలయం నిర్మాణానికి సహకరించి పోలీస్ శాఖకు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి-2 కె.ఆనందరెడ్డి, డిసిపి (క్రైమ్స్) జి.నాగన్న ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో పాటు, దివీస్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.



# అధికారంలోకి రాగానే ఏటా జాబ్ క్యాలెండర్





అనకాపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర బిసి సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర అధ్యక్షతన జరిగిన 81వ వార్డు టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీశ్రేణులందరూ ప్రతి ఒక్క పట్టభద్రుల ఓటరు దగ్గరికి వెళ్ళి టిడిపి అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరాలని అన్నారు. రాష్ట్రంలోని యువత, ఉద్యోగులు నిరుద్యోగులంతా కూడా ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అవినీతి పాలనను అరికట్టాలంటే ఈ ఎన్నికలే కీలకం అన్నారు. ఉన్నత విద్యావంతులను చట్టసభలలోకి పంపినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో 81వ వార్డు టిడిపి నాయులు మారిశెట్టి శంకరరావు, దనాల విష్ణుచౌదరి, సూర్యప్రభా, పెంటకోట శివరాం, వేగి కృష్ణా, చదరం శివ అప్పారావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోనికి రావడం అవసరం

**- రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుంది : పేటలో బరిలో అనితమ్మే,,, : మాజీ మంత్రి యనమల**

(నక్కపల్లి/ఎస్.రాయవరం ప్రభాతవార్త)

ఈ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, ఇది ప్రజలు గమనించారని, ఈ సమయంలో టిడిపి అధికారంలో రావడానికి ప్రజలు స్వాగతిస్తున్నారని, టిడిపి అవసరమని గుర్తించారని మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు అన్నారు. ఆదివారం నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ సమావేశం టిడిపి మండలాధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అధ్యక్షతన ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు నందు జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ





సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర మాజీ శాసనసభ సభాపతి ఉమ్మడి రాష్ట్ర మాజీ రాష్ట్ర ఆర్థిక మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యురాలు, రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితలు ముందుగా పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ పరిస్థితులను సమీక్షించారు. ఈ సమావేశంలో కార్యకర్తలు ఉద్దేశించి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 2024లో అధికారంలోకి రావడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరమని, ఈ రాష్ట్రాన్ని 20 సంవత్సరాల వెనక్కి తీసుకొని వెళ్లిన జగన్మోహన్ రెడ్డి పరిపాలన అంతమొందించాలని, ఈ మిగతా 7లో

## మంత్రి అమర్‌నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పబ్లిక్‌వింగ్ అధ్యక్షులు సాయిబాబా



పాయకరావుపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

అనకాపల్లిజిల్లా వైఎస్ఆర్‌సిపి ప్రచారకమిటీ పబ్లిక్‌వింగ్ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైనదగ్గుపల్లి సాయిబాబా ఆదివారం ఐటిశాఖా మంత్రి గుడివాడఅమర్‌నాద్‌ను మర్యాదపూర్వకంగకలిసారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాద్ నూతనంగా జిల్లా ప్రచారకమిటీ పబ్లిక్‌వింగ్ అధ్యక్షులుగానియమితులైన దగ్గుపల్లిసాయిబాబాకు పుష్పగుచ్చం చేతికిచ్చి శాలువాతో సత్కరించారుమంత్రి అమర్‌నాద్‌కు సాయిబాబా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలిచైర్మన్ చిక్కాల రామారావు, లొడగల చంద్రరావు, పిరాది రాజు తదితరులు ఉన్నారు.

## జాతీయ కాంగ్రెస్ 85వ ప్లీనరీ సమావేశానికి హాజరైన పేట కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ తాళ్లూరి విజయకుమార్



పాయకరావుపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

చత్తీస్‌ఘడ్ రాజధాని నయారాజపూర్‌లో జరుగుతున్న 85వ జాతీయ ప్లీనరీ సమావేశాలకు పాయకరా వుపేట నియోజకవర్గం డెలిగేట్ తాళ్లూరి విజయకుమార్ హాజరయ్యారు. ఈ సమావేశంలోకాంగ్రెస్‌పార్టీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ఏవిధంగా ఉంటుందో చర్చించారు. బీజేపీ పాలనపెవిసుగెత్తి కాంగ్రెస్ పార్టీవైపు చూస్తున్నారని ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు 2024 ఎన్నికలోకాంగ్రెస్‌పార్టీ విజయంనకు కృషిచేయాలని ప్లీనరీ సమావేశాల్లో నాయకులు పిలుపు ఇచ్చినట్టు తాళ్లూరి విజయకుమార్ పేర్కొన్నారు. ఈ ప్లీనరీ సమావేశాలకు పిసిసి అధ్యక్షులు గిడు గురుద్రరాజు, రఘువీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్‌లు హాజరయ్యారు. సమావేశానికి హాజరైఆంధ్రప్రదేశ్ నాయకులతో కలిసి పాయకరావుపేటలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికోసం చర్చించనున్నట్టు తాళ్ళూరి విజయకుమార్ తెలిపారు.

## గ్రామసింహాల స్వైర విహారంతో ఆసుపత్రి పాలౌతున్న ప్రజలు





మాకవరపాలెం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

గ్రామసింహాలు(కుక్కలు) స్వైరవిహారంతో రోడ్డుమీద ప్రయాణించే వాహనదారులతో పాటు నివాసాల్లో అవాసం చేసే ప్రజలను సైతం భయబ్రాంతులై బిక్కు,బిక్కు మనే పరిస్థితి ఏర్పడింది. ఈమేరకు మండల కేంద్రం మాకవరపాలెంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల్లో సైతం కుక్కలు విపరీతంగా పెరిగిపోయి అవి చేస్తున్న వీరంగం అంతా ఇంతాకాదు.రోడ్లపై వాహనాలు నడిపై ప్రయాణికుల వెంటపడి మరీ గాయపరుస్తున్నాయి.కుక్కల బారిన పడి గాయపడిన వారు సంఖ్య ఘనీణంగా పెరుగుపోతుంది. ప్రధానంగా గ్రామ వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా ఏర ్పడి యదేచ్ఛగా తిరుగుతూ చిన్నారులను సైతం తరుచూ గాయస్తుంటే ప్రజలు తమ పిల్లలను కనీసం పాఠశాలలకు పంపే సమయంలో వారు పడే అవస్థలు వర్ణణాతీతం. ప్రధానంగా నర్సీపట్నం-తాళ్ళపాలెం ప్రధాన రహదారి మాకవరపాలెం మీదగా వాహనాలు రద్దీ విపరీతంగా ఉంటుంది. ద్విచక్రవాహనం నుంచి కార్లు,భారీ వాహనాలు సైతం ప్రయాణించే వారిని వెంబడించి మరీ గాయపరుస్తున్నాయి.దీంతో కుక్కకాటు బారునపడిన సంఖ్య స్థానిక ప్రాథమిక అరోగ్యకేంద్రంలో విపరీతంగా పెరుగుతుంది.మండలంలో కుక్కలు బెడద ఎక్కువగా ఉందని ప్రజలు గొంగోలు పెడుతున్నా పటించుకునే నాథుడే కనిపించలేదని ప్రజలు వాపోతున్నారు.పిల్లలను పాఠశాలలకు వెళ్లే సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పంపవలసి వస్తుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. మండల కేం ద్రం మాకవరపాలెంతోటు కొండలఅగ్రహారం తామరం రాచపల్లి జెంక్షన్ బూరుగుపాలెం లచ్చన్నపాలెం జి.కోడూరు వంటి పలు గ్రామాల్లో ప్రధాన రహదారితో పాటు కూడలిల్లో మాంసం దుఖాణాలు యదేచ్ఛగా పెరిపోయాయి. దుఖాణాలు వద్ద వ్యర్థ పధార్థాలు విచ్చలవిడిగా పక్కనే పడవేయడంతో కుక్కలు వాటికోసం పరిగెడుతూ అటుగా వచ్చి,పోయేవారిని గాయపస్తున్నాయి. కుక్కల ధైర్య హారంతో మూగజీవలకు సైతం రక్షణలేకుండా పోయింది. ఈమేరకు శుక్రవారం మండలంలోని జి.కోడూరులో కుక్కలు గుంపుగా ఒక్కసారిగా దాడిచేసి అవుదూడను తీవ్రంగా గాయపరడంతో అమూగజీవి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంది. లచ్చన్నపాలెంలో మాంసం దుకాణం దగ్గర ఉన్న కుక్కల కారణంగానే జరిగిన వివాదంలో దుఖాణం యజమాని కత్తెతో దాడిచేయడం ఈక్రమంలో ఇద్దరు తీవ్రగాయాలు పాలవడం జరిగింది. కుక్కలు విపరీతంగా పెరుగుపోవడంతోనే ఇటువంటి ప్రమాధాలు సంభవిస్తుంటే అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తుంది. కుక్కలు వలన ఇటువంటి ఘోరాలు జరుగుతుంటే అధికారులు స్పంధించక పోవడం పట్ల ప్రజల్లో సర్వత్రా తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. కుక్కల వలన జరిగే నష్టాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు వాటి నివారణకు సత్వర చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## పాయకరావుపేటలో విచ్చలవిడిగా డ్రగ్స్‌గంజాయి అమ్మకాలు

**- నాలుగైదు ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు**

**- డ్రగ్స్‌గంజాయి ముఠాలను పట్టుకోవడంలో పోలీసులు విఫలం**

పాయకరావుపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



పాయకరావుపేటలో విచ్చలవిడిగా గంజాయి డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా యువత గంజాయి డ్రగ్స్ తాగడం వైపుగా మొగ్గచూపిస్తున్నారు. ముగ్గురు నుంచి ఐదుగురు వ్యక్తులఈ డ్రగ్సు అమ్మకాలకు పాల్పడుతున్నట్టు తెలిసింది. ముఖ్యంగా పట్టణశివారు ప్రాంతాలైన ముఠా, భూమి ఆనకట్ట, ముగ్గకొండ దగ్గర రైల్వేట్రాక్ మామిడితోటల్లో రెండు మూడు బ్యాగుల్లోగంజాయి డ్రగ్సు తెచ్చుకుని అమ్ముతున్నట్లు తెలిసింది. ముఖ్యంగా మధ్యతరగతి యువత మత్తులఊగుతూ తేలుతూ వాళ్ళు ఏంచేస్తున్నారో తెలియని స్థితిలో వ్యవహరిస్తున్నారు. గంజాంప్యాకెట్ ధర రూ50 వరకూ అలాగే డ్రగ్సు మాదిరిగా మత్తునిచ్చే మూడు రంగుల్లో టాబ్లెట్లుమాదిరిగా ఉండే వాటిని ఒక్కొక్క టాబ్లెట్ రూ50 చొప్పున అమ్ముతున్నట్లు తెలిసింది. వీటినిసవించిన వారికి 3నుంచి 5గంటల వరకూ మత్తులో తేలాడుతున్నారని తెలిసింది. అదేవిధంగాడ్రగ్సు లో భాగంగా డ్రగ్సు కు సంభందించిన ఒ ఇంజక్షన్ చేతినరానికి చేస్తున్నారు. ఈ ఇంజక్షన్ ధరరూ 150 నుండి 170 వరకూ అమ్ముతున్నట్లు తెలిసింది. ఈ ఇంజక్షన్ చేయించుకున్నవారికిఊహించనంత శక్తిసామర్థ్యాలు వస్తున్నాయి. సుమారు 4నుంచి ఆరు రోజులు వరకూ వీరిశరీరంలో మత్తు ఉండి విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారు. ఈ మత్తుకు అలవాటుపడిన యువత డబ్బులు కోసం దొంగతనాలకు సైతం పాల్పడుతున్నట్లు తెలిసింది. ఇళ్ళనిర్మాణం జరిగేచోటుకు వెళ్ళిఅక్కడ చిన్న సామగ్రి దొంగిలించుకుని అమ్మివేస్తున్నట్లు తెలిసింది. ఇటీవల కొన్ని నెలల క్రితం పాయకరావుపేటలో ఒకవ్యక్తి హత్యకు గురయ్యాడు. హత్యకు గురైన వ్యకిగంజాయి అమ్మకందారులతో సంభందం ఉన్నట్లు తెలిసింది. వీరి మధ్య ఏర్పడిన విభేదాకారణంగా గంజాయి అమ్మకందారులే ఆవ్యక్తిని హతమార్చినట్లు భోగట్టా. పోలీసుల అంచనాలకదొరకకుండా వీరు ఎప్పటికప్పుడు స్థలాలు మార్చుకుంటూ విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారు.గంజాయి ఎక్కడ అమ్ముతున్నారనే విషయం డ్రగ్‌త్రాగే వ్యక్తులు అమ్మేవారికి ఫోన్‌చేస్తే వారఎక్కడున్నారో చెపుతున్నారు. దాన్నిబట్టి ఈమత్తుకు అలవాటుపడ్డ వ్యక్తులు వారు ఉన్న ప్రాంతాలకవెళ్ళి వీటిని కొనుగోలు చేస్తున్నారు. పోలీసుల రాకపోకలను ఎప్పటికప్పుడు పసిగడుతూతదనుగుణంగా ప్రాంతాలు మార్చి ఒపధకం ప్రకారం వ్యాపారం సాగిస్తున్నారు. పాయకరావుపేట, తుని రెండుప్రాంతాలలో అటు ఇటు అవకాశాన్ని బట్టి జంప్ అవుతూ వ్యాపారాలు చేస్తున్నారు. ఈగంజాయి డ్రగ్సు వ్యాపారం చేసేవారి దగ్గర కత్తులు బ్లేడ్లుఉంటాయని వీరిని బెదిరించే ప్రయత్నం ఎవరైనా చేస్తే వారిపై డ్రగ్సు వ్యాపారం దగ్గర ఉన్నమారణాయుదాలతో దాడికి పాల్పడతారని తెలిసింది. అందువల్లే విచ్చలవిడిగా జరుగుతునఈఅమ్మకాలను తెలియచెప్పేందుకు ఎవరూ ముందుకురావడంలేనట్లు సమాచారం. ఎక్కడపోలీసులకు అందిస్తే డ్రగ్సు వ్యాపారులు తమపై ఏతరహాలో దాడులకు పాల్పడతారోనభయపడే వ్యక్తులు లేకపోలేదు. ఊరికి దూరంగా ఈవ్యాపారం జరుగుతున్న కొంతమంది వ్యక్తులకఈవ్యాపారం జరుగుతున్న విషయం తెలిసినప్పటికీ ఏమీచేయకుండా మౌనంగా ఉండిపోతున్నారుగం జాయిడ్రగ్సు సేవించి ఇంటికి వస్తున్న యువతను చూసి తల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు. ఈడ్రగ్సు త్రాగిన వ్యక్తులు వీదుల్లో రోడ్లమీద చిందులువేస్తూ ఏఒక్కరిమాట వినపరిస్థితులలో ఉండటంలేదు. దీంతో యువత తల్లిదండ్రులు తీవ్రఆందోళనలకు గురవుతున్నారుఈడ్రగ్సు విచ్చలవిడిగా అలవాటైన యువత ఈడ్రగ్సు లేకపోతే ఒకరోజైనా ఉండలేకపోతున్నారుఈవిధంగా విచ్చలవిడిగా డ్రగ్సు సేవిస్తే కొద్దిరోజులకు శరీరం అంతా పాడై చివరకు మరణతప్పదు. దయఉంచి యువతప్రాణాలకు ప్రమాదకరమైన డ్రగ్సు గంజాయిజోలికి వెళ్ళకుండా ఉంటే మంచిది. విచ్చలవిడిగా జరుగుతున్న ఈడ్రగ్సు అమ్మకాలను ఎక్సైజ్ సివిల్ పోలీసులుప్రత్యేకనిఘాపెట్టి అరికట్టాలని కోరుతున్నారు. కాగా ఈపోలీస్ ఎక్సైజ్ శాఖలో కొంతమందిడ్రగ్సు అమ్మకందారులతో కుమ్మక్కై మామూళ్ళు వసూలుచేస్తున్నారని అందువల్లే పోలీసులు సమాచారం ఎప్పటికప్పుడు ఈ డ్రగ్సు వ్యాపారులకు తెలుస్తుందని సమాచారం. డ్రగ్సు గంజాయి అమ్మకాలపై ఎక్సైజ్ ఎస్ఐ రామేశ్వర్‌ను వివరణకోరగా వీటిఅమ్మకాలు జరుగుతున్నటుతమకు సమాచారం వస్తుందని తీరా ఆయాప్రాంతాలకు వెళ్ళేసరికి ముందుగా పసిగట్టి తప్పించుకుంటున్నారని ఆయాప్రాంతాలకు వెళ్ళి అనుమానం ఉన్న వ్యక్తులను రెండుమూడుసార్లు తనిఖీచేసినప్పటికీ వారి దగ్గర ఎలాంటి డ్రగ్సు గంజాయి దొరకడం లేదని అన్నారు. పభుత్వఆదేశాల మేరకు ఇటీవల పోలీసులు ఎక్సైజ్ డిపార్ట్మెంటు కలిసి విద్యార్థులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి డ్రగ్సు గంజాయిలకు దూరంగా ఉండాలని వీటిని సేవించడంవలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరిస్తున్నారు. అయినప్పటికీ కొంతమందిలో మార్పురావడం లేదు. కొంతమంది ఈ డ్రగ్సు గంజాయి అమ్మకాలు ఎక్కడ జరుగుతున్నాయో అటువైపుగుదారులు వెతుక్కుంటున్నారు.

## రాజధానిపై స్పష్టత లేకుండా ప్రతిపక్ష పార్టీ నేతల అక్రమ అరెస్టు చేయడమే వైసిపి ప్రభుత్వ అభివృద్ధి

**టిడిపి అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు వంతల రాజేశ్వరి**

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిపై నేటికీ స్పష్టత లేకుండా అరాచక పాలన సాగిస్తూ ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష టిడిపి పార్టీ నేతలను అక్రమ అరెస్టులు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసామని వైసిపి ప్రభుత్వ ఎమ్మెల్యేలు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు, రంపచోడవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఆరోపించారు. ఆదివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ నాలుగు సంవత్సరాల అభివృద్ధిలో పథకాలను అందిస్తామని చెబుతూనే ట్రాక్టరు, భూమి, విద్యుత్ వాడకం ఏదో సాకుతో రేషన్ కార్డులు, పింఛన్లను తొలగించారన్నారు. నిరుపేదలకు పథకాలు అందకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న ఇదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమరావతిని రాజధానిగా అంగీకరించారన్నారు. నేడు రాష్ట్రాన్ని మూడు ముక్కల రాజధానిగా చేస్తున్నారని వెల్లడించారు. రాజధాని కూడా లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో నియమించిన వలంటీర్లు ప్రభుత్వ తీరుకు నేడు భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు. ఇప్పుడు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు అంటూ కొత్తగా ఏర్పాటు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతోందని పెద్దిరాజు ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని, టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పెద్దిరాజు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు వంతల రాజేశ్వరి, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, జెట్టి మధు, రంపచోడవరం మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, మరిచర్ల గోపి, మరిచర్ల శ్రీను, సుంకర ప్రసాద్, కిలాడి రాంబాబు పాల్గొన్నారు.

## జెడ్డంగి కంటి వైద్యశిబిరంలో 150 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం కాకినాడ అంజు కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ సహాకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని మండల వైసిపి కన్వీనర్, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ ప్రారంబించారు. 154 మంది కంటి సమస్య రోగులకు వైద్యపరీక్షలు చేయగా వారిలో 52 మందికి కంటి ఆపురేషన్లు అవసరంగా గుర్తించామని డా.విమీ అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వైద్యశిబిరాన్ని ఉచితంగా నిర్వహించిన కంటి ఆసుపత్రి వైద్యులు ,సిబ్బందిని మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, లారీ యూనియన్ అధ్యక్షులు శింగిరెడ్డి రవిలు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, అల్లూరి లారీ యూనియన్ అధ్యక్షులు శింగిరెడ్డి రవి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వైసిపి శ్రేణులు వీరమళ్ళ సత్యనారాయణ, మార్నీడి భద్రం, ఆసుపత్రి పిఆర్వో సూర్యనారాయణ, డా.విమీ, డా.శర్మిన్, కంటి వైద్యనిపుణులు ఆయుష్ ఆచార్య, సుల్తాన్, రాజ్‌కుమార్, మృణాళిని, సిబ్బంది కన్నా శ్రీనివాసరావు, నాగేంద్ర, చక్రధర్, సాంబ, రబ్బని పాల్గొన్నారు..

## ప్రభుత్వ ఆసుపత్రిలో శుభ్రత చేసే నాధుడే లేరు

**బెర్త్ వెయిటింగ్ హాలు నిధులు సద్వినియోగం అయ్యేనా..**

**చెక్క మందు..పాలు పట్టడంలో లోపంతో శిశు మరణాలు**

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం శుభ్రం చేయడానికి కంటిని జెంట్ వర్కరు లేరు. గోడలు నిండా బూజులు, ఆవరణలో పిచ్చిమొక్కలు ఉంటున్నాయి. ప్రజాప్రతినిధులు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కంటినిజెంట్ వర్కరుని నియమించడం లేదు. జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో 37 గ్రామాలకు చెందిన 15,978 మంది జనాభా, పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, అంగన్వడీ కేంద్రాల్లోని వారి వైద్యసేవలను అందించాలి. ప్రతీ నెలా 10 ప్రసవాలు జరుగుతాయి. బెర్త్‌వెయింటింగ్ హాలు ప్రత్యేకంగా లేదు. పిహెచ్‌సి ఆవరణలో ఉన్న చేతిపంపుకు మోటార్ ఏర్పాటు చేయడంతో ఇంకో చేతిపంపు అవసరం ఉంది. ప్రసవానికి వచ్చినవారి నిత్యఅవసరాలకు, దుస్తులు శుభ్రతకు చేతిపంపు అత్యవసరం. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితంగా జరిగేందుకు ప్రభుత్వం జె.యస్.వై., ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకంలో ఒకొక్కరికి రూ.6వేలు సహాయాన్ని లబ్ధిదారుని బ్యాంక్ ఖాతాలో వేయడం జరుగుతుంది. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనంతో తల్లిబిడ్డను ఇంటికి చేర్చుతున్నారు. కాని రాజవొమ్మంగి మండలంలో గల మూడు పిహెచ్‌సిల్లో ప్రసవానికి 10 రోజులు ముందు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు, వారి సహాయకులు కలిపి టిపిన్, రెండు పూటలా బోజనాలు అందించే కార్యక్రమాన్ని సంబందిత స్టాప్‌నర్స్ పర్యవేక్షణలో సాగాలి. ఐటిడిఏ వారి సహాకారం సంబందిత కాంట్రాక్టరు ఖాతాలో సొమ్ములు వేస్తున్నారు. అసలు ప్రసవానికి గత రెండు సంవత్సరాలుగా ఎంత మందికి సేవలను అందించారనే విషయంపై తనిఖీలు చేయాలని పలువురు కోరుతున్నారు. సుఖ ప్రసవం అయిన తరువాత వైద్య, ఐసిడియస్ శాఖల ఉద్యోగులు సంయుక్తంగా గృహ సందర్శన చేస్తున్నారు. చెక్క మందులు వాడటం, తల్లి పాలు పట్టడంలో లోపంతో శిశు మరణాలు జరుగుతున్నట్లు వెల్లడి అవుతుంది. ఈ సమస్య నివారణపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. మాతా, శిశు మరణాలు నివారణకు గర్భిణీ పరీక్షల వైద్యనిపుణులు, చంటి పిల్లలు వైద్యులు వారానికి ఒకసారి శిబిరం ద్వారా పరీక్షలు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

## అనారోగ్యంతో సచివాలయ కార్యదర్శి మృతి

**చేతికందొచ్చిన కొడుకు మృతితో తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు**

కొయ్యూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త




మండలంలోని చిట్టింపాడుగ్రామానికి చెందినటు వంటి ప్రస్తుతం అనకాపల్లిజిల్లా, గొలుగొండ మండలం, సిహెచ్ నాగాపురం గ్రామసచివాలయకార్యదర్శిగా పనిచేస్తున్న దవలలోవరాజు అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లారుజామున మృతిచెందారు. గతవారంరోజులుగా పచ్చకామెర్లతో బాధపడుతున్న లోవరాజు నర్సీపట్నంలో చికిత్స పొందడంతో కొంతనయమవడంతో మరలా విధులకు హాజరైనట్టు సహోద్యోగులు చెబుతున్నారు. మరలా వ్యాధితీవ్రత పెరగడంతో కుటుంబీకులు విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించి, చికిత్స చేయిస్తున్నప్పటికీ ఫలితంలేక ఆదివారం తెల్లారుజామున మృతిచెందినట్టు తెలుస్తోంది. అవివాహితుడైన లోవరాజు ప్రయోజకుడై చేతికందివచ్చిన సమయంలో ఇలా అర్థాంతరం తనువుచాలించడంపై తల్లిదండ్రులు, ఇతర కుటుంబీకులు తల్లడిల్లుతున్నారు. కార్యదర్శి దవలలోవరాజు మృతిపట్ల సచివాలయ ఉద్యోగులు సంతాపం వ్యక్తంచేస్తున్నారు.

## తలదాచుకునేందుకు తాత్కాలికంగా రేకులషెడ్ నిర్మిస్తా

**తాటిమానుపాలెం అగ్నిబాధితులను పరామర్శించిన 'నేనుసైతం' శివప్రసాద్**

కొయ్యూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



అగ్నిప్రమాదంలో సర్వంకోల్పోయి కట్టుబట్టలతో నిరాశ్రయులుగా వీధినపడ్డ బాధితులు తాత్కాలికంగా తలదాచుకునేందుకు రెండురోజులవ్యవధిలో రూ.1లక్ష వ్యయంతో రేకులషెడ్ నిర్మించి ఇస్తానని అరకు ఎంపి గొడ్డేటి మాధవి భర్త, నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన మండలంలోని అంతాడపం చాయితీ, తాటిమానుపాలెం అగ్నిబాధితులను పరామర్శించారు. ప్రమాదం జరగడానికిగల కారణాలను అడిగితెలుసుకున్నారు. కష్టకాలంలోనే అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని బాధితులను ఓదార్చారు. కార్యక్రమంలో అంతాడసర్పంచ్ సుర్లచంద్రరావు, విఆర్పీ దేవుడురాజు, పలువురు బాధితులు పాల్గొన్నారు.



జీవీఎంసీ 69వ వార్డు వెంకటేశ్వరకాలనీ వాసులు ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమావేశానికి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వార్డు వైసీపీ ఇంచార్జి బోగాది సన్యాసిరావు పాల్గొన్నారు. (గాజువాక, ప్రభాతవార్త)

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

గాజువాక, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీవీఎంసీ 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాధం కోరారు. ఆదివారం జీవీ ఎంసీ 87వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఎంతో మం దికి విద్య బోధనలు చేసి మంచి మాస్టర్‌గా పేరు తెచ్చుకున్న వేపాడ చిరంజీవిరావుని గెలిపించాల్సి న బాధ్యత ఎంతయిన ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తీరుకి చదువుకున్న గ్రాడ్యుయేట్లు ఓటుతో మార్పు తీసుకొని రావాలని సూచించారు. విశా ఖపట్నం అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షులు రాజన్‌రాజు, విజయరామరాజు, దుగ్గపు రాజేంద్ర, వర్రె రాంబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థికి మద్దతు ప్రకటించిన శిష్టకర్ణాలు



గాజువాక, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

గాజువాక ఎస్‌బీటీ హోటల్‌లో ఆదివారం శిష్టకర్ణాల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ముఖ్య అతిధిగా రాష్ట్ర శిష్టకర్ణ బీసీ సాధికార కన్వీనర్ అక్కుమహంతి రాజా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం తరుపున పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరోక అతిధి గాజువాక తెలుగు యువత అధ్యక్షులు బలగ బాలునాయుడు మాట్లాడుతూ యువత మేలుకో రాష్ట్రన్ని కాపాడే బాధ్యత మీ మీద ఉన్నది అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, ప్రతాపరావు, శ్రీనివాసరావు, డబ్బీరు హరి, ఎన్.వెంకటేశ్వరరావు, డి.శ్రీకాంత్, పి.ఫణింద్ర, ఎం.సుబ్రమణ్యం, బి.కూర్మారావు పాల్గొన్నారు.

## గాజువాక హౌస్ కమిటీ సమస్యకు పరిష్కారం చూపిన సీఎంకు కృతజ్ఞతలు

గాజువాక, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



గత 3దశాబ్దాలుగా గాజువాక ప్రజలు ఇబ్బంది పడుతున్న హౌస్ కమిటీ సమస్య ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చొరవతో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిష్కారం చేసిన సంద ర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాగిరెడ్డి చేతుల మీదుగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మాటి మాటలో చెప్పే ప్రభుత్వం కాదని చేసేదే చెబుతామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, పల్లా పెంటారావు, అచ్చియ్యనాయుడు, రాజేష్, వెంకటేష్, సాహీద్, బీమారాజు, అన్నపూర్ణ, లక్ష్మి, సూర్య, రవి, కుమార్, పల్లా శ్రీనివాస్, వార్డు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ వంశీరెడ్డి

గాజువాక, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



జీవీఎంసీ 74వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆ వార్డు కార్పొరేట్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యతలో లోపం లేకుండా చూడాలని అలాగే జాప్యం అస్సలు జరగకూడదని అన్నారు. వార్డులో ప్రజలకి ఇచ్చిన మాట ప్రకారం వార్డులో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా వార్డులో ఏదైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని కూడా సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నేడు ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎ కార్యవర్గ సమావేశం

జగదాంబ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట జర్నలిస్టుల అసోసియే షన్లు సంయుక్తంగా ఈనెల 27న ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని ఎపి ఎన్జీ ఒ హోంలో కార్యవర్గ సవ సావేశంను నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా సభ్యత్వనమోదు, రెన్యువల్, ఉగాది సంబరాలు నిర్వహణ, అసెంబ్లీ నియోజకవర ఆగల కమిటీలు ఏరాపట్లపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుంది.రెండు యూనియన్ల ఆఫీస్ బేరెర్‌లు, కార్యవర్గ సభ్యులు ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## జిల్లా కలెక్టర్ చొరవతో నేడు చింతూరులో రక్తదాన శిబిరం


**రక్తదానం చేయడం-ప్రాణ దానమే**

చింతూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పాడేరు జిల్లా కలెక్టర్ చొరవతో నేడు చింతూరు డిగ్రీ కళాశాలలో రక్తదాన శిభిరం ఏర్పాటు కానుంది.స్వయంగా ఈ క్యాంప్‌ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించనున్నారు.చింతూరు ఐటిడిఎ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు భద్రాచలం తరలించే ఎందరో నిత్యం రక్తం అవసరమై నాలుగు మండలాల్లో వాట్సప్ గ్రూపుల్లో రిక్వెస్ట్‌లు పెడుతున్నారు.ఇక్కడ నిత్యం ప్రమాదాలు జరగటం,ఎనిమియా కేసులు ఎక్కువగా ఉండటం,గర్భిణి స్త్రీలు కాన్పు సమయంలో రక్త అవసరం కావటం వంటి ఘటనలు పరిపాటి.దాంతో చింతూరు సిహెచ్‌సిలో ఉన్న బ్లడ్ స్టోరేజ్ యూనిట్‌ను బ్లడ్ బ్యాంక్‌గా మార్చటానికి సైతం సన్నాహాలు జరుగుతున్నాయి.ఏ క్షణాన ఎవరికి రక్తం అవసరమొచ్చినా దాతల కోసం ఎదురుచూడాల్సి న పరిస్థితి.సంపూర్ణ ఆరోగ్య వంతులు రక్తదానం చేయటం వల్ల వారికి ఫ్రెష్ బడ్ల్ ఉత్పత్తికావటమేగాక ,ఆ వ్యక్తి దానం చేసిన రక్తంతో అత్యవసర పరిస్థితుల్లో ముగ్గరి ప్రాణాలు కాపాడవచ్చు.సో రక్తదానం చేయటానికి అవకాశం రావటం కూడా మన అదృష్టంగా భావించి, సోమవారం చింతూరు డిగ్రీ కళాశాలలో ఇండియన్‌రెడ్ క్రాస్ సొసైటి జిల్లా బ్లడ్ బ్యాంకుశాఖ నిర్వహించే ఈ శిభిరాన్ని తన మన తారతమ్య భేదం లేకుండా కార్యక్రమాన్ని విజయవతం చేయాలని జిల్లా కలెక్టర్,ఐటిడిఎ పివో సూరజ్‌గనోరియా ,డిప్యూటి డియంఅండ్‌హెచ్ఒ డా॥పుల్లయ్య,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం కోరారు.ఇక్కడ సేకరించే రక్తాన్ని చింతూరు,రంపచోడవరం ఐటిడిఎ పరిధిలోని తలసేమియాతో భాధపడుతున్న చిన్నారులకు సైతం ఉపయోగించనున్నారు.సో మానవతా వాదులు తక్షణం స్పందించి ఈ బృహత్ కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరుతూ ప్రభాతవార్త చింతూరు నుంచి ఈ కథనం.

## పేకాట శిబిరంపై పోలీసు దాడి-తొమ్మిది మంది అరెస్టు

కొయ్యూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మండలంలోని డౌనూరుగ్రామశివారులో గుట్టుచప్పుడుకాకుండా సాగుతున్న పేకాటశిబిరంపై పోలీసులు దాడిచేసి తొమ్మిదిమంది పేకాటరాయుళ్లను అరెస్టుచేసి, వారివద్దనున్న రూ.14,500ల నగదు సీజ్‌చేశారు. ఈ ప్రాంతంలో పేకాటాడుతున్నారన్న ముందస్తు సమాచారం అందుకున్న కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, ఆర్ఎస్ఐ చాణక్య, ఇతర పోలీసు సిబ్బంది దాడి నిర్వహించగా తొమ్మిది మంది పేకాటరాయుళ్ల పట్టుబడ్డట్టు పోలీసులు ఒకప్రకటనలో వివరించారు. నిందితులపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు వివరించారు.

# సింహాద్రి ఎన్టీపిసి ఉద్యోగులను అలరించిన ఆనందమేళా

పరవాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



చల్లని సాయింత్రం నిత్యం వివిధ పనుల్లో బిజిబిజిగా గడిపే ఎన్టీపిసి సింహాద్రి ఉద్యోగులను ఆనందమేళా అలరించింది. ఆదివారం రాత్రి సింహాద్రి ఎన్టీపిసి దీపికాలేడిస్ క్లబ్ ఆద్వర్యంలో సాధనా క్రీడా మైధాన్‌లో ఏర్పాటు చేసిన థీమ్ భారతదేశ వారసత్వం, సంస్కృతితో నిర్వహిస్తున్న మేళాను ఎన్టీపిసి సిజియం సంజయ్ కుమార్ సిన్హా ప్రారంభించారు. ఈ సందర్బంగా సిజియం సిన్హా కార్యక్రమంకు హాజరైన సంస్థ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ సింహాద్రి ఎన్టీపిసి వ్యాపార పరంగానే కుండా సంస్థ సియస్ఆర్ నిధులతో సమీప ప్రాంతాల్లోను, వెనుకబడిన ప్రాంతాల్లోను అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులను అలరించడానికే ఈ ఆనంద మేళా కార్యక్రమంను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మేళాలో భారతదేశంలో విభిన్న ప్రాంతాల్లో వంటకాలు, సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహణతోను సంగీత విభావరి, నృత్యనాట్యాల సంబరాలతో ఎన్టీపిసి సాధనా క్రీడా మైధాన్ సందడిగా మారింది. ఆనంద మేళాను ఎన్టీపిసి సింహాద్రిలో ఉద్యోగ రీత్యా విభిన్న సంస్కృతి వారసత్వ విధానాన్ని ప్రోత్స హించడానికి రక్షించడానికి ఉపయోగకరంగా ఉంటుందని అహుతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసి సింహాద్రి బాలికా సాధికారత కోసం కార్యక్రమాలు

## : సిజీఎం సిన్హా



పరవాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

సింహాద్రి ఎన్టీపిసి బాలికా సాధికారత కోసం సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేస్తున్నదని ఎన్టీపిసి సిసిఎం సంజయ్‌కుమార్ సిన్హా అన్నారు. ఆదివారం ఎన్టీనిసిలో జరిగిన ఒక కార్యక్రమంలో బలికా సాధకారిత కార్యక్రమంలో భాగంగా పది మంది విద్యార్థునులకు సైకిల్సు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సిజియం సిన్హా మాట్లాడుతూ తమ సంస్థ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువులో ప్రథమ స్థానంలో నిలుస్తున్న విద్యార్థునుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్టీపిసి అధికారులు, దీపికాలేడిస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ ప్రెస్‌క్లబ్ ఎన్నిక ఏకగ్రీవం

పరవాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మండల ప్రెస్‌క్లబ్ ఎన్నిక ఏకగ్రీవంగా కార్యవర్గంను ఏంపిక చేశారు. ఆదివారం పైడిమాంబ అమ్మవారి ఆలయంలో ఏపియుడబ్ల్యుజెకు అనుభందంగా ఉన్న పరవాడ ప్రస్ క్లబ్ సభ్యులు సమావేశమై నూతన కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. అద్యక్షునిగా పి సన్యాసిరావు( జ్యోతి), ప్రధాన కార్యదర్శిగా రవికుమార్(వార్త), గౌరవ అద్యక్షునిగా చిరికి లోకేష్ (సూర్య)తో పాటు ఉపాద్యక్షులు, కోశాధికారి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటిని మీడియా ప్రతినిధులు శివాజి, నాని, చందు, రమేష్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రస్‌క్లబ్ సభ్యులు పివి రమణ, గోపినాథ్, అనీల్‌కుమార్, శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం కృషి

## పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్



పరవాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎన్నికలో వైసిపి తరుపున పోటీలో ఉన్న సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం అందరు కష్టపడి పనిచేయాలని పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అన్నారు. ఆదివారం మండలంలోగల దళాయిపాలెం ఎమ్మెల్యే అదీప్ క్యాంపు కార్యాలయంలో మండలంలో వైసిపి నాయకులు, ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మాట్లాడుతు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్ మంచి వ్యక్తి అని అయనను పెద్దల సభకు పంపడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదపడతారని అన్నారు. సీతంరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్‌కు బహుమతిగా ఆందజేద్దామని అన్నారు. నేటి నుండే మండలంలో నాయకులు ప్రతి గ్రామానికి వెళ్లి గ్రాడ్యుయేట్స్ ఓటు వైసిపి అభ్యర్థి సీతంరాజుకే వేసే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, జెడ్‌పిటిసి పియస్‌రాజు, పలువురు నాయకులు, మండల కమిటి సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో దోషులకు సహకరిస్తున్న వైసిపి ప్రభుత్వం

## అనకాపల్లి టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీష్

జగదాంబ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



వివేకా హత్య జరిగిన రోజున ఓ పేపర్‌కి ఎడిటర్‌గా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి నారాసుర రక్తచరిత్ర అని పేపర్‌లో వండి వార్చిన వార్త నేడు అబద్దమని సిబిఐ విచారణలో సిబిఐ కోర్టులో దాఖలు చేసిన సునీల్‌యాదవ్ బెయిల్ పిటిషన్‌పై సిబిఐ అధికారులు దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో స్పష్టమైన సమాచారం రావడంతో సజ్జల రామకృష్ణారెడ్డి భుజాలు తడుముకుంటున్నారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు సజ్జల ప్రకటనపై విరుచుకుపడ్డారు. వివేకానంద రెడ్డి హత్యలో సిబిఐ అధికారులు గూగుల్ టేకౌట్ ఆధారంగా దోషులను కనిపెట్టే టెక్నాలజీని సిబిఐ వాడుకుని కేసును ఒక కొలిక్కి తీసుకొస్తున్న సమయంలో వైసిపి సలహాదారుడు సజ్జల శాఖ మంత్రి చంద్రబాబునాయుడు బిటెక్ రవి ఫోన్లు పరిశీలించాలని కొత్త కథనం అల్లుతున్నారని అలాగే చంద్రబాబునాయుడు సిబిఐని మేనేజ్ చేస్తున్నారని జగన్‌రెడ్డిని దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని సజ్జల అమాయకంగా మాట్లాడడం అవినాష్‌రెడ్డి అమాయకుడని నిజమని దోషులను కనిపెట్టాలని సజ్జల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించిన రీతిలో ఉన్నాయని నాగజగదీష్ మండిపడ్డారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వివేక హత్యపై రాష్ట్ర ప్రజలంతా వాస్తవాలు తెల్సుకున్నారని ఇంకా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని వైసిపి ప్రభుత్వం అధికారాన్ని అడ్డంపెట్టుకుని వివేకా హత్య కేసును ముందుకు సాగకుండా అడ్డంకులు సృష్టిస్తూ సిబిఐ అధికారులను బెదిరింపులకు పాల్పడ్డారని అక్రమ కేసులు బనాయించి, ఇటువంటి తరుణంలో సుప్రీంకోర్టులో సునీత రెడ్డి, నా తండ్రి హత్యకేసు విషయంలో ఆంధ్రాలో న్యాయం జరగదని కర్ణాటక, తెలంగాణ, హైకోర్టుకు బదిలీ చేయాలని విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తెలంగాణ సిబిఐ కోర్టుకు బదిలీ చేసిన తర్వాత కేసు ముందుకు సాగుతుందని దోషులను తేల్చే విషయంలో సిబిఐ దూకుడు పెంచిందని ఇటువంటి తరుణంలో సజ్జల రామకృష్ణారెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని నాగజగదీష్ వ్యాఖ్యానించారు. సిబిఐ కోర్టులో సునీల్‌యాదవ్ బెయిల్ పిటిషన్‌పై సిబిఐ దాఖలు చేసిన అఫిడవిట్‌ను అన్ని రాజకీయ పార్టీలు, పత్రికలు, మీడియా సంస్థలు, ఘోషించనప్పటికి ఓ దినపత్రికలో గాని ఓ మీడియాలో గాని ఒక్క వాక్యము కూడా రాలేదని దీనికి సజ్జల ఏం సమాధానం చేప్తారో చెప్పాలని నాగజగదీష్ డిమాండ్ చేశారు. చట్టం మనచుట్టం కాదని ఎప్పటికైనా హత్యచేసిన వారికి, చేయించిన వారికి, శిక్ష పడక తప్పదని చట్టం ముందు అందరి సమానమేనని దీనికి సజ్జల రామకృష్ణారెడ్డి కొత్త భాష్యం చెబుతున్నారని నాగజగదీష్ అన్నారు. జగన్‌రెడ్డికి సొంత చిన్నాన్న హత్య విషయంలో వైసిపి ప్రభుత్వం సహకరించకపోగా ఇంకా తెలుగుదేశం పార్టీపై చంద్రబాబు నాయుడుపై కేసును డ్రైవర్ట్ చేయడానికి నానా తంటాలు పడుతున్నారని, ఇప్పటికే వైసిపి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరుగుతుందని, ఈ దశలో సిబిఐ విచారణ అనేక కోణాల్లో వాస్తవాలు బయటకు వస్తున్నాయని తటుటకోలేక తెలుగుదేశం పార్టీశ్రేణులపై దాడులు చేస్తూ లోకేష్ పాదయాత్రలో ఆటంకాలు సృష్టించి వివేకా హత్యకేసును డైవర్ట్ చేసి ప్రయత్నం వైసిపి మంత్రులు బూతులు నాని పిచ్చి పేలాపనులు పేలుతున్నారని నిజాలు బయటకు రావడంతో జీర్ణించుకోలేకపోతున్నారని నాగజగదీష్ మండిపడ్డారు. ఒంటరి పోరాటం చేస్తున్న సునీత రెడ్డికి సౌభాగ్యవతమ్మకు న్యాయం జరగాలని దోషులకు కఠినంగా శిక్షలు పడాలని నాగజగదీష్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ ప్రధానకార్యదర్శి లాలం కాశీ నాయుడు పార్లమెంట్ అధికారి ప్రతినిధి కడిమిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోనికి రావడం అవసరం

5వపేజీ తరువాయి

రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే అనిత నియోజకవర్గాన్ని ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశారని తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ కంచుకోటని రామకృష్ణుడు తెలియజేశారు. అనిత ఈ నియోజకవర్గంలో కాకుండా ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ ఆడపిల్లలకు అన్యాయం జరిగిన తెలుగుదేశం పార్టీ తరపున పోరాడున్నారు. తెలియజేశారు. అనిత ఈ నియోజకవర్గంలో కాకుండా ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ ఆడపిల్లలకి అన్యాయం జరిగిన తెలుగుదేశం పార్టీ తరపున పోరాడుతన్నారు మహిళా అధ్యక్షురాలిగా తెలుగు దేశం పార్టీని బలోపేతం చేస్తున్నారు. ఈ విషయం అధిష్టానం గుర్తించి 2024లో పాయకరావుపేటలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వంగలపూడి అనితనే పోటీ పోటీకి దింపుతారని. అందులో ఎటువంటి అనుమానం లేదని, ఎవరైనా అపోహలు సృష్టిస్తే దానిని ఎవరు నమ్మనవసం లేదన్నారు. అనిత ఈ నియోజకవర్గం నుండి పోటీచేయడం ఖాయం గెలవడం ఖాయం మరింత ఉన్నత స్థానంలో ఉండం ఖాయమని రామృష్ణుడు తెలియజేశారు. వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజవర్గం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని అటువంటి అనిత అమ్మ పాయకరవుపేట నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో గెలవడం ఖాయం అన్నారు. వంగలపూడి అనిత పాయకరవుపేట నియోజకవర్గం ఎంత అభివృద్ధి చేసిందని అటువంటి వ్యక్తి ఈ నియోజకవర్గంలో ఉండడం పార్టీ కార్యకర్తలు అదృష్టమని, పిలుపునిచ్చారు. అనిత రాష్ట్రంలో టిడిపిని బలోపేతం చేసేందుకు శక్తివంచలు లేకుండా కృషి చేస్తుందని, ఆమె కృషికి తగిన ప్రతిఫలం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల వలె పని చేసి పాయకరావుపేట నియోజకవర్గంలో టిడిపి కృషి చేస్తుందని ఆమె కృషికి తగిన ప్రతిఫలం లభిస్తుందని అన్నారు. ప్రతిపని చేస్తే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చూడగలుగుతామని కంచుకోటని నిరూపించాలని ఈ ఎన్నికల్లో పట్టుదలతో పనిచేయాలని, అలా పని చేస్తే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూడగలుగుతామని యనమల అన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిలాలం కాశీ నాయుడు కోటవవురట్ల మండల టిడిపి అధ్యక్షుడు జానకి శ్రీను జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావును, నక్కపల్లి తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వై బోయిన రమణ క్లస్టర్ ఇంచార్జ్ కొప్పి బుజ్జి వెలగా శ్రీనివాసరావు అనకాపల్లి జిల్లా మత్స్యకార అధ్యక్షుడు గోసం చిన్న తాతారావు జిల్లా అధికర ప్రతినిధి నానేపల్లి రాఘవ జిల్లా నాయకులు తుంపాల నాగేశ్వరరావు గు౹౦ రామకృష్ణ అయినంపూడి అప్పలరాజు పళ్ళ రాంబాబు కుంచె మధు గింజల శ్రీను, నక్కపల్లి మండల క్లసర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు గ్రామ బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# విశాఖ సిఐఐజోన్ ఛైర్మన్‌గా లాల్ కృష్ణ



పరవాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

రాంకీ ఫార్మాసిటి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లాల్‌కృష్ణ 2023-24 సంవత్సరానికి గాను కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) విశాఖపట్నం జోన్ ఛైర్మన్‌గా ఎంపిక అయ్యారు. ఈమేరకు ఆదివారం రాంకీ కార్యాలయం నుండి వివరాలు తెలిపారు. విశాఖపట్నంలో జరిగిన సిఐఐ వార్షిక సమావేశంలో సభ్యులు అందరు కలిసి లాల్ కృష్ణను ఎన్నుకున్నారని ఈ పదవిలో ఒక ఎడాది పాటు ఉండనున్నారని తెలిపారు.దేశ విదేశాల నుండి అనేక మంది పారిశ్రామిక ప్రతినిధులతో ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఎర్పాటుకు కృషి చేసిన లాల్ కృష్ణ సేవలను గుర్తించి సిఐఐ చైర్‌మేన్‌గా ఏంపిక అయ్యారు. ఈ సందర్బంగా పలువురు ఫార్మా రంగ ప్రతినిధులు, రాంకీ ఉద్యోగులు లాల్ కృష్ణకు తమ అభినందనలు తెలిపారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని తండ్రిపై దాడి

## తండ్రిని కొడుతూ ప్రియురాలికి వీడియో కాల్ చేసిన కొడుకు

**చిత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తన అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని తండ్రిపై కక్ష పెంచుకొన్న సొంత కుమా రుడు ఏకంగా తండ్రిపైనే దాడి చేశాడు. తండ్రిపై దాడి చేసిన విషయం తన ప్రియురాలికి తెలియజేయాలని భావించిన కుమారుడు తండ్రిని కొడుతూ ప్రియురాలికి వీడియో కాల్ చేసి మాట్లాడుతూ తండ్రిని చితకబాదాడు. ఈ విషయం చిత్తూరు నగరంలో ఆదివారం సంచలనం కలిగిం చింది. చిత్తూరు పోలీసు శాఖలో ఢిల్లీబాబు హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనికి భరత్(21) కుమారుడు వున్నాడు. భరత్‌కు వివాహిత అయిన ఝాన్సీ(39)కి అక్రమ సంబంధం ఏర్పడింది. ఝాన్సీకి వివాహం అయి ఇద్దరు పిల్లలు వున్నారు. అయితే భరత్ ఝాన్సీని విడవలేని పరిస్థి తికి చేరుకొన్నాడు. ఇదితెలిసిన భరత్ తండ్రి ఢిల్లీబాబు చిత్తూరు టుటౌన్ పోలీసులకు రెండు నెలల క్రితం ఫిర్యాదు చేయడంతో పోలీసులు భరత్, ఝాన్సీని పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చిపంపారు. అయినప్పటికీ ఝాన్సీ భరత్‌ను అక్రమ సం బంధం కొనసాగిస్తునే వుంది. ఈ క్రమంలో తమ అక్రమ సం బంధానికి తండ్రి అడ్డుగా వున్నాడని భావించిన భరత్ ఆది వారం తండ్రిపై దాడికి పాల్పడ్డాడు. తండ్రిపై దాడి చేసే సమ యంలో మా అక్రమ సంబంధానికి ఇకపై అడ్డు రాకూడదని పేర్కొంటూ అక్కడి నుంచే ఝాన్సీకి వీడియో కాల్ చేసి తన తండ్రిని కొడ్తున్నానని ఇకపై మనకు అడ్డురాడని చెప్పి వీడియోకాల్‌లో తాను తండ్రిని కొడ్తున్న దృశ్యాలను ఝాన్సీకి చూపించాడు. ఈ మేరకు కుమారుడు చేతిలో దెబ్బలు తిన్న ఢిల్లీబాబు తీవ్ర గాయాలతో చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభు త్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. ఈ విష యంపై తాను మళ్ళీ టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసి న్యాయం పొందుతానని ఢిల్లీబాబు పేర్కొన్నాడు.

# నెల్లూరు పెన్నా బ్యారేజీలో పడి యువతి మృతి

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** నగరం లోని సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పెన్నా బ్యారేజీలో 17సంవ త్సరాల యువతి మృతి చెందినట్లు సమాచారం రావ డంతో పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగనాయకులపేట ప్రాంతంలో నివాసం ఉంటున్న పటాన్ ఫజుర్‌ఖాన్,సాబిర దంపతులకు కుబ్రా(17)ఏకైక సంతానం.ఈమెనగరంలోని కళాశాలలో ఇంటర్ ద్వితియ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల కథనం ప్రకారంకొన్ని నెలలుగా కుబ్రా మానసిక వ్యాధితో బాధపడు తుందని,ఈ రోజు ఉదయం కూడా ఇంటో అందరితో మామూలుగానే మాట్లాడిం దన్నారు. వీరి వృత్తి రీత్యా నగరంలో మసీదులో పని చేస్తున్నట్లు తెలిపారు.తమ కుమార్తె మృతిపై ఎటువంటి అభ్యంతరాల లేవని కేవలం మానసిక వ్యాధితోనే ఈ ఘటన చోటు చేసుకుందని తల్లిదండ్రులు తెలిపారు. అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంతపేట పోలీసులు వెల్లడించారు.



కుబ్రా (ఫైల్)

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి

## మరో విద్యార్థికి గాయాలు

**అంబాజీపేట, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** ముక్కామల-ఈదరపల్లి బైపాస్ రోడ్‌లో అయినవిల్లి మండలం నేదునూరు పెదపాలెం టి.సావరం జమ్మిచెట్టు సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు అక క్కడికక్కడే మృతి చెందారు.మరో విద్యార్థి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.దీనికి సంబందించిన స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ చదువుతున్న కొత్తపేట మండలం కండ్రిగకు చెందిన అల్లపల్లి నాగేంద్ర,అంబాజీపేట మండలం ముక్కామలకు చెందిన నందెపు రాజేష్,రాకుర్తివారిపాలెం నకు చెందిన కోటిపల్లి మెహన వీర వెంకట సాయికృష్ణలు మోటారు బైక్‌పై నేదునూరు మీదుగా ఇంటర్ ప్రాక్టికల్స్‌కు అమలాపురం కాలేజీకి వెళుతున్నారు.కారును తప్పిం చుకుంటూ వెళుతున్న బైక్‌ను ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీ కొట్టడంతో అల్లపల్లి నాగేంద్ర (17), నందెపు రాజేష్ (17)లు అక్కడికక్కడే మృతి చెందారన్నారు.మరో విద్యార్థి స్వల్ప గాయాలతో బయటపడ్డాడని తెలిపారు.అంబాజీపేట మండలం మాచవరం పం చాయతీ పరిధిలోని నందెపువారిపాలెంనకు చెందిన నందెపు శేషాద్రి ఏసుబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి ముక్కామల గ్రామంలో నెల రోజుల క్రితం ఓ ఇంటిలో అద్దెకు ఉంటున్నారు.పాత ఇనుము కొనుగోలు వ్యాపారం చేస్తూ కుటుంబ పోషణతో పాటు కుమారుడు రాజేష్‌ను చదివిస్తున్నాడు.ఆదివారం ఉదయం ప్రాక్టికల్ క్లాసుకు వెళుతున్నానని చెప్పిన వెళ్ళిన తమ కుమారుడు రాజేష్ తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయాడంటూ ఆ తల్లిదండ్రులు రోధిస్తున్న తీరు స్థానికులను కంటతడిపెట్టించింది.విద్యార్థి కోటిపల్లి మెహన వీర వెంకట సాయికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అయినవిల్లి ఎస్సై సత్యనారాయణ తెలిపారు.



అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో రోధిస్తున్న రాజేష్ కుటుంబ సభ్యులు



# భక్తులతో కాణిపాకం ఆలయం కిటకిట

## దర్శనానికి మూడు గంటల సమయం

**కాణిపాకం, పిబ్రవరి 26 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం ఆదివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. గత కొద్ది రోజులుగా ఆలయంలో వారంతపు రోజుల్లో అంచనాలకు మించి భక్తుల రద్దీ వుంటుంది. ఈమేరకు ఆదివారం స్వామివారి దర్శనార్థం భక్తులు అనూహ్యంగా తరలి వచ్చారు. ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్ర దర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. దీనితో పలు చోట్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.



# లక్షమోదక లక్ష్మీగణపతి హావనమునకు భారీ ఏర్పాట్లు

**కాణిపాకం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీస్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో మార్చి 3 నుండి 5 వరకు ప్రతిష్టాత్మకంగా జరుగనున్న లక్షమోదక లక్ష్మీ గణపతి హావనము మహాయజ్ఞం కార్యక్రమం నిర్వహణకు దేవస్థానం భారీ ఏర్పాట్లు చేస్తోంది.లోక క్షేమం కోరుతూ దేశం సుభిక్షంగా వుండాలని రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కాణిపాకం ఆలయంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హావనము పూజా కార్యక్రమాలను విశాఖ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠం ఉత్తరాధికారులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానంద్రేంద్ర సరస్వతి స్వాముల వారి పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంను విజయవంతంగా నిర్వహించడానికి దేవస్థానం ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశుల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇం దులో భాగంగా ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హావనము హో మాలు నిర్వహించడానికి ప్రత్యేంగా హోమ గుండంలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం అలంకార మండపంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు.ఈమేరకు అలంకార మండపంలో ప్రత్యేకంగా పందిళ్ళను నిర్మిస్తున్నారు.

# హిందూపురంలో నకిలీ ఓట్ల కలకలం

## డిఇఒ సంతకం ఫోర్జరీ, ముగ్గురు ప్రైవేటు టీచర్లపై కేసు నమోదు

**హిందూపురం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ఎంఎల్‌సి పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి హిందూపురంలో నకిలీ ఓట్ల భాగోతం కలకలం రేపింది. అధికారపార్టీకి చెందిన మున్సిపల్ ప్రజాప్రతి నిధికి సంబంధించిన బాలయేసు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న షరీఫాబీ, అజారాంబీ, గీత అనే ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖాధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఉన్నతాధికారుల పరిశీలనలో ఫోర్జరీ సంతకాలను గుర్తించిన జిల్లా విద్యాశాఖాధికారి తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఫోర్జరీ సంతకం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి, హిందూపురం ఇన్‌చార్జ్ తహశీల్దార్, ఎన్నికల అధికారి సౌజన్యలక్ష్మిలకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో హిందూపురం తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఫిర్యాదు మేరకు హిందూపురం రెండవ పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురు ప్రైవేటు టీచర్లపై కేసు నమోదు చేశారు. కాగా అధికారపార్టీకి చెందిన నాయకుని పాఠశాలలో నకిలీ ఓట్ల భాగోతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.




అధికారపార్టీకి చెందిన నాయకుని పాఠశాల

# రౌడీలా వ్యవహరించిన కదిరి సిఐ

## మహిళలని కూడా చూడకుండా ఎక్కడపడితే అక్కడ చితకబాదారు: టిడిపి నేతలు

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో**

కదిరి సిఐ తమ్మిశెట్టి మధు వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, ఆయన పోలీస్ అధికారిలానే కాకుండా మనిషిగా కూడా వ్యవహరించలేదని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐ తీరు కార ణంగా జరిగిన గొడవలో గాయపడ్డ మహిళల్ని, టీడీపీ కార్యకర్తలను పరామర్శించేందుకు ఆమె కదిరికి గత అర్ధరాత్రి వెళ్లారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, తదితరులతో కలిసి బాధితులను పరా మర్శించారు. అనంతరం ఈ సంఘటన మీద తీవ్రంగా స్పందించారు. కదిరిలో ఎన్నో ఏళ్ల నుంచి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని, కానీ ఏ రోజు కూడా ఇలాంటి ఘటనలు జరగలే దన్నారు. దుకాణాల తొలగింపు అంశం మీద అంతా కలిసి నిర్ణయం తీసుకోవాల్సింది పోయి, సిఐ మధు అనవసరంగా జోక్యం చేసుకోవడం వలన ఇది జరిగిందన్నారు. ఒక మహిళా వార్డు కౌన్సిలర్ మీద సిఐ వ్యవహరించిన తీరు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. మహిళలు ఆందోళన చేసేందుకు వెళ్తుంటే లాఠీలతో ఇష్టం వచ్చినట్లు కొట్టారని మండి పడ్డారు. కనీసం మహిళలన్న సంస్కారం కూడా మరిచిపోయి సీఐ వ్యవహా రించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ మహిళల కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామని గర్వంగా చెబుతుంటారని, ఇప్పుడు సిఐ వ్యవహరించిన ఘటన మీద ఆయనపై దిశ చట్టం కింద కేసు నమోదు చేయించగలరా అని నిలదీశారు. వైసీపీ గూండాలతో కలసిపోయి సిఐ దాడులు చేయడాన్ని సమర్థిస్తారా అంటూ సునీత ప్రశ్నించారు. ఈ సంఘటనపై డీజీపీ వెంటనే జోక్యం చేసుకోవాలని సిఐపై కేసు నమోదు చేసి ఆయన్ని విధుల నుంచి తొలగించాలన్నారు. లేని పక్షంలో కదిరి నుంచి అమరావతి వరకు ఆం దోళనలు చేస్తామని హెచ్చరంచారు. కదిరి టీడీపీ మహిళలకు, కార్యకర్తలకు మేము అండగా ఉం టామని సునీత భరోసా ఇచ్చారు.

## ఐటిడిఎ పిఓకి ప్రత్యేక ధన్యవాదాలు



జి.మాడుగుల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

నేరేడుబంధ ఆదివాసీ గిరిజనులు గుర్రాలపై చదువు కొనుటకు రావికమతం మండలం జెడ్ జోగంపేట ఎంపీ ఎలిమెంటరీ స్కూల్‌కి వెళ్తున్న వారికి మార్గ మధ్యలో నేరేడుబంధ గ్రామాన్ని పర్యటన అనంతరం ఐటిడిఎ పీఓకు ఎదురు పడ్డారు. ఆయన గిరిజన విద్యార్థుల కాళ్ళకి షూలు లేకపోవడం, అలాగే చిరిగి పోయిన బ్యాగులతో చూసి బ్యాగ్‌లు, షూలు ఏవని అడగ్గా మాకు ఇవ్వలేదని చెప్పారు. వెంటనే ఆయన ఎంపీడీవో రాధికని తక్షణమే విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, షూలు ఇప్పించాలని ఆదేశించారు. దీనికి మండల విద్యాధికారి స్పందిస్తూ బ్యాగులు అంద జేశారు. వీళ్లలో ఇద్దరికీ షూలు తర్వాత ఇస్తామని చెప్పారు. పిఓకి నేరేడుబంధ గ్రామ పెద్ద కిల్లో పొట్టి ధర, సిపిఎం నాయకులు కే గోవిందరావు అభినందనలు తెలియజేశారు.

## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

పాడేరు, ఫిబ్రవరి26,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవ డానికి ఆదివారం తెల్ల వారుజాము నుంచే భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. కోర్కెలు తీర్చే మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి విశాఖ ఉమ్మడి జిల్లా మైదాన ప్రాంతాల నుంచే కాకుండా వివిధ పట్టణాలు, గ్రామాల నుంచి వందలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయం ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ప్రసాదాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోనతం శ్రీనివాస్, అశ్విని దంపతులు మోద ఐరా పేరిట ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని అందజేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు

పాడేరు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కె.రమాప్రభను గెలిపించాలని ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఫెడరేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ శెట్టి నాగరాజు తెలిపారు. ఆదివారం పాడేరు కేంద్రంలో ఉద్యోగులతో సమావేశం ఏర్పాటుచేసి ఆయన మాట్లాడారు. ఇప్పటికే శాసనమండలంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్నారని తెలిపారు ఉద్యోగ భద్రత కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ వంటి సమస్యలు పరిష్కారం అయ్యాయి అంటే పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కృషి ఎంతో ఉందని తెలిపారు. బయట నుండి మనం చేస్తున్న ఉద్యమాలకు చేదోడు వాదోడుగా ఉంటూ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తున్నారని అటువంటి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మన మీద ఉందని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రస్తుతం వైసీపీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత లేకుండా చేస్తున్నాయని పని ఒత్తిడి పెంచుతూ కనీస వేతనాలు అమలు చేయడం లేదని తెలిపారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో జిసిసి మెడికల్ అండ్ హెల్త్ గిరిజన గురుకులాలు ట్రైబల్ వెల్ఫేర్ ఐటిడిఏ టూరిజం ఇతర ప్రభుత్వ శాఖల్లో వందలాది మంది కార్మికులు ఉద్యోగులు పనిచేస్తున్నారని వీరికి పని ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వాలు గొడ్డు చాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులు సమస్యలపై చేసే పోరాటాలకు పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుంటే శాసనమండలం మన వాణి వినిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే.లక్ష్మణరావు, మహేష్ పాత్రుడు నాగరాజు, వీరన్న పడాల్, వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## ఆయిల్ ట్యాంక్ ఘటనలో చనిపోయిన కుటుంబాలకు ఆదివాసీ సంఘాల ప్రతినిధుల పరామర్శ



పాడేరు, ఫిబ్రవరి26,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం, పర్రెడ పంచాయితీ, లక్ష్మీపురం, వంచెడి పుట్టు గ్రామాలకు చెందిన ఐదుగురు ఆదివాసీ కార్మికులు వెచ్చంగి సాగర్, నరసింగరావు, వెచ్చంగి కృష్ణరావు, కుర్తాడి బొంజన్న, కొర్ర రామారావు కాకినాడ జి.రంగాపురం ఆయిల్ ట్యాంక్ ఘటనలో చనిపోయారు. ఆదివాసీ సమాజం ప్రతి నిధులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి మాట్లాడుతూ ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని, ఇది కేవలం కంపెనీ యాజమాన్యం ముందు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే జరిగిందని ఆరోపించారు. ఇంటికి యజమానులు కోల్పోయిన నిరుపేదల కుటుంబాలకు శాశ్వత జీవన భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. బాధిత కుటుంబాలకు రావాల్సిన ఎక్స్‌గ్రేషియ వెంటనే చెల్లించాలన్నారు. పరామర్శించిన వారిలో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి, రెవెన్యూ అసోసియేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు మర్రిచెట్టు రామునాయుడు, బహుజన టీచర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొరతం ఈశ్వరరావు, మర్రిచెట్టు రంగనాయుడు, ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ దీసరి నరసింగ రావు, యువసేన బలిజ కోటేశ్వర రావు ఎక్స్ ఎంపిపి, వి.కొండయ్య, రెవెన్యూ అసోసియేషన్ పాడేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి వెచ్చంగి జోగారావు, డిటిఎఫ్ ప్రతినిధి మాధవరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## 28న మినీ జాబ్ మేళా

పాడేరు, ఫిబ్రవరి26,ప్రభాతవార్త

ఈ నెల 28న అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నామని అల్లూరి జిల్లా నైపుణ్యత అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 3 కంపెనీలతో నిర్వహిస్తున్నామని జిల్లా నైపుణ్యత అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ తెలి పారు. ఈ అవకాశాన్ని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

## పద్మనాభ స్వామి పెళ్లి రాట మహోత్సవం

పద్మనాభం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో వెలిసిన అనంత పద్మనాభ స్వామి పెళ్లిరాట మహోత్సవం ఆదివారం ఘనంగా వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వచ్చేనెల రెండవ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగే స్వామి వారి కళ్యాణోత్సవాలలో భాగంగా పెళ్ళిరాటతో ఉత్సవాలకు శ్రీకారం చేశారు. ముందుగా ఆలయంలో ఉన్న దేవతా మూర్తులకు విశేష పూజలను జరిపి పూర్ణ కల శంతో ఆలయ ప్రదక్షిణ చేశారు. గణపతి పూజ చేసి మహిళలచే సాంప్రదాయ బద్ధంగా రోలులో పసుపు కొమ్ములు వేసి మహిళల పాటల పాడుతూ రోకలితో పసుపుకొమ్ములు దంచి అనంతరం పెళ్లి రాట వేసి కళ్యాణోత్సవ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మహోత్సవ కార్యక్రమం పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు పద్మనాభం సర్పంచ్ టీ పాప పద్మనాభం ఎంపీటీసీ కే లక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు బోని సన్యాసినాయుడు ఎం సన్నీబాబు టి పైడ్రాజు మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు గెలుపుకు కోరాడ ప్రచారం



పద్మనాభం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో పద్మ నాభ మండలంలో తెలుగుదేశం పట్ట భద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావుకు ఓటు వేసి గెలిపించమని పలు గ్రామాల్లో ఆదివారం ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా అయినాడ బి.తాళ్లవలస గ్రామపంచాయితీలో పట్టభద్రులు ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ పర్యటనలో తెలుగుదేశం పార్టీ పద్మనాభం మండల అధ్యక్షులు కోరాడ రమణ మాజీ ఎంపీపీ లీలావతి, మాజీ జడ్పిటిసి కే.దామోదర్ తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## చీడిగుమ్మలలో తెదేపా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

గొలుగొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



చీడిగుమ్మల గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్ని కల ప్రచారంలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. పార్టీ గెలుపు ఈ సమయంలో ఎంతో అవసరమని పట్టభద్రులు పార్టీ పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. చేసిన మాజీ సొసైటీ అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ గ్రామ పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి గోవిందు మాజీ కోపరేటివ్ డైరెక్టర్ నూకరాజుపాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ పునరావాసం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు ప్రభుత్వం ఆమోగ్యమైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, పునరావాసం కల్పించటం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం వి.ఆర్.పురం మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్, స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో పోలవరం నిర్వాసితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. గిరిజన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి రూ.6 లక్షల 80 వేలు, గిరిజనేతరులకు రూ.6 లక్షల 36 వేలు ఇవ్వటం జరుగుతుందన్నారు. అదే విధంగా గిరిజన నిర్వాసితులకు పునరావాస కాలనీలు నిర్మించటం జరుగుతుందని, గిరిజనేతర నిర్వాసితులకు ఇంటి స్థలం కల్పించి ఇల్లు నిర్మించుకోవటం కోసం రూ.2 లక్షల 76 వేలు ఇవ్వటం జరుగు తుందన్నారు. గిరిజనేతరులకు ఇంటి నిర్మాణం కోసం సొంత స్థలాలు ఉన్నట్లయితే రూ.3లక్షల 85 వేల రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు.

**వ్యవసాయ భూములపై కలెక్టర్ స్పష్టత**

ప్రాజెక్ట్ క్రింద ముంపుకు గురవుతున్న పట్టాలు లేని సాగు భూములకు నష్టపరిహారం వస్తుందో? రాదో నని ఆందోళన చెందుతున్న రైతులకు అట్టి భూముల పట్ల స్పష్టత ఇచ్చారు. పట్టాలు లేని సాగు భూములను గుర్తించి పరిహారం చెల్లించటం జరుగుతుందన్నారు. కలెక్టర్ ప్రకటనతో రైతుల్లో ఇన్నాళ్ళుగా నెలకొని ఉన్న అనుమానాలకు తెరపడినట్లయ్యింది.

**ఉపాధితో కూడిన పునరావాసం కల్పించండి**

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కన్నతల్లి లాంటి ఉన్న ఊరు, పొలం పుట్రా, సంస్కృతి, సాంప్రదాయాలను త్యాగం చేస్తున్న నిర్వాసితులకు, ఉపాధితో కూడిన పునరావాసం కల్పించాలని, నిర్వాసితుల సంఘం నాయకులు ముత్యాల రామారావు, గూటాల శ్రీనివాస్‌రావు, బొర్రా నరసింహారావులు ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రాజెక్ట్ కోసం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకుంటాయని, ఎక్కడా అనుమానాలు అక్కరలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి సతీష్ కుమార్, ఇన్‌చార్జి ఐటిడిఎ పిఒ సూరజ్ ధనుంచ్ గొనారే, తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఒ ఫణీంద్ర, ఎంపిపి కారం లక్ష్మి, జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, తదితర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నిర్వాసితులు పాల్గొన్నారు.

## కాకర్లపూడి నరసింహారాజుకు ఘనంగా సత్కారం

ఆనందపురం ఫిబ్రవరి26 ప్రభాతవార్త



సీనియర్ వైఎస్సార్ సిపి నాయకులు కాకర్లపూడి నరసింహారాజు (వరహాల రాజు) ఐఎన్‌టియుసి జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా మండలంలోని రామవరంలో గల తమ నివాసంలో స్థానిక నాయకులు ఆయనని కలిసి అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు కాకర్లపూడి నరసింహారాజు సేవలను కొనియాడారు. స్థానిక ఎంపీటీసీ గొలగాని కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గొలగాని పైడ్రాజు, మండల రైతు విభాగం అధ్యక్షులు దేముడుబాబు, బూత్ కన్వీనర్ గుర్ల రమణ, సచివాలయం కన్వీనర్ చందక నర్సింగరావు, ఎర్ర అచ్చిబాబు, కే.ముత్యాలరావు, కెదేముడు, డి.పైడ్రాజు, ఎం.రమణ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టివలసలో వైసీపీ సంక్షేమ పాలన ప్రచార కార్యక్రమం



భీమునిపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు భీమిలీ జోన్ జీవిఎంసి 1వ వార్డు స్థానిక చిట్టివలస గ్రామంలో 1వ వార్డ్ సీనియర్ నాయకులు అక్కరమాని రామునాయుడు ఆధ్వర్యంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా విద్యావంతులకు, టీచర్స్‌కు జననేత జగనన్న, అవంతి శ్రీనివాసరావు ఈ మూడున్నర సంవత్సరకాలంగా చేసిన సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం వివరించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సౌమ్యులు, విద్యావంతులైన సీతంరాజు సుధాకర్‌ని మొదటి ప్రాధాన్యత ఓటి వేసి అత్యంత మెజారిటీ గెలిపించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జగ్గుపిల్ల ప్రసాద్, జీవిఎంసి కో- ఆప్షన్ సభ్యులు కొప్పుల ప్రభావతి, రమేష్, రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ తమ్మినరాము, అక్కరమాని చినబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ పందిరి విజయకుమార్, మహిళ అధ్యక్షురాలు జీరు సుజాత, సీనియర్ నాయకులు కుంచపు శివరామకృష్ణా, దుంప సాయి రెడ్డీ, జీరు శ్రీనివాస్ రెడ్డి, ఏర్రా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి న్యాయం చేస్తాం

### కూనవరం మండలంలోని ఏడు ముంపు గ్రామాలకు తొలి ప్రాధాన్యత జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ -గ్రామ సభల్లో నిర్వాసితుల సమస్యలు తక్షణం పరిష్కరిస్తాం

కూనవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకే జీ ఇచ్చి, నిర్వాసితులందరికీ పూర్తి న్యా యం జరిగేలా చూస్తామని, అలాగే కూన వరం మండలంలో వరదలను దృష్టిలో పెట్టుకుని ఏడు ముంపు గ్రామాలకు తొలి ప్రాధాన్యత కల్పించి ఆర్ అండ్ ఆర్ పరిహారం చెల్లిస్తామని అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అన్నారు. ఆదివారం రోజున మండలంలోని శబరి కొత్తగూడెం, కొండరాజుపేట గ్రామంలో నిర్వాసితులకు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఏడు ముంపు గ్రామాలుగా కూనవరం, టేకుల బోరు, శబరి కొత్తగూడెం, పంద్రాజు పల్లి, కొండరాజుపేట, టేకు బాక, పెదర్కూర్ గ్రామాలకు తొలి ప్రాధాన్యతగా ఆర్ అండ్ ఆర్ పరిహారం చెల్లిస్తామన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద గిరిజనులకు ఆరు లక్షల 86 వేల రూపాయలు, గిరిజనేతరులకు ఆరు లక్షల 36 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తామ న్నారు. గిరిజనులు ఇల్లు కట్టుకోవాలంటే 46.72 కాంటూరు లెవెల్ దాటి నిర్మించుకునేలా చూసుకోవా లని అన్నారు. అలాగే గిరిజనులకు భూమికి భూమి నష్టపరిహారం అందిస్తామన్నారు. శబరి కొత్తగూడెం గ్రామంలో 434 కుటుంబాల పేర్లు ఉన్నాయని, ఇంకా ఎవరినైనా నమోదు చేయకుండా ఉంటే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అసైన్డ్ భూములను గిరిజనులకు భూమికి భూమి క్రింద చెల్లిస్తామన్నారు. మధ్యవర్తుల మాటలను నమ్మి మోసపోవద్దని కూడా సూచించారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన వారికి కూడా పరిహారం చెల్లిస్తామని తెలిపారు. (పిఎన్) పేపర్ నోటిఫికేషన్ కట్ ఆఫ్ డేటాగా నిర్ణయించి వారికి పరిహారం చెల్లిస్తామన్నారు. తర్వాత స్థానిక జడ్పిటిసి గుజ్జా విజయ, బోదునూరు నుండి ఏడు రాళ్లపల్లి వరకు రహదారి సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరడం జరిగింది. కొండరాజుపేటలో గ్రామ సభలో 223 కుటుంబాలు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లిస్టులో నమోదయ్యాయని తెలిపారు. ముంపులేని చోట కాలనీలు నిర్మించి అక్కడే భూమికి భూమి ఇస్తామని గ్రామ సభలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ ధనుంజయ గెవాగే, తహశీల్దార్ అనసూయ, ఇన్‌చార్జి ఎంపీడీవో ఫణీంద్ర కుమార్, తదితర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



యలమంచిలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మార్చి 10 నుంచి 12 వరకు యలమంచిలిలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, క్యాడేట్ టైక్వాండో పోటీలకు ఆదివారం జిల్లా జట్టు ఎంపిక జరిగిందని టైక్వాండో కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం యలమంచిలి వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి జట్టు ఎంపిక పోటీల్లో సబ్ జూనియర్ బాలికల విభాగంలో 12 మంది బాలుర విభాగంలో పదిమంది, క్యాడేట్ క్యాటగిరిలో పదిమంది బాలికలు మరో పదిమంది బాలురు ఎంపికయ్యారన్నారు. అండర్-14 విభాగంలో వీరంతా పాల్గొంటారని తెలిపారు. ఎంపిక పోటీల్లో యలమంచిలి అడ్డరోడ్డు గాజువాక విశాఖపట్నం మధురవాడ నడుపూరు క్లబ్బుల నుంచి 110 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అచ్చం నాయుడు, సీనియర్ నేషనల్ రిఫ్రి కల్లేపల్లి శంకర్, ఎంపిక ప్రక్రియను నిర్వహించారని తెలిపారు. న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అచ్యుతరెడ్డి, యలమంచిలి ఎంపీపీ బోధపు గోవిందు, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి ఎర్రయ్య దొర ఎంపికైన జిల్లా జట్టును అభినందించారు.



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6గం.కు శ్రీ సిద్ధేంద్రయోగి నాట్యాలయం, విశాఖపట్నం వారిచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు దృశ్యం (పీఎం పాలెం, ప్రభాతవార్త)

## కాలిపై పెద్ద గడ్డతో బాధ పడుతున్న రెండేళ్ల బాలుడికి ఆపరేషన్



కూనవరం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం కాలిపై పెద్ద గడ్డతో బాధపడుతున్న రెండేళ్ల బాలుడికి ఆపరేషన్ జరి గింది. కూనవరం మండలంలోని మారుమూల గ్రామమైన పాలగూడెం గ్రామానికి చెందిన సరియం ఆద్విక్‌కు ఎడమ కాలు తొడభాగంలో పెద్ద గడ్డ ఉండడంతో బాధపడుతున్నాడు. బాలుడి తల్లిదండ్రులు కూనవరం ఆసుపత్రికి తీసుకురాగా జనరల్ సర్జన్ డా.జె.భాస్కర్ ఆపరేషన్ చేయాలని చూచించారు. ఆదివారం ఉదయం కూనవరం జనరల్ సర్జన్ డా.జె. భాస్కర్, ఎనస్తీషియా డా.టి. హర్షవర్ధన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు.

### కొండపోడు భూములకు బినామీ పత్రాలతో

## సాగు చేస్తున్నారని ఓ గిరిజనేతరుడు ఆరోపణ అవాస్తవం

### గిరిజన నాయకుడు వెల్లడి

దేవీపట్నం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ దేవీపట్నం మండలం కోయిల వీరవరం గ్రామానికి చెందిన 21 మంది గిరిజనులు 82 ఎకరాల భూమికి బోగస్ పత్రాలతో పోలవరం ముంపునకు నష్టపరిహారం పొందారని ఇదే మండలం చిన్నరమనయ్యపేట గ్రామానికి చెందిన ఓ గిరిజనేతరుడు ఆరోపించాడు. ఈ విషయం అవాస్తవం అని మా భూములకు అధికారులు నిజ నిర్ధారణ చేసి నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని మా మధ్య ఎటువంటి దళారులు లేరని గ్రామ పెద్ద సీరసం పెద్దబ్బాయి దొర అన్నారు. అద గిరిజనేతరుడు మాపూర్వికుల మాయమాటలు చెప్పిమా భూములను ఆక్రమించుకున్నారని అన్నారు మేము పండించిన ధాన్యం కుప్పలను దహనం చేయడం మహిళలపై తప్పుగా మాట్లాడడం జరిగిందని దీనిపై దేవీపట్నం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. కోయిల వీరవరం గ్రామస్తులు మాట్లాడుతూ గత 40సం.లుగా సాగులో ఉన్న భూమికి గిరిజనేతరులకు పోలవరం నష్టపరిహారం ప్రభుత్వం వారికి జమ చేసిందని గిరిజనులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోకపోతే చట్టబద్ధంగా వెళ్తామని కోయిల వేరవరం గ్రామస్తులు వెల్లడించారు.

## పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండలంలోని దార్లపూడి గ్రామానికి చెందిన పినపోలు బాబురావు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు ఫిర్యాదు అందిందని ఎస్.రాయవరం పోలీసులు తెలిపారు. మృతుని భార్య లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం తన భర్త బాబురావు మద్యానికి బానిసగా మారిపోవడంతో ఈ నెల 20న మధ్యాహ్నం నాడు తమ ఇద్దరి మధ్య వాగ్వాదం జరగడంతో తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పురుగులమందు సేవించి అపస్మారక స్థితిలో ఉండగా సమాచారం అందుకున్న తను 108లో నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి ఎన్టిఆర్ ఆసుపత్రికి అక్కడినుండి విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించాడని ఆమె తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు తెలిపారు.

## బంగారయ్య వైద్య శిబిరానికి విశేష స్పందన

### ఆయన సేవలకు వెలకట్టలేం వైకాపా నేత వీసం



నక్కపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం స్థాయిలో కేజీహెచ్ విశ్రాంతి ఆర్ఎంవో డాక్టర్ బంగారయ్య ఆదివారం అడ్డరోడ్ కేంద్రంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అడ్డురోడ్డులో డాక్టర్ బంగారయ్య సారథ్యంలో డా.బి.ఆర్ ప్రజా వైద్యశాల వద్ద ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారయ్య లాంటి వైద్యులు దొరకడం పాయకరావుపేట నియోజకవర్గపు ప్రజల అదృష్టమని ఎంతోమందికి ప్రాణం పోశారని అన్నా రు. కేజీహెచ్‌లో వైద్యులుగా ఉంటూ ఎంతోమందికి సేవలు అందిం చారని, ఈనాటికి ఆయన సేవలను మరువలేమ ని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆయనని ఎన్నటికీ మర్చిపోరని ఈ అనుబంధాన్ని కొనసాగించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 800 వందల మంది రోగులకు వైద్య సేవలు అందించారు. అనుభవ జ్ఞులైన గుండె వ్యాధుల డా.రవికుమార్ ఈసీజీ, ఈసిహెచ్ఓ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. డా.బంగారయ్య మాట్లాడుతూ గత దశాబ్ద కాలం పైగా పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలకు అనేకమైన ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కెజిహెచ్‌లో కూడా ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు చేస్తున్నానని ఇక ముందు కూడా మరెన్నో ఉచిత వైద్య శిబిరాల ద్వారా మరెంతో మందికి వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. ఈ వైద్య సేవలు ప్రజలందరూ కూడా వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.రవికుమార్, డా.లక్ష్మి కొండమ్మ, డా.సాయికుమార్, డా.ప్రవీణ్, డా.రాజు, తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## హైందవ సైన్యం ఆధ్వర్యంలో నామ సంకీర్తన

మాడుగుల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మాడుగుల మండలం శంకరం శివారు బొడ్డరేవు గ్రామంలో ఆదివారం రాత్రి హైందవ సైన్యం ఆధ్వర్యంలో సీతారామస్వామి భక్త బృందంచే ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామ జనులతో భజన కార్యక్రమం నిర్వహించారు. తాము అంతా హైందవ సైన్యం అంటూ ప్రతి గ్రామంలో హైందవ సైన్యం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార పరిషత్ ప్రచార కార్యదర్శి సన్యాసయ్య శెట్టి ఆధ్వర్యంలో బొడ్డ రేవు గ్రామస్తులకు శ్రీరామ రక్షా బంధన్, రుద్రాక్ష మాలలను భక్తులకు బంధనాల కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## కోడి పందాలు నిర్వహిస్తున్న ఆరుగురు వ్యక్తులు అరెస్ట్



యలమంచిలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

యలమంచిలి మండలం షేక్‌కిల్‌పాలెం గ్రామంలో కోడి పందాలు, గుల్ల ఆటలు ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై శనిబాబు తెలిపారు. ఆదివారం షేక్‌కిల్ పాలెం గ్రామ శివారులో కోడిపందెం, గుల్ల ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు వద్ద నుండి రెండు కోడిపుంజులు రూ.9160నగదు, టెక్కలను సీజ్ చేసిన కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందాలు గుల్ల ఆటలు చట్టరీత్యా నేరమని తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మద్దతుగా ప్రచారం

యలమంచిలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

యలమంచిలి మండలం పేట బయ్యవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపుమేరకు మాజీ వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ గంజి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టభద్రుల యువకులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేపాడ చిరంజీవికి వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొలుకులూరు విజయరామరాజు తెలుగుదేశం పార్టీ రూరల్ ప్రెసిడెంట్ ఇత్తంశెట్టి రాజు ఐటీ డిపి వెంగనాయుడు మాజీ కో-ఆప్షన్ రామకృష్ణారెడ్డి నానాజీ, రావూరి శీను గంజి శీను అడపా శీను పాల్గొన్నారు.



# జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గురాన అయ్యలు



**విజయనగరం, ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త) :**
జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గురాన అయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక జీఎస్ఆర్ హాటల్‌లో ఒలింపిక్ సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గురాన అయ్యలు, ప్రధాన కార్యదర్శిగా సి.హెచ్. వేణుగోపాల్, ఉపధ్యాక్షులుగా పి.విజయ లక్ష్మీ, కె.సుభాష్ చంద్రబోస్, బెల్లాన లక్ష్మీ, కె.కృష్ణంరాజు కోశాధికారిగా నడిపిల్లి గురునాథ్, కార్య నిర్వహక కార్యదర్శిగా జి.ఆదిలింగం, సంయుక్త కార్యదర్శులుగా వి.మల్లేశ్వరరావు, వి.వి.రమణ, జి.శ్రీనివాసరావు, డి.దుర్గాప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా కె.గోపాల్, పి.సాయిరామ్, ఎం.ఎస్.ఎన్.రాజు, వై.రాజేష్, పి.భవాని ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు పరిశీలికునిగా రాష్ట్ర ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షులు బడేటి వెంకటరామయ్య, రిటర్నింగ్ అధికారిగా ఎస్.జగన్నాథంనాయుడు వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ జిల్లాని క్రీడలకు నిలయంగా మారుస్తామన్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు క్రీడలను ప్రోత్సహించినట్టయితే పలువురు క్రీడాకారులుగా రాణిస్తారని, స్పోర్ట్స్ కోటాలో వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. క్రీడలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తే క్రీడాకారులు ఇంకా మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. స్వచ్ఛంద సంస్థలు కూడా క్రీడలను ప్రోత్సహించడానికి ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో పలు క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్య మృతి భర్త పరిస్థితి విషయం



**గంట్యాడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**
మండలంలో కొర్లాం కాటా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రేగేటి సూర్జం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు అందించిన వివరాలు ప్రకారం మృతురాలు తన భర్త రాముతో కలిసి ద్విచక్ర వాహనంపై తమ స్వగ్రామమైన కొండపల్లి మండలం కొండపేట గ్రామానికి వెళుతుండగా మార్గ మధ్యలో కొర్లాం కాటా సమీపంలో ఎదురుగా వెళుతున్న లారీని తప్పించబోయిన క్రమంలో ప్రమాదవశాత్తూ లారీ వెనుక చక్రాల కింద పడిపోవడంతో సూర్జం అక్కడికక్కడే మృతి చెందింది. వాహనం నడుపుతున్న రాము రెండు కాళ్ళు పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యాయి. బాధితుడు రాము చేస్తున్న అర్తనాధాలను చూసిన వారికి కంటనీరు పెట్టడమే తప్ప అక్కడ చేసిందేమీ లేకపోయింది. ప్రమాదం జరిగిన 40 నిముషాల తరువాత 108 వాహనం వచ్చి క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించారు. గంట్యాడ ఎస్.ఐ కిరణ్‌కుమార్‌నాయుడు కేసు నమోదు చేసి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించారు.

## చంద్రబాబు పాలనలోనే యువతకు భవిష్యత్

### – టీడీపీ యువనేత గొంప



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**
చంద్రబాబు పాలనలోనే యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని వైసీపీ పాలనలో యువతకు ఉద్యోగవకాశాలు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపకృష్ణ తెలిపారు. ఆదివారం ఎస్.కోటలోని ఆర్కే పంక్షన్ హాల్లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా టీడీపీ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ యువనేత గొంపకృష్ణ మాట్లాడుతూ టీడీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి జరిగిందని ప్రస్తుతం వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని తెలిపారు. ధనార్జనే ధ్యేయంగా ఈ రోజు రాష్ట్రంలో వైసీపీ పాలన జరుగుతుందన్నారు. ఇక కొత్త పరిశ్రమలు ఏర్పాటు కాక నిరుద్యోగంతో యువత రోడ్డున పడ్డారని మరోరకంగా యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీ పార్టీతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో టీఈపీ పార్టీని గెలిపించాలని తెలిపారు. అలాగే టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలు మేరకు టీడీపీ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలుపకోసం ప్రతీఒక్కరూ కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఈ రోజు ఉద్యోగస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఒక నిరుద్యోగ వయుత భవిష్యత్ అంధకారంగా మారిందన్నారు. చంద్రబాబుపాలనలో యువతకు వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. టీడీపీ పాలనలోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇక ఎమ్మెల్సీగా నా గెలుపునకు మీ అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు, మేధావులు, పట్టభద్రులు, ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు రైతు, ఐటిడిపి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను కలిసిన కురుపాం నాయకులు



**కురుపాం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**
కురుపాం నియోజకవర్గంలో పలువురు నాయకులకు పలు విభాగాలలో జిలా అధ్యక్షుడుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అదిష్టానం నిర్ణయించడంతో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం సాలూరు మంత్రి నివాసానికి వెళ్ళి కలిశారు. వీరిలో కురుపాం నియోజకవర్గా నికి చెందిన నూతనంగా పార్వతీపురం మన్యం జిల్లాకు వాణిజ్య విభాగానికి అంధవరపు కోటేశ్వరరావును జిల్లాఅధ్యక్షులు, వైఎస్సార్ పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షడు శెట్టి నాగేశ్వరరావు, జిల్లా విద్యార్థి విభాగానికి అధ్యక్షుడు ఎం.సుబుద్దిలను వైఎస్సార్ పార్టీ అధిష్టానం జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రి ఉపముఖ్యమంత్రి అయిన రాజన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణికి అతి సన్నిహితులైన వీరిని జిల్లాలో పలు విభాగాలకు అద్యక్షులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాకు మన్యం జిల్లాకు విభాగాల్లో అధ్యక్షులుగా ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ఎంపిక చేసినందుకు రుణపడి ఉంటామన్నారు.

## ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్, రొంగల






**విజయనగరం (ప్రభాత వార్త) :**
బిజెపి ఒబిసి మోర్చా జిల్లా శిక్షణా తరగతులు పూసపాటిరేగలో జిల్లా అధ్యక్షులు పతివాడ రమణ ఆధ్వర్యంలో నిర్వహించగా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ ప్రశిక్షణలు రేపటితో ఎస్.కోటలో ముగియనున్నాయి. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లా ఒబిసి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఆదేశాల మేరకు బీసీ నాయకత్వాన్ని పెంపొందించడం పార్టీ సిద్ధాంతాలను క్రింది స్థాయి కార్యకర్తలకు చేరవేయడం, కార్యకర్త మరొక కార్యకర్తను తయారు చేయడం తద్వారా బీసీ నాయకత్వాన్ని పెంపొందించడం ఈ లక్ష్యంతో ప్రశిక్షణలు జరుగుతున్నాయని సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రతి సంవత్సరం జరుగుతాయన్నారు. రాష్ట్రంలో కుటుంబ పార్టీల వలన బీసీలు నష్టపోతున్నారని వారి సంస్కృతులు వృత్తులు కోల్పోతున్నారన్నారు. ఉత్తరాంధ్ర వెనకబాటుకు కుటుంబ పాలనే కారణం, బిసిలు ఎక్కువగా వున్న ప్రాంతం ఉత్తరాంధ్ర అందుకే నిర్లక్ష్యం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ సమాన అవకాశాలు బిజెపితో సాధ్యమవుతాయని బిసిలు అందరూ బిజెపితో కలసిరావాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో పీవీఎన్ మాధవ్‌ని మళ్లీ గెలిపించాలని మాధవ్ రాష్ట్ర రాజకీయాలకు వన్నె తీసుకొచ్చారని ఉత్తరాంధ్ర అభివృద్ధిలో సింహభాగం మాధవ్ కృషి ఉందని, హుద్ హుద్ తుఫాన్ నుండి ఇప్పటి వరకు అభివృద్ధి కార్యక్రమాల్లో మాధవ్ పాత్ర ప్రముఖమైనదని వివాదరహితునిగా ఉత్తరాంధ్ర అభివృద్ధి, ఉద్యోగ కల్పన, అందరికి ఆరోగ్యం కోసం పని చేశారని తన పదవి కాలంలో ఒక్క అవినీతి మచ్చ లేదని ఉత్తరాంధ్ర పట్టభద్రులు కల్పించిన అవకానికి గౌరవం తెచ్చారని మళ్లీ మాధవ్‌ని గెలిపించుకోవడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధి మరింత ముందుకు తీసుకెల్దామని పిలుపు ఇచ్చారు. పాలక ప్రతిపక్షాలకు తిట్ల కాలక్షేపం తప్ప ప్రజల ఆకాంక్షలు తెలవదన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూ వాటి పరిష్కార మార్గాలను వెతుకుతూ ప్రజలకు అండగా బిజెపి కార్యకర్తలు వుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ బాబ్జి, బిజెపి రాష్ట్ర డేటా కన్వీనర్ కంటుబుక్త శ్రీనివాస్, ఒబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాస, నాయుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల నాగేంద్రకుమార్, ప్రోగ్రాం కోకో ఆర్డినేటర్ అన్నం శ్రీనివాస్, జోనల్ ఇన్‌ఛార్జి గునుపూరు వెంకటనాయుడు, సోషల్ మీడియా రాకేష్, జిల్లాల అధ్యక్షులు అట్టాడ రాజేష్ రెవెళ్ల లక్ష్మణరావు, సుధీర్, అమ్మాజీ, మూడు జిల్లాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాజరాజేశ్వరి ఆలయంలో

## ఘనంగా మహాచండీహోమం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**
మండలంలోని రామతీర్థం పంచాయితీ దేవుని నెలివాడలోని రాజరాజేశ్వరి ఆలయంలో ఆదివారం మహాచండీ హోమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ హోమంలో అధిక సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు. ఆలయం 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ చండీ హోమం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహణ కమిటి ప్రతినిధులు తెలిపారు. చండీహోమాన్ని వేదపండితులు అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలోభాగంగా ఈ హోమాలను వైభవంగా నిర్వహించారు. రెండోరోజు ఆదివారం టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగారాజుతో పాటు మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకుకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పల నాయుడు, ఎస్ సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మాజీ సర్పంచ్ తాడ్డి సత్యనారాయణ,గురాన అసిరినాయుడు, కోటపాటి తిరుపతిరావు తదితరులు ఆలయానికి వెళ్లి రాజరాజేశ్వరిని దర్శించుకుని అర్చకులనుంచి ఆశీర్వాదం అందుకున్నారు. దేవునినెలివాడ, రామతీర్థం, తంగుడుబిల్లి, దన్నానపేట తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాలి



**గంట్యాడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**
జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాలని పెంచాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్‌నాయుడు అన్నారు. మండల కేంద్రమైన గంట్యాడలో గల పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని అడిగేవారు గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఇటువంటి దుర్మార్గమైన పాలన రాష్ట్రంలో ఎన్నడూ చూడలేదని అన్నారు. చంద్రబాబు నాయుడు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిని గెలిపించేందుకు కార్యకర్త అంతా సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లు విజయకుమార్, రంధి చిన్న రామునాయుడు, బూడి గాంధీ, వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఉయ్ లవ్ యు ఫౌండేషన్ కృషి అభినందనీయం




**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త) :**
సమాజ హితం కోసం ఇంటర్నేషనల్ ఉయ్ లవ్ యు ఫౌండేషన్ చేస్తున్న కృషి ఎంతైనా అభినందనీయమని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకులు జి.ఈశ్వర్ కౌశిక్ అన్నారు. ఆదివారం నగరంలోని రెవిన్యూ హోమ్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సంస్థ ఆధ్వర్యంలో 534వ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. కరోనా సమయంలో, వేసవిలో రక్తదానం ఇవ్వడానికి ఎవ్వరు ముందుకు రాని పరిస్థితులలో సమస్యను గుర్తించిన డిప్యూటీ స్పీకర్, విజయనగరం నియోజకవర్గ శాసన సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి పార్టీ శ్రేణులను, రక్త నిధి కేంద్రాల ప్రతినిధులను సమన్వయపరచి మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, 1680 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల స్ఫూర్తితో అవసరం ఉన్న ప్రతిసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్నారన్నారు. అంతర్జాతీయ ఉయ్ లవ్ ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విజయనగరంలో వారి సేవలు మరింత విస్తృత పరచాలన్నారు. తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలను ఆయన అభినందించారు. నిర్వాహకులు ఈశ్వర్ కౌశిక్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ కెఆర్‌డి ప్రసాద్, కార్యదర్శి సత్యం, సంస్థ సీఈవో బి.రామ్‌గోపాల్, జయశంకర్, రమేష్, డేవిడ్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలిపల్లి పైడితల్లి అమ్మవారి పోస్టర్ విడుదల



**భోగాపురం, ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త) :**
మండలంలోని పోలిపల్లి గ్రామంలోని పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా పోస్టర్‌ను గ్రామ మాజీ సర్పంచ్ కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం విడుదల చేశారు. మార్చి 5వ తేదీ నుంచి అమ్మవారి పండుగ జరగనున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కర్రోతు బంగార్రాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణతో పాటు పార్టీ నాయకులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతివాడ పెద్ద శంకర్, మండల పృథ్వీరాజ్, మామిడి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు వయోపరిమితి పెంపుపై హర్షం



**విజయనగరం, ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త) :**
రాష్ట్రంలో అగ్రవర్ణ పేదల అభివృద్ధి సంక్షేమం కోసం ఈ కథనం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లను ఐదేళ్లు పొడిగించడం, ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీపడే అభ్యర్థు లకు వయోపరిమితిని ఐదేళ్లు సడలించడం హర్ష నీయమని ఓసి సంక్షేమ సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సత్తి అచ్చిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు అవకాశం కల్పించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తున్నప్పటికీ ఏ రాష్ట్రం వయోపరిమితిని సడలించలేదని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ఇక నుండి వెలువడే అన్ని ప్రభుత్వ పోటీ పరీక్షలకు ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు వయోపరిమితిని 34 నుంచి 39 సంవత్సరాలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడంతో వేలాది మంది నిరుద్యోగ ఓసి అభ్యర్థులు లబ్ది పొందే అవకాశం ఉందని తెలిపారు. కాపు, రెడ్డి, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, కమ్మ, కార్పొరేషన్‌లను ఈడబ్ల్యూఎస్ శాఖ పరిధిలోకి తీసుకురావడం శుభ పరిణామమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల నిబంధనలను రాష్ట్రంలో సరళతరం చేసి 8 లక్షల రూపాయల ఆదాయ పరిమితిని మాత్రమే పరిగణలోకి తీసుకునేలా ఉత్తర్వులు ఇవ్వడం నిరుపేద ఓసీలకు మేలు చేస్తుందని ఈ విజయనగరం జిల్లాలో ఈడబ్ల్యూఎస్ వయో పరిమితి సడలింపు వల్ల అనేక మందికి మేలు కలుగుతుందని తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
సోమవారం, 27 ఫిబ్రవరి 2023

# ఎక్కుపెట్టిన రాజకీయం

## గురి తప్పిన 'రామ'బాణం

## నగరపాలక సంస్థలో హాట్‌టాఫిక్




**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**
జిల్లామంత్రి బొత్స సత్యనారాయణ సిఫార్సుతో గత ఏడాది మే 18వ తేదీన కమీషనర్‌గా వచ్చిన రెడ్డి శ్రీరాములు నాయుడు ప్రభావం నగరపాలక సంస్థపై రానురాను మసకబారుతుంది. వివిధ శాఖల్లో పని చేసిన సమయంలో సమర్థ వంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న శ్రీరాములునాయుడు విజయనగరం కమీషనర్‌గా అనుకున్న రీతిలో పాలన సాగించలేకపోతున్నారనే ప్రచారం జరుగుతోంది. కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరిం చిన మొదట్లో ఉద్యోగుల పనితీరుపై బాణాలు ఎక్కుపెట్టిన శ్రీరాములునాయుడు క్రమేపీ పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రాజకీయ నాయకుల జోక్యం పెరగడంతో పాలనపరమైన వ్యవహారాల్లో అనుకున్నస్థాయిలో మార్పులు తీసుకురాలేకపోయారని నగరపాలకసంస్థలో హాట్‌టాఫిక్‌గా మారింది. వాస్తవానికి విజయనగరం నగరపాలక సంస్థలో అధికారులు, ఉద్యోగుల పనితీరు అస్తవ్యస్థంగా ఉందన్న విషయం జగమెరిగిన సత్యం. గత కొన్నేళ్ళ నుంచి అన్నీ విభాగాల్లోను నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. పరిపాలన కూడా గాడి తప్పింది. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థను గాడిలో పెట్టేందుకు మంత్రి బొత్స సత్యనారాయణ ఏరికోరి కమీషనర్‌గా శ్రీరాములునాయుడు తీసుకువచ్చారు. సహకార శాఖ నుంచి డిప్యుటేషన్‌పై గత ఏడాది మే 18వ తేదీన నగరపాలక సంస్థ కమీషనర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. కమీషనర్‌గా వచ్చిన మొదట్లో నగరపాలనపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆయన ఆ తరువాత మీతిమీరిన రాజకీయ జోక్యంతో ప్రక్షాళన దిశగా అడుగులు వేయలేకపోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పాలకవర్గ సభ్యులతో అంటీముట్టనట్లుగా ఉంటున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కమీషనర్ తీసుకుంటున్న కొన్ని పాలనాపరమైన నిర్ణయాలకు బ్రేకులు పడుతున్నాయి. అన్నీ విభాగాల పనితీరును మెరుగుపర్చేందుకు, ప్రక్షాళన చేసేందుకు చేపట్టిన అంతర్గత బదిలీలను అంతంతమాత్రంగానే చేపట్టారు. జూనియర్ అసిస్టెంట్‌లను కదిపి, సీనియర్ అసిస్టెంట్‌ల జోలికి వెళ్ళకపోవడం అప్పట్లో అనేక విమర్శలకు దారితీసింది.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన జెడ్పీ చైర్మన్



**చీపురుపల్లి, ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త) :**
శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 25వ జాతర మహోత్సవ సందర్భంగా సొంత నిధులతో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఆహ్వానపు వాలీబాల్ పోటీలను విజయనగరం జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించారు. రాష్ట్ర స్థాయిలో 6 జిల్లాల నుండి విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, యానాం జిల్లాల నుండి ఆహ్వానపు వాలీ బాల్ పోటీలకు హాజరైన ఆటగాళ్లకు ఆయన అభినందనలు తెలియజేశారు. వాలీ బాల్ పోటీలలో మొదటి బహుమతి రూ.30,000, రెండవ బహుమతి రూ.25,000, మూడవ బహుమతి రూ.20,000, నాల్గవ బహుమతి రూ.15,000, ఐదవ బహుమతి రూ.10,000, ఆరవ బహుమతి రూ.5000గా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గ పరిశీలకులు సూర్యనారాయణ రాజు, మండల వైసీపీ సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, మండల వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, గరివిడి మండల మీసాల విశ్వేశ్వరరావు, వలిరెడ్డి లక్ష్మణ్, రేవళ్ళ సత్తిబాబు, చీపురుపల్లి, గరివిడి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పట్టభద్రుల అభ్యర్థి చిరంజీవినీ గెలిపించాలి



**విజయనగరం, ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త) :**
టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు ఆదేశాలు మేరకు విజయనగరం జిల్లాలో టీడీపీ నాయకులు ఇనుగంటి రాకేష్ శర్మ అధ్వర్యంలో నగరంలో 2,3,4 వార్డులలో టిడిపి పట్టభద్రుల అభ్యర్థి వేపాడ చిరంజీవినీ మొదట ప్రాధాన్యత ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని ప్రతి ఒక్క ఇంటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాకేష్ శర్మ మాట్లాడుతూ చిరంజీవి మంచి విద్యావేత్త అని, అలాంటి వ్యక్తిని చట్ట సభలకు మనం పంపిన యెడల ఖచ్చితంగా నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగల జీతాల సమస్యలు అదేవిధంగా పెంక్షన్ దారులకు వారికి రావలసిన రాయితీలు ప్రోత్సాహకాలు సకాలంలో వచ్చే విధంగా మన గొంతుగా చట్ట సభలో పోరాడుతారని అందుచేత చిరంజీవి గెలుపు ఒక చారిత్రక అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంధగిరి శ్రీనివాస, మర్ల రవి కుమార్, చల్లపిల్లి విశ్వేశ్వర శర్మ తదితరలు పాల్గొన్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సలో ఎస్.కోట బాలుడికి స్థానం



**శృంగవరపుకోట, ఫిబ్రవరి (ప్రభాత వార్త) :**
శృంగవరపుకోట పట్టణానికి చెందిన తేతల భాను ప్రకాశ్‌రెడ్డి, సాయి శివానీల కుమారుడు తేతల సంజీవ్ రెడ్డి(4)కి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సలో చోటు లభించింది. 30 సెకన్లలో దేశంలోని 28 రాష్ట్రాల పేర్లను రాజధానులతో సహా చెప్పడం ద్వారా సంజీవ్ అర్హత సాధించాడు. ఈ మేరకు సంజీవ్‌ను అభినందిస్తూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స నుంచి ధ్రువపత్రం, బంగారు పతకం, పుస్తకం, కలం బహుమతిగా అందజేశారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సలో చోటు సాధించిన సంజీవ్‌ని స్థానికులు, నాయకులు అభినందించారు.







# అంగరంగ వైభవంగా అమ్మవారి జాతర ప్రారంభం

**చీపురుపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్ర కల్పవల్లి, చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి 25వ జాతర మహోత్సవం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. చీపురుపల్లి మండల పరిధిలోని గ్రామాలతో పాటు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ కుటుంబ సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. చీపురుపల్లి ఎంపిపి ఇప్పిలి వెంకట నర్సమ్మ, అనంతం, జడ్పీటీసీ సభ్యురాలు వలిరెడ్డి శిరీష, శ్రీనివాస నాయుడు, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ జనార్ధన్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మీసాల వరహాలనాయుడు, మాజీ సర్పంచ్ మీసాల సరోజినీ దంపతులు కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు.



తరలి వచ్చిన భక్తులకు అనుగుణంగా ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. చీపురుపల్లి పట్టణం అంతా అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి జాతర మహోత్సవం మూడు రోజుల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున అమ్మవారికి నేత్రోత్సవం నిర్వహించారు. అనంతరం పాలధారోత్సవం జరిగింది. భక్తులు తెల్లవారు జామున నుంచే అమ్మవారి దర్శనం కోసం క్యూ కట్టడంతో భక్తులతో ఆలయం కిటకిటలాడింది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి మంగళ వాయిద్యాలతో అమ్మవారి ప్రభ జాతర మహోత్సవం అమ్మవారి నిలయమైన అడ్డురి వారి వీధి నుంచి కస్పావీధి, పిల్లపేట, చిలుకూరివీధి, గవిడివీధి మీదుగా మంగళ వాయిద్యాలతో పట్టణంలో వైభవంగా నిర్వహించి ఆలయానికి చేరింది. యాత్రకు తరలి వచ్చే భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకున్నట్టు ఆలయ కమిటీ, అధికారులు తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సుమారు ఆరు వందల మంది అధికారులు, సిబ్బందితో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :**

జాతర మహోత్సవానికి వచ్చే భక్తులను, యాత్రికులను అలరించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం జగన్నాథరావు బృందంతో భామాకలాపం భాగవతం కార్యక్రమం, దుర్గకళా నాట్యమండలిచే హరిశ్చంద్ర నాటకం అంధులచే సినీ సంగీత విభావరి స్వరాభిషేకం, రేలా రే రెలా, డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు అలరించాయి.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

## శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం, ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త) :**

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం ద్వారకా తిరుమలలో జరిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ట్రస్ట్ ప్రమాణ స్వీకార సభలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సభలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు బొండాడ రామ్మోహన్‌రావు (రాంపండు) సమాజ సేవ కొరకు పరితపించే వ్యక్తి అని, ఇటువంటి వ్యక్తులు ఉంటే ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేయొచ్చన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన సాగిస్తున్నారని, అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందరి కలలు సాకారం చేసే విధంగా ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్యవైశ్యులకు ఇస్తున్న ప్రాముఖ్య తను ఆర్యవైశ్యులు గుర్తించాలన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయాలలో మరింత చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి రాష్ట్రంలో అనేక పదవులు ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఆర్యవైశ్యుల మనోభావాలకు ఇబ్బందికరమైన చింతామణి నాటక ప్రదర్శన నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఆర్యవైశ్యుల పట్ల ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు నిర్వాహకులు కోలగట్లకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయం అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, వాసవి ఆలయ నిర్మాణదాత సోము ప్రసాదరావు, సినీ నిర్మాత రామ సత్యనారాయణ, పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు రంగ ప్రసాద్, వాసవి కన్యకా పరమేశ్వర కాలేజీల అధ్యక్షులు గ్రంధి సత్యనారాయణ, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తరలింపులో పట్టుబడ్డ వాహనాలు వేలం

**మక్కువ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

మండలంలో నాటుసారా అక్రమంగా తరలింపులో పట్టుబడ్డ వాహనాలను సోమవారం వేలం వేయనున్నట్లు ఎస్.ఐ పైడిరాజు తెలిపారు. 14 ద్విచక్ర వాహనాలు ఒక ఆటోను వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనాలి అనుకునే వారు సోమవారం ఉదయం 10 గంటలకు తమ ఆదార్‌కార్డును తీసుకుని హాజరవ్వాల్సిందిగా తెలియజేశారు.

# అబ్బుర పరిచిన సైన్స్ ఎగ్జిబిషన్

**బొబ్బిలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**



స్థానిక శ్వేతాచలపతి సంస్థానం ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన ఆహుతులను అబ్బుర పరిచింది. విజ్ఞాన ప్రదర్శనను పట్టణం ,గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు,ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. విద్యార్థుల నైపుణ్యం ఒకింత ఆలోచింప జేసింది. ఈ ప్రదర్శనలో మొత్తం 937 ప్రోజెక్టులు విద్యార్థులు తయారు చేశారు. ఈ ప్రాజెక్టులో రోబోటిక్స్, ఆర్టిఫిషల్ ఇంటలజెన్సీ,మార్స్ రోవర్, మెకనమ్ రోబోట్,కాడియాఫడ్ రోబోట్,స్మార్ట్ డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్, డైనోసార్, ఆనకొండ ఎవిన్యూషన్ ఆఫ్ హ్యూమన్ బీయింగ్, అగ్ని-1, ఆకాస్ మిసైల్స్ తదితరాలు విద్యార్థులు ప్రదర్శించినవి చూసి ప్రముఖులు అబినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రాన్సిస్‌జార్జ్‌కు పలువురు అభినందనలు తెలియజేసారు.

# మురుగునీరు కాలువపై పలకలు తొలగింపు



**గజపతినగరం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

నియోజకవర్గ కేంద్రమైన గజపతి నగరంలోని కోవెలవీధిలో మురుగునీరు కాలువపై పలకలను తొలగించారు. కాలువపై పలకలు వేయడం వల్ల మురుగునీరు పోయేందుకు ఇబ్బందిగా ఉందని ఆ వీధి ప్రజలు పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీంతో పంచాయతీ కార్య నిర్వాహణ అధికారి మంత్రి రమణ, మురుగునీరు పోయేందుకు అడ్డంగా ఉన్న పలకలను తొలగించి సమస్యను పరిష్కరించారు.

# కనకమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



**చీపురుపల్లి, ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త) :**

చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని విజయ నగరం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా కబడ్డీ అసోసి యేషన్ అధ్యక్షులు జి.ఈశ్వర్ కౌశిక్, నెల్లిమర్ల నియోజకవర్గం శాసన సభ్యులు బడిగొండ అప్పలనాయుడు తనయుడు బడుగొండ మణిదీప్ దంపతులు అభిలశించారు. ఆదివారం అమ్మవారిని వీరు దర్శించుకున్నారు. వీరికి బెల్లాన వంశీతో పాటు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## – ఎమ్మెల్సీ రఘురాజు

**శృంగవరపుకోట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**



ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. ఎస్.కోట మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలనుంచి వచ్చే ప్రతీ ఫిర్యాదులకు అధికారులు స్పందించాలని సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. ఇక జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు వేగ వంతం చేయాలని వచ్చే మార్చినెలలో జరగనున్న సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆయన గృహనిర్మాణ శాఖాధికారులకు సూచించారు. అలాగే వైఎస్సార్ జగనన్న శాస్వత భూహక్కు భూరక్ష పథకం కింద నిర్వహిస్తున్న భూరీసర్వే కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పక్కగా నిర్వహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో బాగంగా పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు సర్పంచ్, ఎంపీటీసీలు మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలలో బిల్లులు చెల్లింపుల్లో జాప్యం జరుగుతుందని కొన్ని జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాల్లో కొందరు లబ్దిదారులు అక్రమాలకు పాల్పడుతున్నారని హౌసింగ్ అధికారులు దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్‌ఎంపీపీలు ఇందుకూరి సుధారాజు, పినిశెట్టి వెంకటరమణ, తహశీల్దార్ శ్రీనువాసరావు, ఎంపీడీవో శేషుబాబు, ఈఓపీఆర్డీ శ్రీనువాసరావు, పలుశాఖల అధికారులు, సర్పంచ్, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి

# చిరంజీవిరావు విజయానికి కృషి చేయాలి

## – పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ బంగార్రాజు

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**



ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకు ఒకటో ప్రాధాన్యం ఓటు వేసి విజయానికి భాగస్వాములు కావాలని టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు కోరారు. టిడిపి అభ్యర్థి చిరంజీవిరావు తరపున పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని తంగుడుబిల్లిలో ఆదివారం ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త వచ్చే నెల 13వ తేదీన జరుగునున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ వరకు కష్టించి పనిచేయాలని అన్నారు. పట్టభద్రులను కలుసుకుని వారికి అవగాహన కల్పించాలని అన్నారు. చిరంజీవి రావు గెలుపు కోసం ప్రతిష్టగా తీసుకోవాలని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాలు లేవని, గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేసిన నిరుద్యోగ భృతి ఈ ప్రభుత్వం నిలిపివేసిన అంశాలను పట్టభద్రులకు వివరించాలని అన్నారు. టిడిపి అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బంగార్రాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌లతో పాటు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, రైతు విభాగం కార్యదర్శి తాడ్డి సత్యనారాయణ, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, తెలుగు యువత మండల కమిటి అద్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, తంగుడుబిల్లి ఎంపీటీసీ చందక చిన్నంనాయుడు, మాజీ సర్పంచ్ కురిమినేని వెంకటరమణ, గురాన అసిరినాయుడు, కోటపాటి తిరుపతిరావు పాల్గొన్నారు.

# ప్రజ్ఞా వికాస్ పరీక్షకు స్పందన



**విజయనగరం, ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త) :**

ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆది వారం జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రజ్ఞా వికాస్ పరీక్షకు విశేష స్పందన లభించింది. నగరంలోని కస్పా హైస్కూల్లో ప్రశ్న పత్రాన్ని వన్‌టౌన్ సిఐ బి.వెంకటరావు, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరావు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు పోరాటాల్లోనే కాకుంటే, ఇలా విద్యార్థులకు ఉపయోగకరమైన పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నేటి పరుగుల ప్రపంచంలో ఎవరి పనులు వారు చూసుకుంటున్న తరుణంలో సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులకు కితాబిచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్‌రావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులలో భయాన్ని పోగొట్టడం, వారిలో టాలెంట్‌ని వెలికితీయడం కోసం ఏటా ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞా వికాస్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 200 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు దాదాపు పదివేల మంది విద్యార్థులు హాజరైనట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.5 వేలు, 3 వేలు, 2 వేలు చొప్పున నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. పరీక్షను విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్‌చంద్ర పట్నాయక్, గురజాడ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ శ్రీనివాస్ మాస్టార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు సిహెచ్ రామకృష్ణ, ఎం.సౌమ్య, పట్టణ కార్యదర్శి పి.రమేష్, నాయకులు లావణ్య, సంధ్య, కిరణ్, వెంకటరమణ పాల్గొన్నారు.

# ఘనంగా రావాలమ్మకి పూజలు



**కొత్తవలస, ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త) :**

మండలంలోని కొత్తసుంకర పాలెం గ్రామంలో గ్రామ దేవత రావాలమ్మ తల్లి పండగను ఆదివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆరాధ్య దైవంగా భావిస్తున్న రావాలమ్మ తల్లికి పసుపు కుంకుమలు అమ్మవారికి సమర్పించారు. తెల్లవారుజాము నుండి అమ్మవారికి పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే గ్రామస్తులు భక్తులతో తీన్మార్ డబ్బులు భాజా భజంత్రీలు మేళతాళాలతో మందు గుండు సామగ్రితో రంగ రంగ వైభవంగా ఊరేగింపుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ఆచారాలు ప్రకారం అమ్మవారికి మహిళలు బిందులతో తీసికొని నీరుతో ముంచెత్తారు. దారి పొడవునా అమ్మవారికి నీలతో కాళ్లు కడుగుతూ భక్తి భావాన్ని చాటుకున్నారు. అమ్మవారికి సారే సారి చీరలతో పసుపు కుంకాలతో గ్రామస్తులందరూ కలిసి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం ఉదయం నుండి పలు ప్రాంతాల్లో నుండి వచ్చిన భక్తులు, బంధువులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ ఉత్సావంలో గ్రామ చెందిన పెద్దలు పిఎస్ఎస్ పాత్రుడు, లంక సోములకొండ కర్రి వరహాలు, పెదిరెడ్ల శ్రీనివాసరావు, పెదిరెడ్ల రాజేష్, పెదిరెడ్ల నాగేశ్వర రావు, లంక వెంకటరమణ, పెదిరెడ్ల సూర్యనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాగొంతుకైన రమాప్రభను గెలిపించండి

**పార్వతీపురంరూరల్ (ప్రభాత వార్త) :**



పెద్దల సభలో ప్రజాగొంతుకై ప్రజా సమస్యలను చట్టసభల్లో ప్రజావాణి వినిపిస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, సంఘాలు బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ కోరడ్ల రమాప్రభను గెలిపించాలని సిఐటియు ఉపాధ్యక్షులు రెడ్డి వేణు పిలుపునిచ్చారు. మండలంలోని సూడిగాం, బందలుప్పిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, కార్మిక, కర్షక, ఉపాధ్యాయ సంఘాలు బలపర్చిన పట్టభద్రుల అభ్యర్థి పెద్దల సభకు తొలిత మహిళా పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేయడంతో మంచి ఆదరణ లభిస్తుందన్నారు. డాక్టర్ రమాప్రభ సామాజిక కార్యకర్తగా ప్రజల్లో ఉంటూ ప్రజలకు ఆర్థిక, సామాజిక చైతన్యాన్ని కలిగిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. పాలక, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రలోభాలు చూపి వేయించుకొని గెలిచిన మరుక్షణమే వారి వ్యాపార అభివృద్ధిపై దృష్టి మల్లుతుందో తప్ప, నిరుద్యోగం, ఉద్యోగుల, ప్రజా సమస్యలు వారికి కనబడవన్నారు. అందుకనే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ రమాప్రభకు ఓటేసి వెనుకబడ్డ ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధనకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్.పోలినాయుడు, నాగేశ్వరరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న మడ్డువలస ప్రాజెక్టు







**వంగర, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

మడ్డువలస ప్రాజెక్టులో నీరు తగ్గిపోవడంతో ఎండిపోతుంది. నీరు పూర్తిగా విడచి పెట్టకముందునే ప్రోజెక్టు లోపల భాగం కొంతమేర ఇప్పటికే ఎండిపోగా,కాల్వల నుండి కొంత వరకూ నీటిని అది కారులు చర్యలు చేపట్టి నట్లు చేయటంతో డ్యాంలో నీరు అడుగంటికి పోతోంది.ప్రాజెక్ట్ ప్రారంభం నుంచి ఇంతవరకూ ప్రాజెక్ట్ ఎండిపోవటం బహుశా ఇదే ప్రప్రథమంగా చెప్పకతప్పదు.ప్రోజెక్టును 2000 సంవత్సరంలో పూర్తిచేసిన తరువాతను పంట పొలాలకు నీరందిస్తున్నారు. నాటి నుంచి నేటి వరకూ అత్యవసర పరిస్థితుల్లో ఒక పర్యాయం ప్రాజెక్టులో నీటినంతటిని ఒకే ఏడాది పూర్తిగా బయటకు వదలిపెట్టారు. ఆనాడు ప్రాజెక్టులో నీటిమట్టం పూర్తిగా విడచి పెట్టటం వల్ల అప్పట్లో పూర్తిగా ఎండిపోయింది. కాని నేడు అదేవిధంగా నీరు గేట్లు ఎత్తటం కాకుండా కాల్వల ద్వారా భారీగా విడచిపెట్టటం వల్లను ఆ ప్రాజెక్టులో నీటిమట్టం దారుణంగా తగ్గిపోవటంతో ఎక్కడి, కక్కడే ప్రాజెక్టు లోపల ఎండిపోవటం కనిపిస్తోంది. మడ్డువలస నీటిమట్టం అడుగంటికిపోవటానికి వర్షాభావ పరిస్థితులు ఒక కారణం. కాగా, నిత్యం ప్రాజెక్టులోని ప్రధాన రెగ్యులేటర్‌లోని 11 గేట్లలో ఆరు గేట్లు వరకూ లీకులు కూడా పెద్ద కారణంగా చెప్పాలి. ఇప్పటికైనా అధికారులు డ్యాం మరమ్మతులకు చేపట్టాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు.

# వన్యప్రాణులను పరిరక్షించాలి

## రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త




వన్యప్రాణులను పరిరక్షించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్నేక్ సేవర్ సొసైటీ వెబ్సైట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష సర్పాలను కాపాడడంతో పాటు,




వాటివలన ప్రజలకు హాని కలగకుండా చూస్తున్న రొక్కం కిరణ్‌కుమార్‌ను అభినందించారు. ఇళ్లలోనూ పరిశ్రమల పరిసర ప్రాంతాలలోనూ సంచరిస్తున్న విష సర్పాలను పట్టుకోవడంలో కిరణ్‌కుమార్ ఆరు తేరి ఉన్నాడని అని చెప్పారు. సొసైటీసేవలను మరింత విస్తరించడానికి వెబ్ సైట్‌ను ప్రారంభించడం ముదావహమని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లిఖార్జున

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



సాగర తీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతిఒక్కరూ తమవంతు సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున అన్నారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో నగరంలోని



సముద్రతీర ప్రాంతాలను పరిశుభ్రం చేసే కార్యక్రమలో భాగంగా సాగర్‌నగర్ బీచ్‌లో సాగర స్వచ్ఛత 10వ విడత బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ డా. ఏ.మల్లిఖార్జున ప్రారంభించారు. 10వ విడత బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని సాగర్‌నగర్ వద్ద నిర్వహిస్తున్నామని ఇప్పటికే విశాఖలో 9 విడతలుగా బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలను కొనసాగించామన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్, జి-20 సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతినెల క్రమం తప్పకుండా బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేస్తున్నామని చెత్తాచెదారాలను సేకరించి సద్వినియోగం చేస్తున్నామన్నారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు బీచ్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ వేలీ స్కూల్ విద్యార్థులు డైట్ విద్యార్థులు ఫారెస్ట్ రెవెన్యూ, జివిఎంసి, ఎన్ సిసి, విఎంఆర్డిఏ శాఖల సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శ పుణ్యదంతులు కె.విశ్వనాథ్ సతీమణి కన్నుమూత

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



కళాతపస్వి కె.విశ్వనాథ్ ఇంట మరో విషాదం చోటుచేసుకుంది. విశ్వనాథ్ సతీమణి జయలక్ష్మి (86) కన్నుమూశారు. తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను ఆసుపత్రికి తరలించగా కొద్దిసేపటికే తుది శ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. దర్శకుడు విశ్వనాథ్ ఫిబ్రవరి 2న మరణించిన విషయం తెలిసిందే. విశ్వనాథ్ చనిపోయిన 24 రోజులకే ఆయన సతీమణి మరణించడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# క్రోమా ప్రత్యేక రాయితీ అమ్మకాలు ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, టాటా గ్రూప్‌కు చెందిన క్రోమా తమ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న సమ్మర్‌సేల్‌ను ప్రకటించింది. ఇది వినియోగదారులకు విస్తృతశ్రేణి ఎయిర్ కండీషనర్లు రూమ్ కూలర్లు రిఫ్రిజిరేటర్లు పై 45 శాతం వరకూ తగ్గింపు వరకు తగ్గింపును వినియోగదారులు ఈ సమ్మర్ సేల్‌లో భాగంగా పొందవచ్చు. క్రోమా ఇప్పుడు విస్తృతశ్రేణి ఎయిర్ కండీషనర్లను ఎంచుకునేందుకు పరిచయం చేసింది. వినియోగదారులు 350కు పైగా ఏసీలు 450కు పైగా రిఫ్రిజిరేటర్లును ఎక్స్ఛేంజ్ అప్‌గ్రేడ్ ప్రయోజనాలు క్యాష్‌బ్యాక్ ఆఫర్లు, 18 పులల ఈఎంఐ అవకాశాలతో పొందవచ్చు స్ప్లిట్‌ఏసీలు కేవలం 27,990 రూపాయల నుంచి ప్రారంభమైతే రూమ్ కూలర్లు 5,990 రూపాయల, క్రోమా ఫ్రాస్ట్ ఫ్రీ రిఫ్రిజిరేటర్లు 21,990 రూపాయలతో ప్రారంభమవుతాయని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

# శోభాయాత్రతో ముగిసిన ఎలయన్స్‌క్లబ్ అంతర్జాతీయ సదస్సు

జగదాంబ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త




అసోసియేషన్ ఆఫ్ ఎలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నగరంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఎలయన్స్ అంతర్జాతీయ సదస్సు ఆదివారం బీచ్‌రోడ్డులో వైఎంసిఎ నుంచి కాళీమాత గుడి వరకు నిర్వహించిన సమైఖ్యత శోభాయాత్రతో ఘనంగా ముగిసింది. ఈ ర్యాలీలో నేపాల్, శ్రీలంక, ఫిలిప్పైన్స్ తదితర దేశాలు, ఆయా రాష్ట్రాలకు సంబంధించిన ఎలయన్స్ ప్రతినిధులు వారి సంస్కృతి సాంప్రదాయాలతో ర్యాలీలో పాల్గొని సమైఖ్యతా భావాన్ని చాటుకున్నారు. అనంతరం వుడా చిల్డ్రన్స్ ఎరీనా ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో అంతర్జాతీయ అధ్యక్షులు విఎం రావు, పూర్వ అధ్యక్షులు వి.తిరుపతిరాజు వీరితో పాటు అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి గాను జిల్లాస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఎలయన్స్ డిస్ట్రిక్ట్ సంస్థలు వాటికి సంబంధించిన ఆయా శాఖల సంస్థల ప్రతినిధులు చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలను గురించి వివరించారు. సభ్యులంతా ఏకత్రాటిపై ఎలయన్స్ ఉన్నతికి పాటుపడాలన్నారు. 30 వేల మందికి పైగా సభ్యులు కలిగిన మన సంస్థ వచ్చే ఏడాది నాటికి అందరి సహకారంతో అత్యధిక సభ్యత్వ నమోదు కల్గి ఉండాలన్నారు. ఈ సందర్భంగా గత ఏడాది విశేష కృషిచేసిన వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా వచ్చే ఏడాదికి ఉన్నత పదవులను అలంకరించబోయే వారిని సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలయన్స్ అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు టి.పి.గాంధీ, డా.పి.శాంతమ్మ, అనూప్‌మిట్టల్, కులదీప్‌సింగ్, కె.రంగారావు, పంకజ్ శ్రీవాత్సవ, మాతవనన్, ఆర్కే వాత్సవ, అంతర్జాతీయ కన్వెన్షన్ ప్రతినిధులు మట్టపల్లి విశ్వేశ్వరరావు, మీడియా ఇన్‌చార్జి ఎం.వి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం

## ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం 14వ వార్డు పోర్టు స్టేడియం, రాకెట్ పార్క్, 54వ వార్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ 3స్టార్ వాకర్స్ క్లబ్ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, 14, 54 వార్డుల కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు, చల్లా రజిని ఈశ్వరరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీస్, రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు, స్టాడింగ్ కమిటీ



మెంబర్ బర్కత్ అలీ, కార్పొరేటర్లు పి ఉషశ్రీతో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ప్రచారం నిర్వహించారు. మార్చి 13న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి సురేష్‌బాబు, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, సీనియర్ నాయకులు దేముడుబాబు మాస్టర్ మాజీ కార్పొరేటర్ కె వెంగలరావు వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి పీలా వెంకటలక్ష్మి, కె పి రత్నాకర్ జిల్లా యూత్ ప్రెసిండెంట్ ఆళ్ళ శివగణేష్, డైరెక్టర్లు నూకరాజు, రాయుడుశ్రీను, సీనియర్ నాయకులు చిరంజీవి, బొడ్డేటి కిరణ్, రాఘవల, బి గోవింద్, సునీల్ బల్ల శ్రీను, లంక భాస్కర్ చిన్న బల్లిరెడ్డి మహిళలు కార్యకర్తలు స్లీపర్ పార్క్ సమితి సభ్యులు వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం దంత కళాశాలలో మైక్రో వాసుక్యులర్ వర్క్‌షాప్

## కాలి ఎముకతో కింద దవడ పునర్నిర్మాణం

రుషికొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి మాక్సిల్లో ఫెషియల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా సూక్ష్మ రక్తనాళాల చికిత్స విధానాలపై దంత వైద్యులకు నిర్వహిస్తున్న వర్క్‌షాప్ ఆదివారం ముగిసింది. చెన్నైలోని సవితా దంతవైద్య కళాశాల రీకనస్ట్రక్టివ్ సర్జరీ, అంకాలజీ విభాగం అధిపతి డాక్టర్ సెంధిల్ మురుగన్ ఆధ్వర్యంలో దంత వైద్యులకు సంబంధిత అంశాలపై అవగాహన కలిగించారు. అలాగే కింద దవడ దెబ్బతినిన రోగికి కాలి ఎముక నుంచి తీసిన భాగాలతో దవడను తిరిగి పునర్మించే అరుదైన చికిత్సను గీతం వైద్య కళాశాల ఆపరేషన్ థియేటర్ నుంచి తెరపై వైద్యులకు ప్రత్యక్షంగా గమనించే ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి దంత వైద్యులు హాజరైన ఈ వర్క్‌షాప్ ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గీతం దంత కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సీతారామరాజు ఓరల్ సర్జరీ విభాగం అధిపతి, ఫ్యాకల్టీ సభ్యుడు డాక్టర్ ఎన్‌వివి సత్యభూషన్ హాజరై డాక్టర్ సెంధిల్ మురుగన్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

# పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త




జి 20 సమావేశాలతో పెరగనున్న భారతప్రతిష్ట పిఆర్ఎస్ఐ సమావేశంలో ఆర్థిక నిపుణులు అభివృద్ధి చెందుతున్న దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలకు మధ్య వారిదిగా ఉంటూ ప్రపంచ ఆర్థిక గమనంలో కీలక పాత్ర పోషిస్తున్న భారతదేశం త్వరలో ఆతిద్యం ఇవ్వనున్న జి 20సమావేశాల ద్వారా తమ ప్రతిష్ట ను మరింతగా పెంచుకోనున్నదని ప్రముఖ ఆర్థిక, అంతర్జాతీయ నిపుణురాలు గీతం విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధా రఘురామ పాత్రుని పేర్కొన్నారు. భారత ప్రజా సంబంధాల సంఘం (పిఆర్ఎస్ఐ) ఆధ్వర్యంలో ఆదివారం ఒక ప్రముఖ హోటల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జి 20 భారతదేశ పాత్ర అవకాశాలు అనే అంశంపై ఆమె ప్రసంగించారు. కోవిడ్ ఉక్రెయిన్ యుద్ధం వంటి అంశాల వల్ల ఆహార, ఇంధన సరఫరాల వ్యవస్థలు విచ్ఛిన్నమయ్యాయని ఈ స్థితిలో అటు సంపన్న దేశాలతో ఇటు వర్ధమాన దేశాలతో సత్సంబంధాలు ఉన్న భారతదేశం నుంచి ప్రపంచం చాలా ఆశిస్తోందన్నారు. జి 20 దేశాల మధ్య గల విభేదాల వల్ల కూటమిపై సన్నగిల్లిన విశ్వసనీయతను ఈ ఏడాది దేశంలో జరిగే సమావేశాల ద్వారా భారతదేశం పునరుద్ధరించాల్సి ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. జి 20ని నిర్వహించడం దౌత్యపరమైన లాంఛనం కాదని ప్రపంచం భారతదేశంపై పెట్టుకున్న నమ్మకమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పి ఆర్ ఎస్ ఐ విశాఖ శాఖ చైర్మన్ డాక్టర్ పి ఎల్ కె మూర్తి మాట్లాడుతూ ప్రపంచ వాణిజ్యంలో 75శాతం ప్రాతినిద్యం వహిస్తున్న జి 20 కూటమి దేశాల ఈ ఏడాది సెప్టెంబర్ 9, 10 తేదీలలో దేశ రాజధాని ఢిల్లీలో సమావేశం కావడం దానికి ముందుగా దేశంలోని వివిధ పట్టణాలో 32భిన్న అంశాలపై 200 సమావేశాలు నిర్వహించడం చారిత్రాత్రకం అన్నారు. మహిళా సాధికారికత, డిజిటల్ సదుపాయాలు పర్యవరణ అంశాలు ప్రపంచ ఆహార భద్రత సాంకేతిక అభివృద్ధి అంశాలను జి 20 సమావేశాలలో చర్చించాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. పిఆర్ఎస్ఐ విశాఖ శాఖ కార్యదర్శి ఎ గోవిందరావు మాట్లాడుతూ భారతీయ వేదాల నుంచి స్ఫూర్తి పొందుతూ వసుధైవక కుటుంభకం నినాదంతో జరుగుతున్న జి 20 సమావేశాలల్లో తీసుకునే నిర్ణయాలు ప్రపంచ మానవాళి ప్రగతికి ఉపయోగపడగలవన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం డీన్ ఆచార్య డి వి ఆర్ మూర్తి, విశాఖ స్టీల్‌ప్లాంట్ జనరల్ మేనేజర్ ఆర్ పి శర్మ, గీతం విశ్వవిద్యాలయం పిఆర్ఓ ఎన్ వి నరసింహం, బివి విజయప్రసాద్, వై ప్రభాకర్, జోసెఫ్, రత్నకుమార్, వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల ప్రజా సంబంధాల అధికారులు పాల్గొన్నారు.

# నేడు విమ్స్‌లో కీళ్ళ నొప్పులపై మెగా మెడికల్ క్యాంప్

ఆరిలోవ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (విమ్స్)లో సోమవారం మెగా ఆర్థో క్యాంపును నిర్వహించనున్నట్లు డైరెక్టర్ డా॥ కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో తీవ్ర కీళ్ల నొప్పులు, దీర్ఘకాలిక నొప్పులు, నడుము నొప్పులు, వృద్ధాప్యపు నొప్పులతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. అలాగే అవసరమైన వారికి 8వేల రూపాయలు విలువ చేసే ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా థెరఫీ (పిఆర్‌పి) ఉచితంగా రోగులకు చేస్తున్నట్టు ప్రకటించారు. ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మెడికల్ క్యాంపును విమ్స్ పోర్టుకోలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# వ్యర్థపదార్థాలు తొలగించిన సంత్‌నిరంకారీ మిషన్

జగదాంబ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



సంత్‌నిరంకారీ మిషన్ విశాఖపట్నం బ్రాంచిలో ప్రాజెక్ట్ అమత్ కార్యక్రమం ఎండాడ సరస్సుపార్కు వద్ద సేవా కార్యక్రమం ద్వారా చెత్తలు తొలగించే కార్యక్రమాన్ని ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించారు. జలాశయాలలో పేర్కొన్న చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, నాచును, చెక్క వ్యర్థాలను కర్రలు, వలలతో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నిరంంకారీ మిషన్ విశాఖపట్నం బ్రాంచ్ ప్రెసిడెంట్ ప్రేమ్‌జీ, సత్యనారాయణరాజు, ఎపి సేవాదళ్ క్షేత్రయ సంచాలక్‌రవి, సంచాలక్ రాజ్వీర్ జి, పి.వి.రావు, ఎస్‌కె.ప్రసాద్, రుషికొండ, అప్పారావు, ముఖ్యఅతిధిగా జోన్2 కమిషనర్ కనకమాలక్ష్మి, వార్డు కార్పొరేటర్ అప్పారావు, కె.శంకర్రావు, రాము, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# 101వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్

## 450 మందికి పైగా కంటి పరీక్షలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన





సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 490 మంది హాజరు కాగా 475 మందికి కంటిచూపు పరీక్షించారు. ఇందులో 10 మంది చిన్నారుల కూడా వచ్చి కంటి పరీక్షలు చేయచుకున్నారు. సాధారణ చికిత్సలతో పాటుగా 322కి ఉచిత అద్దాలను అందించి మిగతా 88 మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 43 మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యలు సూచించారు. మిగిలినవారికి 102వ శిబిరానికి టోకెన్లు



ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్యశిబిరం శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిగ ఫలహారాలు భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్నర్ దొరైస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ప్రజల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇతర సిబ్బంది ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



వచ్చేనెల మూడు నాలుగు తేదీల్లో విశాఖలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ 25 దేశాల నుంచి పారిశ్రామిక



ప్రముఖులు హాజరవుతున్నారని ఈ సమ్మిట్‌లో పాల్గొనేందుకు 7,500 మంది ఇప్పటివరకు రిజిస్టర్ చేయించుకున్నారని తెలిపారు. వీరందరికీ తగిన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలోని ఉన్న వనరులు సరళీకృత ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని పారిశ్రామికవేత్తలకు వివరించడంతో పాటు పెద్దఎత్తున పెట్టుబడులు రాబట్టాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్టు జగన్మోహన్‌రెడ్డి ఆయన చెప్పారు. ఈ సమ్మిట్ ద్వారా రెండు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాబట్టాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు మంత్రి అమర్నాథ్ చెప్పారు.

# కలిసికట్టుగా పోరాడి హక్కులను సాధించుకోవాలి

## ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

జగదాంబ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



విశాఖ జిల్లా బిసి కులాల సమాఖ్య సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయం కాన్ఫరెన్స్ హాల్లో సంఘం అధ్యక్షుడు నరవ పైడిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పొన్నాడ మోహనరావు, తుమ్మిడి రామ్మోహనరావు, డైరెక్టర్లు వెంపటాపు నూకరాజు, మాజీ అధ్యక్షుడు ఆర్.రవికుమార్, కట్టమల్లేశ్వరరావు, బిసి కులాల ఐక్యత, నూతన కార్యవర్గం ఎన్నిక జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ బిసిల హక్కులను అందరం కలిసికట్టుగా పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. బిసిలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, చాలా చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. సభ్యులంతా ఒక తాటిపై నడిచి దేనినైనా సాధించుకోవచ్చున్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అదే జోరు

అగనంపూడి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

జనసేన పార్టీ జివిఎంసి 85వ వార్డు ఇన్‌చార్జి గవర సోమశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం వార్డులోచేరిన కొత్తూరు, దొంకాడ, పూడివాణిపాలెం, పినమడక కూడలిలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శివిరం వద్ద సభ్యత్వ నమోదు, రెరన్యూవల్ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యువత ఎక్కువగా క్రియాశీలక సభ్యులుగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్‌కళ్యాణ్ అనుకోని దుర్ఘటన జరిగితే జనసైనికుల కుటుంబాలకు అండగా ఉండేందుకు ఐదు లక్షల రూపాయల యాక్సిడెంటల్‌ఇన్సూరెన్స్‌తో కూడిన సభ్యత్వ కార్యక్రమం ఏర్పాటు చేశారని దీని మూలంగా గత సంవత్సరంలో ఈ వార్డులో యాక్సిడెంట్‌లో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు జనసైనికుల కుటుంబాలను ఆదుకోగలిగామని తెలియజేశారు. ఈ సభ్యత్వ నమోదుకు ఈనెల 28వ కార్యక్రమంలో కర్రి రామచంద్రరావు, దాముర్రోతు అప్పలరాజు, నీలంరమేష్‌బాబు, శీతిన నాగరాజు, దాసరి శివకుమార్, ఎ.అప్పలరాజు, దాసరి శ్రీను, మంత్రి శ్రీను, సీతన జానకీరామ్, కర్రి తరుణ్‌కుమార్, దాముర్రోతికార్తీక్ బలిరెడ్డి, అరవింద్, పి.వసంత కుమార్, సీరంశెట్టి వెంకటరావు, కళ్ళుబంటి సుధాకర్, లక్కరాజు సన్యాసిరావు, పొడుగు శ్రీనివాసరావు, గొంతున నాయుడు, లక్కరాజు రమణ, జాజుల శ్రీనివాసరావు, ఎదురిమాధవ్, సర్వసిద్ధిరవి, దల్లై జనార్ధన్, ఇల్లపు శ్రావణ్, కర్రి శ్రీను, కరణం శివాజీ, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR.
O.S.No.116 OF 2019
Between:
M/s. Shri Shri Plastic ....Plaintiff
AND
M/s. Tesasri Polymers Pvt.Ltd. ....Defendant
To
DEFENDANT
M/s. Tejasri Polymers Pvt.Ltd, Rep by its Managing Director, Plot No. 98, Industrial Park, Parwada, Vishakapatnam, Andhra Pradesh.
Please take notice that the above named Plaintiff had filed the above Suit in O.S.No.116 of 2019 for recovery of an amount of **Rs.16,82,091/-** with costs together with interest against you, as you are not taking the notice and avoiding the same, thus the Hon'ble Court was please to order notice through substitute service, by publishing the same in the news paper. Thus, take notice that the above O.S. is posted to 20-03-2023 for your appearance. There fore please take notice and appear in person or through advocate before this HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, R.R. District, at L.B.NAGAR on **20-03-2023 at:10:30 A.M** failing which the matter will be adjudicated in your absence.
//By the Order of the Hon'ble Court//
M.HAMSA RAJ
ADVOCATE FOR THE PLAINTIFF, H.No.3-5-780/11B, BESIDE OLD MLA QUARTERS, HYDERABAD-500029.
Cell No.9701585746.

## కుంభ రవిబాబుకు ఎమ్మెల్సీ ఇవ్వడం గర్వకారణం

### అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్



చింతపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు సేవలను గుర్తించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయనను గవర్నరు కోటాలో ఎమ్మెల్సీగా నియమించడం హర్షణీయమని అరకు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ అన్నారు. ఆదివారం కుంభ రవిబాబును యువజన విభాగం నాయకుడు విశ్వతో కలిసి ఆయన ఫామ్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన వారు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో ఘనంగా ఆయనను సత్కరించారు. సుధాకర్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం దక్కుతుందని, అందుకు నిదర్శనమే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా కుంభ రవిబాబు నియామకం అన్నారు. అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీగా పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కి పూర్తి మద్దతు నిచ్చి గెలిపించవలసిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని కుంభ రవిబాబు తమకు సూచించినట్లు తెలిపారని, వ్యక్తులు కాకుండా పార్టీని చూసి ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని రవిబాబు ఆదేశించారని ఆయన తెలిపారు. ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల ఆలయ వార్షికోత్సవ వేడుకలు

చోడవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



చోడవరం మండలం శ్రీరామపట్నం గ్రామంలో ఆదివారం శ్రీ సీతారాముల ఆలయ 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ పురోహితులు యనమండ్ర వెంకటరమణ మూర్తి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల శంకర్రావు కుటుంబ సభ్యులు, ఉత్సవ విగ్రహదాతలు కళ్లేపల్లి గున్నయ్యశెట్టి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి తిరువీధి ఉత్సవం జరిపారు. ఈ కార్యక్రమానికి ఉగ్గిన బాబ్జి గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



చోడవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గం పరిధిలోగల రావికమతం మండలం కొత్తకోటలో శ్రీ ఆంజనేయ స్వామి వారి 29వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కొత్తకోట విచ్చేసి ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు ముందు ధర్మశ్రీకి పాలక పాలక మండలి చైర్మన్ కేదారశెట్టి గున్నాజి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు ఆలయ సంప్రదాయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కేదారిశెట్టి గున్నాజి శాసనసభ్యులు కరణం ధర్మశ్రీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు గుమ్మడు సత్యదేవ్ గ్రామ సర్పంచ్ కోణ లోవరాజు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు గుమ్ముడు దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తా

మాడుగుల/విశాఖపట్నం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



పార్టీ సిద్ధాంతాలను విధానాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సాయి శక్తుల కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్ల అనురాధ అన్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియామకమైన తర్వాత మొదటిసారిగా ఉప ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయానికి ఆదివారం వచ్చిన ఆమెను చీడికాడ మండల వైసిపి నాయకులు తారువలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సిపి అధ్యక్షులు సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన కాపల్లి జిల్లాలో పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, ముఖ్యంగా పార్టీలో మహిళలు మరింత చేరువయ్యే విధంగా తన బాధ్యతలను బాధ్యతగా నిర్వర్తిస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు, ఎంపిపి కురచా జయమ్మ, స్వామి నాయుడు, పరవాడ రామా రావు, మహేష్, చుక్క అప్పలనాయుడు, ఈర్లె చైతన్య పాల్గొన్నారు.

## మార్చి 5న ఘాటి రోడ్డు మోదమ్మ పాదాల తీర్థ మహోత్సవం



మాడుగుల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మాడుగుల మండలం ఘాట్‌రోడ్డు జంక్షన్లో వేంచేసియున్న శ్రీ మోదకొండమ్మ వారి పాదాల తీర్థం మహోత్సవం మార్చి 5న నిర్వహించినట్టు ఆలయ కమిటీ తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఆలయ ప్రాంగణంలో పోస్టర్ను విడుదల చేశారు. తీర్థ మహోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. అలాగే గుర్రం పోటీలు, అన్నదాన కార్యక్రమం, రాత్రి సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో గల ప్రజలందరూ ఈ తీర్థ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పి.బలరాం కే.సత్యాం బాబు. పి.కొండలరావు, పి.నాని, వై.వెంకట్రావు, ఎస్.నాగేశ్వరావు, పి.శంకర్ డి.వాసు పాల్గొన్నారు.

## ముగ్గురు కలిస్తే మాడుగులకు పూర్వ వైభవం

### మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్ రాజు

మాడుగుల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభం రావాలంటే ఆ ముగ్గురు నేతలు కలిసి తిరగాలని కలసి పని చేయాలని ఒకే కారులో పయనించాలని అప్పుడే పార్టీకి మంచి రోజులు వస్తాయని చోడవరం మాజీ శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్ రాజు చెప్పారు. మాడుగులలో జరిగిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ముగ్గురు నాయకులు ఎవరు దారిలో వారు ఉండకుండా పార్టీ కోసం తమను నమ్ముకున్న కార్యకర్తల కోసం ముఖ్యంగా వారి భవిష్యత్తు కోసం ఐక్యంగా కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇది నాంది వాచకం కావాలని రేపటి సాధారణ ఎన్నికలకు విజయబావుట కాగలదన్నారు. దీంతో కార్యకర్తలు నాయకులు పెద్దపెట్టిన చప్పట్లు కొడుతూ ముగ్గురు కలవాలని ముగ్గురు కలిసి తిరగాలని నినాదాలు చేశారు.

## ప్రారంభమైన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు



మాడుగుల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మాడుగుల గవర వీధిలో వేంచేసియున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో ఏక శిలా ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. మార్చి ఒకటో తేదీ వరకు ఐదు రోజులపాటు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మార్చి ఒకటో తేదీ ఉదయం ఏడున్నర గంటలకు ధ్వజస్తంభం ప్రతిష్ట చేస్తారు. దానిలో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, నవగ్రహ ప్రతి ష్టాపన, వివిధ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఈనెల 26,27,28 తేదీల్లో కూడా ప్రత్యేక పూజాది కార్యక్రమాలు హోమాలు నిర్వహిస్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రతిష్ట మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరుతుంది.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం

చోడవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మహాశివరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా చోడవరంలో వేంచేసి యున్న శ్రీ స్వయంభు గౌరీశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం విజ యవంతమైంది. పట్టణానికి చెందిన విజ్జపు సోమనాథ్ గుప్తా విజయ్ కుమార్ల సహకారంతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి వందలాది మంది భక్తులు విచ్చేసి స్వామి వారి దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ ఈ అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. మహాశివరాత్రి ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కాగా మహాశివరాత్రి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు కోటపాడులో వైసీపీ సమావేశం



మాడుగుల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకుకే కోటపాడులో నిర్వహించినట్టు మండల వైసీపీ అధ్యక్షుడు టివి రాజారామ్ ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి టిటిడి చైర్మన్, ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని చెప్పారు. ముఖ్యంగా గృహసారథులు మండల కన్వీనర్లు ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. రాష్ట్ర ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

## నిరాశ్రయుల గృహంలో వైద్య శిబిరం

పీఎం పాలెం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



సత్య సాయి సేవా ఫౌండేషన్ వారి సహాయ సహకారంతో సౌత్ జైల్‌రోడ్‌లో గల భీమ నగర్, టిఎస్సార్ కాంప్లెక్స్‌లో గల నిరాశ్రయుల గృహాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్సలర్ డా.శ్యాంప్రసాద్, డిపిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు, డా.లక్ష్మీరాజ్యం నిరాశ్రయులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఇందులో భీమ్‌నగర్ నిరాశ్రయ గృహానికి చెందిన సభ్యులు వాసు, భాస్కర్, పార్వతి, జ్యోతి, సాయిబాబా ట్రస్ట్‌కు చెందిన సభ్యులు సురేష, రాజేష్, కృష్ణ మోహన్, కుమార్, రెడ్డి, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు. డా.సురేష్ మాట్లాడుతూ ప్రతినెలా ఇలాగే వైద్య శిబిరం నిర్వహించి నిరాశ్రయులకు మందులను సమకూర్చి వైద్య సహాయం చేయుటకు సాయిబాబా ట్రస్ట్ వారిని కోరారు. సేవలు 24గం.లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## బాక్సింగ్ క్రీడాకారులకు బాక్సింగ్ రింగ్ పరికరాలు, వసతి కరువు





నర్సీపట్నం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

బాక్సింగ్ క్రీడాకారులకు బాక్సింగ్ రింగ్ పరికరాలు, వసతి కరువుతో ఇబ్బందులు పడుతున్నారు. నర్సీపట్నం మినీ స్టేడియంలో ప్రతి రోజూ ఎంతో మంది శిక్షణ పొందుతున్నారు. కానీ వారు రోజూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సరైన గ్రౌండ్ లేక గ్రౌండ్లో రాళ్ళు, పిక్కల వలన పడిపోయి దెబ్బలు తగులుతున్నాయి. అయినా దెబ్బలను తట్టుకొని టోర్నమెంట్‌లో విజయాలు సాధిస్తున్నారు. అయితే నేషనల్ ఇంటర్నేషనల్ స్థాయిలో మెడల్స్ తీసుకు రావడం కష్టమని వారంతా భావిస్తున్నారు. పాపాని నాగ మౌనిక ఇక్కడే నేర్చుకుని బాక్సింగ్ ఎన్ఐఎస్ కోచ్ చేసి ప్రస్తుతం శాప్ పే అండ్ ప్లే స్కీమ్ ద్వారా కోచ్‌గా సేవలు అందిస్తున్నారు. ఈమె నెలకు రూ.2000 శాప్ పే అండ్ ప్లేకి తిరిగి పే చేస్తుంది. ప్రభుత్వం జీతం ఇవ్వాల్సింది పోయి కోచ్‌లనే కట్టమనడం చాలా కష్టమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడా పరికరాలు కూడా ఇవ్వడం లేదని అమ్మాయిలు నేషనల్లో మంచి ప్రావీణ్యం కలిగి ఉన్నారని వాళ్ళని కూడా ఏవిధమైన సపోర్ట్ కూడా ఇవ్వడం లేదని వాపోయారు. నేషనల్ బాక్సర్ అమ్మాయిలు ఇక్కడ బయట శిక్షణ చేయడం వలన ఆకతాయిల వలన ఇబ్బందులు పడుతున్నామని, అధికాక మహిళల కొరకు ప్రత్యేకమైన స్పోర్ట్స్ హల్ రూం కావాలని కోరారు. ఖేలో ఇండియా శాప్ వంటి ఎన్నో అకాడమీలు వస్తున్నాయని కానీ వాటిని ఇక్కడ ఏర్పాటు చేయడానికి ఎవరూ స్పందించడం లేదన్నారు. ఇది వరకు ఎమ్మెల్యే, ఆర్డీవో, మున్సిపల్ చైర్మన్లను కోరడం జరిగిందన్నారు. దీంతో వారు స్టేడియంలో ఇండోర్ హల్ కట్టిస్తామని హామీ ఇచ్చారు కానీ మరలా వాటిపై సరైన స్పందన కరువైందన్నారు. నేషనల్ బాక్సర్ మౌనిక బాక్సింగ్ రింగ్ లేక పోవడం వలన టోర్నమెంట్ డైరెక్ట్‌గా రింగ్‌పైన చేయడ వలన సరిగా రాణించలేక పోతున్నామని తెలిపారు. ఇక్కడ గిరిజన గ్రామాల నుండి నర్సీపట్నంలో చదువుకోవడానికి వచ్చి బాక్సింగ్ ఆసక్తితో ట్రైబల్ బాలికలు శిక్షణ పొందుతున్నారు. వీళ్ళు కూడా ఒక స్పోర్ట్స్ హాస్టల్ వసతి ఏర్పాటు చేసి గిరిజన ట్రైబల్ క్రీడాకారులకు మంచి స్పోర్ట్స్ డైట్‌తో పాటు ఇతర టోర్నమెంట్, క్రీడా సామగ్రి కొనుగోలుకు సహకరిస్తే బాగుంటుందని తెలిపారు. నేషనల్ బాక్సర్లు జ్యోతి, లాస్య, లిఖిత, జాహ్నవి మాట్లాడుతూ మాకు కొన్ని నేషనల్లలో 10 వేల నుండి 20 వేలకు పైగా మెడికల్ ట్రావెలింగ్, ఫుడ్ వసతి ఫీజు వంటి వాటికి ఖర్చు అవుతాయని తెలిపారు. స్పోర్ట్స్ డైట్‌కు అయితే నెలకే రూ.10 వేల వరకు అవుతాయని అంత వరకు స్తోమత లేక అర్థాకలితో కూడా చేస్తూ ఉంటామని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ వంటి వారు స్పందించి నర్సీపట్నంలో అకాడమీలు నెలకొల్పి క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు.

## గ్రంథాలయంలో చిల్డ్రన్స్ క్లబ్ కార్యక్రమం

నర్సీపట్నం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో ఆదివారం చిల్డ్రన్స్ క్లబ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయాధికారి పి.దమయంతి ఆధ్వర్యంలో పిల్లలకు కథల పుస్తకాలు అందజేసి వారి చేత చదివించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయం ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. శాశ్వత సభ్యత్వం వలన కలుగు ఉప యోగాలను వివరించారు. ప్రతీవారం గ్రంథాలయాన్ని సందర్శించి విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు.

## ముగిసిన ఎస్ఎఫ్ఐ విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు



అరకులోయ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

అరకులోయలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎల్.చిన్నారి మాట్లాడారు. విద్యా కాసాయికరణకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. శాస్త్రీయమైనా విద్య సమాజానికి అందించకుండా బీజేపీ మూఢనమ్మకాన్ని పెంచి పోషించే విధంగా ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ విద్య వరకు బీజేపీ అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తుందని దీనిని అడ్డుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ ఎస్ఎఫ్ఐ స్పందిస్తుందని అందరికీ విద్యా వైద్యం సామాజిక న్యాయం కోసం భగత్‌సింగ్ అనేక పోరాటాలు చేసి సమాజంలో రుగ్మతలను నిర్మూలన చేయాలని ఎన్నో పోరాటాలు నడిపారన్నారు. మహిళలకు విద్య అవసరమని ప్రశ్నించిన వ్యక్తి భగత్‌సింగ్ ఆయన బాటలో విద్యార్థులు నడవాలని అన్నారు. ప్రస్తుతం విద్యా రంగంలో కాషాయ కరణ జరుగుతున్నది ప్రతి విద్యార్థి ప్రశ్నించడం అలవర్చు కోవాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి పి.చిన్నారావు జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఎస్.గంగా, జిల్లా కమిటీ సభ్యులు పి.సరెంద్ర జిల్లా కమిటీ కె.సిమోన్, ఉపాధ్యక్షులు జీవన్, అరకు వేలి మండల గర్ల్స్ కన్వీనర్ కె.ధనలక్ష్మి జి.హరి కృష్ణ సింగు, హేమ, శాంతి కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బల్లల పండుగ.. ఆకట్టుకున్న శక్తి వేషాలు





నక్కపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

భక్తి శ్రద్ధలతో రజకులు సంక్రాంతి అనంతరం నిర్వహించే బల్లల పండుగను అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. పురవీధుల్లో స్వామిని ఊరేగింపు నిర్వహిస్తూ శక్తి వేషాలతో ఆకట్టుకునే విధంగా పలు ప్రదర్శనలు నిర్వహించారు. బల్లలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నక్కపల్లి పట్టణంలో అత్యంత వైభవంగా ఈ పండుగను నిర్వహించారు. కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల తీర్థ మహోత్సవం

మాడుగుల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మాడుగుల మండలం శంకరం పంచాయతీ కొత్తవలస గ్రామంలో శ్రీ సీతారాముల స్వామి వారి తీర్థ ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల ప్రధమ బహుమతికి మాడుగుల నియోజకవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు రూ.10 వేలు అందజేశారు. ఈ మొత్తాన్ని ఆయన సోదరుడు పైలా నాయుడు పాల్గొని అందజేశారు. టీడీపీ నాయకులు జనపరెడ్డి ఈశ్వరరావు, చిన్ని రాము, జనపురెడ్డి నూకరాజు, చిన్ని రమణ, కుమ్మరి రమేష్, జనపురెడ్డి నర్సమ్మ, జనపురెడ్డి కొండమ్మ, జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించడం అభినందనీయం

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు



మాధవధార, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

2024వ సంవత్సరం ఎన్నికలలో రాజ్యాధికారాన్ని సాధించడం కోసం పలు భావసారూప్యత, ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాయపూర్‌లో జరుగుతున్న 85వ ప్లీనరీలో రెండో రోజు సమావేశంలో ప్రకటించడం చాలా హర్షణీయమని ఏపీ స్టేట్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పొత్తు అనేది పార్టీకి అత్యవసరం అన్నారు. ఈ ప్లీనరీ సమావేశం ద్వారా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం దిశగా వెళ్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అమలుకు, విభజన చట్టంలో అంశాలు అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అధిష్టానంతో ప్రకటన చేయించడంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కృషి అభినందనీయం అన్నారు. ఎన్నికల్లో ఈవీఎంల స్థానంలో తిరిగి బ్యాలెట్ పేపర్ పద్ధతి ప్రవేశపెట్టాలని, పార్టీ ఫిరాయింపులు చట్టాన్ని మరింత పటిష్టం చేయాలని అందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలవాలని, న్యాయస్థానాల ద్వారా పోరాటం చేయాలని నిర్ణయించడం అభినందనీయం అని, పార్టీ పదవుల్లో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, మహిళలకు, యువకులకు కేటాయింపు నిర్ణయించడం హర్షించ దగ్గ నిర్ణయం అని అన్నారు. రాయపూర్‌లో జరుగుతున్న ప్లీనరీ దేశానికి, రాష్ట్రానికి, కాంగ్రెస్ పార్టీకి దిశ, దశ నిర్దేశించిందని కాంగ్రెస్ మాత్రమే దేశానికి సమర్థవంతమైన నాయకత్వం ఇవ్వగలరని కాంగ్రెస్‌కు మాత్రమే రాజ్యాంగం ప్రజాస్వామ్య విలు వలను కాపాడుతూ సుపరిపాలన అందించగలదని అన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం, దేశ, రాష్ట్రా ల్లో ఉన్న అన్ని ప్రతిపక్ష పార్టీలు కలిసి కాంగ్రెస్‌తో నడవాలని అన్నారు. ఈప్లీనరి జోష్‌తో జాతీయ కాం గ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ 2024 ఎన్నికలకు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిగా ఉండాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ తరఫున చైర్మన్ మూలవెంకట్రావు కోరుతున్నామని అన్నారు.

## మురళీనగర్ వాకర్స్ క్లబ్ వైద్యశిబిరానికి విశేష స్పందన

మాధవధార, ఫిబ్రవరి26 ప్రభాతవార్త



మురళీనగర్ వాకర్స్ పార్క్ ప్రాంగణంలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెహరా హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బెహరా హాస్పిటల్ మేనేజంగ్ డైరెక్టర్ డా.బెహరా రవితేజ, డా.ఎస్.వి.లక్ష్మీ ప్రావిణ్య నేత్రుత్వంలో డా.కె.నరేంద్ర కుమార్, మార్కెటింగ్ మేనేజర్ మజ్జి మధుబాబు, వై.భోగేష్, యు.యమున, ఇ.పద్మ, ఎన్. మాళవిక తదితర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. 120 మందికి పైగా అవస రార్థులకు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి తదనంతరం వారికి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరం ఏర్పాట్లను వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పల్లా చంద్రమౌళి, కార్యదర్శి లంకా సుధాకర్, పూర్వ అధ్యక్షులు నిమ్మగడ్డ బుచ్చయ్య, రాళ్ళపల్లి సత్యనాధం, ఉపాధ్యక్షులు ఆదిభట్ల రామకృష్ణ, మళ్ల రామకృష్ణ, జి.గంగయ్యచారి కోశాధికారి జె.కూర్మారావు, జాలీ వాకర్ ఎన్.ప్రకాశరావు బోర్డు సభ్యులు టి.వి.రమణ, ఎం.ఎస్.ఆర్.మూర్తి, ఆర్.నాగేశ్వరరావు, పి.కుమార్‌రాజా బి.సూర్యనారా యణ, మాచిరాజు నారాయణరావు హాజరైన అందరికి బిస్కెట్లు, తేనీరు అందించారు. వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాసరాజు పూర్వ కార్యవర్గ సభ్యులు కె.వి.వర్మ, జి.రామకృష్ణ తదితరులు హాజరయ్యారు. శిబిరం ముగింపు అనంతరం వైద్యులకు కార్యవర్గ సభ్యులు సముచితంగా సత్కరించారు.

## వెంకన్న ఉత్సవాలకు చకచగా ఏర్పాటు









నక్కపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఉపమాక వేంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణోత్సవాలకు ముహూర్తం దగ్గర పడుతుండడంతో ఏర్పాట్లు కూడా ఊపందుకున్నాయి. ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా భక్తుల భద్రతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనిలో భాగంగా ఉపమాక - నక్కపల్లి ప్రధాన రహదారికి ఆనుకుని స్వామివారి పుష్కరిణితో పాటు, సువిశాలమైన పెద్దచెరువు కూడా వుంది. 2వ తేదీ అర్ధరాత్రి నుంచి 4వ తేదీ ఉదయం వరకూ లక్షల్లో భక్తులు ఉపమాక ఆలయానికి వస్తారు. రాత్రి వేళల్లో పిల్లలు, వృద్ధులు నడిచివచ్చేటప్పుడు చెరువుల్లోకి వెళ్లకుండా ఉండేందుకు ఆదివారం ఉదయం నుంచి సుమారు కి.మీ పొడవునా రోడ్డుపక్కన చెరువు గట్లపై తాత్కాలికంగా పెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవాలు సందర్భంగా జరగనున్న స్వామివారి ఉత్సవాలకు సంబంధించి స్వామివారిని తిరువీధుల్లో ఊరేగించే పలు వాహనాలకు పెయింటింగ్ పనులు కూడా పూర్తయ్యాయి.

## దేవుడి పెళ్లికి దయచేయండి






నక్కపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

జిల్లాలో ఏకైక ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూడో తేదీన జరిగే స్వామివారి కళ్యాణోత్సవానికి హాజరు కావాలంటూ అనకాపల్లి ఎంపీ డా.సత్యవతమ్మ కు ఆలయ అర్చకులు ఆహ్వాన పత్రికను ఆదివారం ఉదయం అందజేశారు. ప్రముఖ వేద పండితురాలు డా.గాయత్రీ దేవి, ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు, వేద పండితుడు శేషాచార్యులు అనకాపల్లి వెళ్లి ఎంపీ సత్యవతిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. రెండో తేదీ నుంచి ఉత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు తెలియజేశారు. మూడో తేదీన భక్తుల దర్శనాలు, ఎదురు సన్నాహ మహోత్సవం, రథోత్సవం, కళ్యాణోత్సవం జరుగుతుందని ఎంపీకి వివరించారు. తప్పకుండా ఈసారి కళ్యాణోత్సవాలను తిలకించేందుకు వస్తానని ఎంపీ డాక్టర్ సత్యవతమ్మ చెప్పారు.

## గీత కార్మికులకు అండగా జగనన్న ప్రభుత్వం

### రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పిల్లి నూకరాజు -గీత కార్మికుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాబురావు, కార్పొరేషన్ చైర్మన్ నూకరాజు

నక్కపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



గీత కార్మికులను అన్ని విధాల ఆదుకునేందుకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి నూకరాజు అన్నారు. ఇటీవల మండలంలోని ఉప్మాకకు చెందిన గీత కార్మికుడు దాదన్న ప్రమాదవశాత్తు చెట్టు మీద నుండి పడి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే గొల్ల బాబురావుతో కలిసి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా నిత్యావసర సరుకులను అందజేశారు. జగనన్న ప్రమాద బీమాకి కృషి చేస్తానని, చైర్మన్ పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న గీత కార్మికులకు సంబంధించి పలు విషయాలను ఎమ్మెల్యే బాబురావు వివరించారు.



ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మాత గురునాథరావు, శీరం ఎంపీటీసీ భర్త కొల్లాటి బుజ్జి, శీరం నరసింహమూర్తి, గొర్ల బాబురావు తదితరులు ఉన్నారు.

# ఇ-సంజీవని యాప్‌తో పదికోట్ల మందికి లబ్ధి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** కేంద్రవైద్యఆరోగ్యశాఖ ప్రవేశపెట్టిన ఈసంజీవని యాప్‌ద్వారా ఆన్‌లైన్‌మెడికల్ సంప్రదింపులు నేడు జోరుగా జరుగుతున్నాయని, ఈ వ్యవస్థతోనే భారత డిజిటల్ విప్లవం ఏస్థాయిలో ఉందో ప్రపంచానికి తెలిసిందన్నారు. సుమారుగా పదికోట్ల మంది ఈ ఈసంజీవని యాప్‌ద్వారా లబ్ధిపొందారని ఆయన అన్నారు. తన నెలవారీ మన్‌కీబాత్ ప్రసారంలో భాగంగా ఆదివారం ఆకాశవాణిలో ప్రసంగిస్తూ ఈ యాప్ సామాన్యమానవుడికి జీవితరక్షణ యాప్‌గా మారిపోయిందని, సామాన్య, మధ్యతరగతి ప్రజలు మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఎంతో మేలు చేస్తోందన్నారు. ఐటీలో భారత్‌లోని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యుపిఐ)వ్యవస్థ సింగపూర్‌లోని పేనౌతో ఒప్పందంచేసుకోవడంద్వారా రెండుదేశాలమధ్య సులువుగా నగదు బదిలీ చేసుకునే వెసులుబాటు కలిగిందని అన్నారు. ఈ విధానంతోనే భారత్‌లోని డిజిటల్ టెక్నాలజీలు ప్రపంచ దేశాలకు సైతం చేరువ అవుతున్నదని అన్నారు. అంతేకాకుండా డిజిటల్ విప్లవంతో ప్రజలు సులభతర జీవన విధానం అలవడుతుందన్నారు. కరోనా సమయంలో కూడా ఈసంజీవని యాప్ ప్రజలకు ఒక

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



వరంగా లభించిందని, బహుళప్రయోజనాలు కల్పించిందని అన్నారు. అలాగే దేశవ్యాప్తంగా అమలుచేస్తున్న స్వచ్ఛభారత్ కార్యాచరణ ఒక ప్రజా ఉద్యమంగా అమలవుతున్నదని అన్నారు. క్లీన్ ఇండియాకు మనమంతా మనం సాయం చేసినట్లయిందని అన్నారు. భారత సాంస్కృతిక వారసత్వాన్ని కూడా మనం పరిరక్షించుకుంటున్నామని చెప్పారు. భారత్‌లో తయారవుతున్న బొమ్మలకుసైతం మంచి డిమాండ్ వస్తోందని, ఇక్కడి దిగుమతులపై ఆధారపడవనసరం లేదన్నారు. భారత్‌లో తయారుచేస్తున్న బొమ్మలకు విదేశాల్లో మంచి డిమాండ్ లభిస్తోందని, అలాగే మన్‌కీబాత్‌లో వెల్లడించే అభిప్రాయాలు కూడా విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నాయని, మరోసారి అనుసరణీయంగా మారుతున్నాయన్నారు. భారతీయ క్రీడలకు సైతం విస్తృత ప్రాచుర్యం లభిస్తున్నదన్నారు. ప్రతి ఏటా అక్టోబరు 31వ తేదీన సర్దార్‌పటేల్ జయంతిని నిర్వహించుకుంటున్నామని, అదే రోజును సమైక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న అంశాన్ని గుర్తుచేశారు. దేశభక్తి గీతాలు, రంగోలి వంటి పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పోటీల్లో 700 జిల్లాలనుంచి ఐదులక్షలమందివరకూ పాలు పంచుకున్నారని మోడీ చెప్పారు. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కారం వంటి అవార్డులుసైతం యువత గెలుచుకున్నారని మోడీ చెప్పారు. ఈ కళాకారులు అందరూ కూడా ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తారని, క్షేత్ర స్థాయి నుంచి కళలను విస్తృత ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయన్నారు. పటేల్ వర్ధంతి సందర్భంగా దేశభక్తి గీతాలపోటీలు, లాలిపాటలపై దేశవ్యాప్తంగా నిర్వహించిన పోటీల విజేతలను ప్రకటించారు. దేశభక్తి గీతాల పోటీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టి.విజయదుర్గ విజేతగా నిలిచిందన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్ఫూర్తితో తెలుగులో ఆమె దేశభక్తి గీతం రచించిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా పేరిణి ఒడిస్సీ నృత్య ప్రదర్శనలు నిర్వహించిన రాజ్‌కుమార్ నాయక్ ప్రతిభను ప్రధాని ప్రశంసించారు. పేరిణి రాజ్‌కుమార్ పేరిట ప్రజలు ఆయన గురించి తెలుసుకుంటున్నారన్నారు. కాకతీయుల కాలంలో ఈ పేరిణి నాట్యం అత్యంత ప్రాచుర్యం పొందిందన్నారు. అలాగే ఒడిశాకు చెందిన కమలా మెహరానా బృందం ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి బుట్టలు, మొబైల్‌ఫోన్ స్టాండ్ వంటి ఉత్పత్తులు తయారుచేస్తున్నారు. ఈక్రమంలోనే ప్రధాని మోడీ దేశ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. వోకల్ ఫర్ లోకల్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపు నిచ్చారు.



## సముద్రంలో మునిగిన ప్రయాణీకుల ఓడ

### 43 మంది మృతి, మరికొందరి ఆచూకీ గల్లంతు

**రోమ్, ఫిబ్రవరి 26:** శరణార్థులతో వెళుతున్న ఒక పడవ నదిలోని బండరాయికి గుద్దుకోవడంతో కనీసం 43 మంది చనిపోయినట్లు తేలింది. ఆదివారం దక్షిణ ఇటలీలో జరిగిన ఈ ప్రమాదంలో శరణార్థులు ఒక పెద్ద పడవలో బయలుదేరి ఇతర ప్రాంతాలకు వెళుతున్నట్లు తెలిపారు. స్టెక్కాటో డి క్యూట్రో అనే నదీ తీరంలో ఉన్న రిసార్టువద్ద ఈసంఘటన జరిగింది. ఇటలీ పర్యాటక ప్రాంతంగా ఉన్న తూర్పుతీరంలోనికాలాబ్రియా ప్రాంతంలో ఇలా పడవ ప్రయాణాలు జరుగుతుంటాయి. ప్రస్తుతం 80 మంది సురక్షితంగా ఉన్నారు. నదీతీరంనుంచి బయలుదేరిన వెంటనే అక్కడే ఉన్న పెద్ద రాయికి కొట్టుకోవడంతో ప్రయాణీకుల పడవ పూర్తిగా దెబ్బతిన్నది. మొత్తం 120 మందిప్రయాణిస్తున్నారు. చనిపోయిన వారిలో చిన్నారులు, మహిళలుకూడా ఉన్నారు. జెట్‌స్కీయింగ్ సాయంతో ఫైర్‌ఫైటర్లు ఆప్రాంతం మొత్తం గాలింపు జరుపుతున్నారు. 27 మంది మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకువచ్చాయని, మరికొందరు గల్లంతయ్యారని చెపుతున్నారు. శరణార్థులు అందరూ ఇరాన్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా దేశాల నుంచి వచ్చినవారేనని ఇటలీ అధికారిక వార్తా సంస్థ ప్రకటించింది. ఇటలీప్రధాని జార్జియా మెలోని ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సముద్రమార్గంలో అక్రమ వలసలను మరింత కఠినంగా కట్టడిచేస్తామని, ఇలా అక్రమ రవాణా వల్ల సముద్రంలో అనేకమంది చనిపోతున్నారని ఆయన అన్నారు. అక్టోబరులో పదవీ ప్రమాణంచేసిన తర్వాత వలసలపై కఠిన చర్యలు అమలుచేస్తోంది. సముద్ర మార్గంలో యూరోప్ చేరుకునేందుకు ఇటలీ కీలక కేంద్రంగా కొనసాగుతోంది. మధ్యధరా సముద్రం రూట్‌లో ఉన్న ఈమార్గం ప్రపంచంలోనే అత్యంతప్రమాదకరమైన మార్గంగా ఇప్పటికీ చెపుతుంటారు. అంతర్జాతీయ వలసలు, గల్లంతయిన వలసజీవుల ప్రాజెక్టుకింద వివరాలను పరికిస్తే 2014నుంచి ఇప్పటి వరకూ మధ్యధరా సముద్రంలో ఇప్పటివరకూ 20,333 మంది చనిపోవడం లేదా గల్లంతవడం సంభవించిందని గణాంకాలు చెపుతున్నాయి.



## బ్యాంకు ఎటిఎం గార్డుకాల్చివేత

### కాశ్మీరీ పండిట్ కావడంవల్లే మిలిటెంట్ల కాల్పులు

**శ్రీనగర్, ఫిబ్రవరి 26:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు 40 ఏళ్ల కాశ్మీరీ పండిట్‌ను కాల్చి చంపారు. రాష్ట్రంలోని పుల్వామా జిల్లాలో స్థానిక మార్కెట్‌కు వెళుతుండగా పండిట్‌పై కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. 40ఏళ్ల సంజయ్‌శర్మ ఎటిఎం గార్డుగా పనిచేస్తున్నాడు. పాయింట్ బ్లాంక్ రేంజిలో ఆయనకు చాతిలో బుల్లెట్లు దూసుకుపోయాయి. దక్షిణ కాశ్మీర్‌లోని అచన్‌ప్రాంతంలోనే ఆదివారం ఉదయం ఈ సంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. వెనువెంటనే ఆతడిని ఆసుపత్రికి తరలించామని అయినా ఫలితం లేకపోయిందని తీవ్ర గాయాలతోనే మృతిచెందినట్లు తెలిపాడు. గ్రామంలో ఒక సాయుధ పోలీస్‌రక్షణను కూడా ఉంచినట్లు తెలిపారు. ఈ ప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకున్నామని మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు. బ్యాంకు ఎటిఎం వద్ద గార్డుగా పనిచేస్తున్న శర్మ మిలిటెంట్ కార్యకలాపాలవల్ల విధులకు హాజరుకావడంలేదు. కాశ్మీరీ పండిట్‌ను హత్యచేయడంపై రాజకీయ పార్టీలుకూడా తీవ్రంగా స్పందించాయి. అవివేకంతో చేసిన పనిగా చెపుతున్నాయి. అచన్‌లోని సంజయ్ పండిట్‌ను కాల్చివేసిన ఘటన కలిచి వేసిందని ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. మిలిటెంట్ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పిడిపి చీఫ్ మెహబూబా ముఫ్తీకూడా బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పండిట్లను రక్షించలేకపోతోందని విమర్శించారు. కుట్రదారులపైనా ఆమె తీవ్రనిరసన తెలిపారు. రాజస్థాన్‌లో ఇద్దరు ముస్లింలను అతివాద ఉగ్రవాదులు కాల్చివేసారని, ఈరోజు మీరు హిందువును కాల్చివేసారని, వారికి మీకూ తేడా ఏముంటుందని మాజీ సిఎం ముఫ్తీ పేర్కొన్నారు. కాశ్మీర్‌లో మైనార్టీల జీవితాలను కేంద్ర ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టివేస్తోందన్నారు. మైనార్టీలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.


## పదోతరగతి విద్యార్థిని కోసం గ్రీన్ కారిడార్!

### కోల్‌కతాలో పరీక్షహాలుకు సమయానికి చేర్చిన అధికారి

**కోల్‌కతా, ఫిబ్రవరి 26:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఓ పదో తరగతి విద్యార్థిని కోసం గ్రీన్‌కారిడార్ ఏర్పాటు చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి..హౌరా వంతెన సమీపంలోని బిజీ రోడ్డుపై ఓ విద్యార్థిని పాఠశాల యూనిఫాంలో ఉంది. ఆమె ఏడుస్తూ సాయం చేయాల్సిందిగా అటుగా వెళ్తున్న వాహనదారులను కోరుతోంది. ఆమె బాధను పట్టించుకునేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఆ హృదయవిదారక దృశ్యం అక్కడే విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సావిక్ చక్రవర్తిని కదిలించింది. సమస్య ఏమిటని ఆ విద్యార్థినిని అడిగారు. తాను పదో తరగతి పరీక్ష రాయడానికి వెళ్లాలని, శాయం బజార్‌లోని ఆదర్శ్ శిక్షానికేతన్‌లోని పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి సాయం చేయాలని కోరింది. మీ ఇంట్లో నీకు తోడుగా ఎవరూ రాలేదా? అని సావిక్ ఆ బాలికను ప్రశ్నించారు. తన తాత చనిపోవడంతో కుటుంబసభ్యులందరూ అంత్యక్రియల్లో పాల్గొనడానికి వెళ్లారని తెలి



పింది. దాంతో, స్పందించిన ఇన్‌స్పెక్టర్ వెంటనే ఆ విద్యార్థినిని తన అధికారిక వాహనంలో ఎక్కించుకున్నారు. పరీక్షా కేంద్రం వరకు గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాల్సిందిగా ట్రాఫిక్ కంట్రోల్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 11..30 సమయానికల్లా విద్యార్థినిని పరీక్షా కేంద్రం వద్దకు తీసుకెళ్లారు. దాంతో, ఆ విద్యార్థిని సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకొని ఆరోజు రాయాల్సిన పరీక్ష రాసేసింది. శనివారం ఈ సంఘటన జరిగింది. దీనిపై సావిక్ స్పందిస్తూ..నా కూతురు 11వ తరగతి చదువుతోంది. అందుకే ఓ విద్యార్థిని పడేబాధ ఎలా ఉంటుందో అర్థం చేసుకున్నాను. నేను ఆమెను చూసి నప్పుడు 11.20. తక్షణమే స్పందించి 11..30 కల్లా ఆ విద్యార్థినిని పరీక్షా కేంద్రానికి చేర్చాను. ఆమెను అధికారిక వాహనంలో కాకుండా మరో వాహనంలో పంపించొచ్చు. కానీ, ఆమె సమయానికి పరీక్షహాలుకు చేరుకోలేకపోయేది. అందుకే కంట్రోల్‌రూంకు ఫోన్ చేసి గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాలని ఆదేశించాను. మేం బయలుదేరి వెళ్తున్న సమయంలో ఆ విద్యార్థిని చాలా ఆందోళనలో ఉంది. ధైర్యంగా ఉండమని భరోసా ఇస్తూ తీసుకెళ్లాను అని వివరించారు.



## ఉక్రెయిన్ యుద్ధంలో పెరిగిన నాటో జోక్యం

### రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్

**మాస్కో, ఫిబ్రవరి 26:** ఉక్రెయిన్ వివాదంలో నాటో సభ్యదేశాలు ఎక్కువగా జోక్యంచేసుకుంటున్నాయని, ఆదేశానికి ఆయుధాలను విరాళంగా ఇవ్వడం, నిధులు ఆయుధ సంపత్తిని సమకూరుస్తూ పాశ్చాత్యదేశాలు రష్యాను వేరుచేయాలనిచూస్తున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఆరోపించారు. కోట్లాది డాలర్ల విలువైన ఆయుధాలను ఉక్రెయిన్‌కు ఆ దేశాలు పంపిస్తున్నాయని, వాస్తవానికిఇదే వారి ప్రత్యక్ష భాగస్వామ్యమని ఆయన ఆరోపించారు. దీన్ని బట్టిచూస్తే నాటోదేశాలు ఉక్రెయిన్‌రష్యా యుద్ధంలో రష్యాకు వ్యతిరేకంగా జోక్యంచేసుకుంటున్నాయన్నది తెలుస్తోందని క్యీవ్ ప్రాంతంలో జరిగిన యుద్ధ నేరాల్లో వారిప్రమేయం కూడా ఉందన్నారు. మాజీ సోవియట్‌యూనియన్, ప్రస్తుత రష్యన్ సమాఖ్యను విఛ్ఛిన్నంచేసే ఏకైక లక్ష్యంతోపాశ్చాత్య దేశాలు పనిచేస్తున్నాయని పుతిన్ ధ్వజమెత్తారు. ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించి ఏడాది పూర్తి చేసిన సందర్భంగా ఒక దేశభక్తిపూరిత కార్యక్రమంలో ఆయన మాస్కోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగానే మాట్లాడుతూ కేవలం ఒక్క అమె రికా అభీష్టానికి అనుగుణంగా మాత్రమే ఈ ప్రపంచంలోని పాశ్యాత్యదేశాలు వ్యవహరిస్తున్నాయని స్పష్టం అవుతున్నదన్నారు. వారి ఇష్టానికి అనుగుణంగానే ప్రపంచాన్ని మార్చుకోవాలన్న ఏకైక లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని, అయితే రష్యా మాత్రం తమ పరిస్థితులకు అనుగుణంగా కొనసాగుతుందని ఆత్మరక్షణ కోసం పోరాడుతుందని స్పష్టం చేసారు.

## పాక్‌లో అత్యవసర ఔషధాల కొరత

### నిలిచిపోయిన శస్త్రచికిత్సలు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 26:** పాకిస్థాన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం తాజాగా ఆరోగ్యరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం వల్ల అక్కడి వైద్య వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి ఏర్పడింది. తాజాగా ఆ దేశ ఆస్పత్రుల్ని అత్యవసర ఔషధాల కొరత వేధిస్తోంది. ఫారెక్స్ నిల్వలు సరిపడా లేకపోవడంతో వైద్య సంస్థలు అత్యవసర ఔషధాలను దిగుమతి చేసుకోలేకపోతున్నాయి. స్థానిక ఔషధ కంపెనీలు ముడి సరుకుల కొరత ఏర్పడటంతో తమ ఉత్పత్తులను భారీగా తగ్గించాయి. మందులు, వైద్య పరికరాల కొరత కారణంగా వైద్యులు శస్త్ర చికిత్సలను నిలిపివేయాల్సిన దుస్థితి నెలకొంది.

పాక్ మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం..గుండె, క్యాన్సర్, కిడ్నీసహా కొన్ని సున్నితమైన శస్త్ర చికిత్సల కోసం ఆపరేషన్ థియేటర్లలో వినియోగించే మత్తు సంబంధిత ఔషధాల నిల్వలు రెండు వారాలకన్నా తక్కువే ఉన్నాయి. మరోవైపు తమ దిగుమతుల కోసం వాణిజ్య బ్యాంకులు కొత్తగా లెటర్స్ ఆఫ్ క్రెడిట్‌ను జారీ చేయడంలేదని ఔషధ తయారీదారులు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితిని సరిదిద్దలేక ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని ఔషధ కంపెనీలు నిందిస్తున్నాయి.

పాక్‌లో ఔషధాల తయారీకి అవసరమైన ముడి సరుకు కోసం 95 శాతంమేర భారత్,చైనాలాంటి దేశాల నుంచి వచ్చే దిగుమతులపైనే ఆధారపడుతోంది. ప్రస్తుతం బ్యాంకుల్లో డాలర్ల కొరత వల్ల చాలావరకు ఔషధాల తయారీదారులు దిగుమతి చేసుకున్న ముడి సరుకును కరాచీ నౌకాశ్రమం నుంచి డెలివరీ చేసుకోలేకపోతున్నారు. ఉత్పత్తి వ్యయం కూడా పెరిగిందని ఔషధ తయారీ సంస్థలు చెబుతున్నాయి. అందుకు కారణం ఇంధన ధరలు పెరగడం, రవాణా ఛార్జీలు పెరగడం, పాక్ రూపాయి విలువ క్షీణించడం కారణాలని ఆ సంస్థలు పేర్కొన్నాయి. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు విపత్తుగా మారకముందే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని పాక్ మెడికల్ అసోసియేషన్ ఇటీవలే విజ్ఞప్తి చేసింది. పాక్‌లోని పంజాబ్‌లో ఔషధ వ్యాపారులు మాట్లాడుతూ..ప్రభుత్వ సర్వే బృందాలు కీలకమైన ఔషధాల కొరతను గుర్తించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు చేశాయన్నారు. ముఖ్యమైన ఔషధాలైన పనాడోల్, ఇన్సులిన్, బ్రూఫెన్, డిస్ప్రిన్, కాల్పోల్, టెగ్రల్, నిమెసులైడ్, హెపామెర్జ్, బస్కోపాన్, రివోట్రిల్, తదితర ఔషధాలు అందుబాటులో లేకపోవడం ఎక్కువ మందిపై ప్రభావం చూపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

### పంజాబ్ పోలీస్ స్టేషన్‌పై ఖలిస్థానీ సానుభూతిపరుల దాడి ఘటన

## సమగ్ర నివేదిక కోరిన కేంద్ర హోంశాఖ

**అమృత్‌సర్, ఫిబ్రవరి 26:** పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లా అజ్‌నాలా పోలీస్ స్టేషన్‌పై ఖలీస్థాన్ సానుభూతిపరులు ఇటీవల మూకదాడి చేసిన ఘటనపై విస్తృత నివేదిక ఇవ్వాలని పంజాబ్ పోలీసులను కేంద్ర హోంశాఖ ఆదేశించింది. దుబాయ్ నుంచి భారత్ తిరిగి వచ్చిన అమృత్‌పాల్‌సింగ్ విషయంలో కేంద్రం నిఘా ఏజెన్సీలను అప్రమత్తం చేసింది. ఇటీవల అమృత్‌పాల్ ఓ సందర్భంలో



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఖలీస్థాన్ ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రయత్నిస్తే ఇందిరాగాంధీకి పట్టిన గతే పడుతుందంటూ అమిత్‌షాను అమృత్‌పాల్ హెచ్చరించారు. పంజాబ్ పరిణామాలపై ఆ రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఇప్పటికే నివేదికలను సిద్ధం చేసి కేంద్ర హోంశాఖకు పంపినట్లు తెలుస్తోంది.

ఖలీస్థానీ సానుభూతిపరుడిగా పేరున్న అమృత్‌పాల్‌సింగ్ ప్రస్తుతం వారిస్ పంజాబ్‌ద్దే అధినేతగా వ్యవహరిస్తున్నారు. గురువారం అతని అనుచరులు ఏకంగా అజ్‌నాలా పోలీస్‌స్టేషన్‌పై మారణాయుధాలతో దాడికి తెగబడ్డారు. ఓ కిడ్నాప్ కేసులో అమృత్‌పాల్‌సహా 30మందిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ కేసు నిందితుల్లో ఒకరైన తూఫాన్‌సింగ్‌ను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టును నిరసిస్తూ అమృత్‌పాల్ అనుచరులు అజ్‌నాలా పోలీస్ కార్యాలయ సముదాయంలోకి తల్వార్లు, తుపాకులతో చొచ్చుకుపోయారు. అంతేగాక అక్కడికో అమృత్ సంచార్ అనే సిక్కుల కార్యక్రమం నిర్వహించేందుకు ఉపయోగించే గురుగ్రంథ్ సాహిబ్ ప్రతి ఉన్న వాహనాన్ని తమతో తీసుకువెళ్లడం ఉద్రిక్తతకు కారణమైంది. ఆ తర్వాత పోలీసులతో జరిగిన సంప్రదింపుల్లో తూఫాన్‌సింగ్ విడుదలకు హామీ తీసుకొని ఆందోళనను విరమించారు. 2022 ఫిబ్రవరిలోవారిస్ పంజాబ్‌ద్దే వ్యవస్థాపకుడు, నటుడు దీప్‌సిద్ధూ మరణించారు. ఆయన తదనంతరం ఆ సంస్థ నిర్వహణ బాధ్యతలను అమృత్‌పాల్ చేపట్టారు. ఆ సంస్థ ద్వారా మరోసారి పంజాబ్‌లో ఖలీస్థాన్ వేర్పాటు ఉద్యమానికి ఆజ్యం పోస్తున్నట్లుగా కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి.

## గ్లోబల్ బయోఉత్పత్తి హబ్‌గా భారత్

### కేంద్ర మంత్రి డా.జితేంద్రసింగ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్ వచ్చే ఐదేళ్లలో గ్లోబల్ బయోమాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుతున్నదని, ప్రపంచంలోని టాప్ ఐదు దేశాల్లో ఒకటిగా భారత్ మారుతుందని కేంద్ర బయోటెక్నాలజీశాఖ మంత్రి జితేంద్రసింగ్ పేర్కొన్నారు. బయోటెక్నాలజీ 37వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత్ 2025 నాటికి గ్లోబల్ జీవ ఉత్పత్తుల తయారీహబ్‌గా మారుతుందని చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వంలో ఇందుకు సంబంధించిన సృజనాత్మక పరిశోధన వాతావరణాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధితోకూడిన స్టార్టప్‌లను ప్రోత్సహిస్తోందని, భారీ సంఖ్యలో ఉపాధి, సంపదను సృష్టించే కేంద్రాలుగా ఇకపై స్టార్టప్‌లు కొనసాగుతాయన్నారు. ఆధునిక శాస్త్రీయ విజ్ఞాన యుగంలో స్టార్టప్‌ల ఉనికి భారీగా పెరిగిందని, సమాన వాటా, సమానభాగస్వామ్యంతో పారిశ్రామిక రంగం వీటిద్వారా సుస్థిర అభివృద్ధితో ముందుకెళుతున్నాయన్నారు. ఆతకమనిర్భర్‌భారత్‌తో భారత్ వ్యాక్సిన్ వ్యూహం సఫలీకృతం అయిందని, ఫార్మారంగం, పరిశ్రమలు, విద్యా రంగం భాగస్వామ్యంతోకూడిన కొత్తశకానికి నాందిపలికిందన్నారు. భవిష్యత్తు సవాళ్లను కూడా ఎదుర్కొనేదిశగా ఈ వ్యూహం పనిచేస్తున్నదన్నారు. భారత్ బయో ఎకానమీ ఎనిమిదిరెట్లుపెరిగిందని, ప్రధాని మోడీ ముందుచూపువల్ల పది బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ ఆర్థికవ్యవస్థ 2022 నాటికి 80 బిలియన్ డాలర్లకు పెరిగిందన్నారు. బయోటెక్‌స్టార్టప్‌లు కూడా పెరిగాయన్నారు. ఎనిమిదేళ్లలో 52నుంచి ఇపుడు 5300 స్టార్టప్‌లకు పెరిగాయన్నారు. వీటిలో 1128 బయో టెక్ స్టార్టప్‌లు మరింత అభివృద్ధిపథంలో నడుస్తున్నాయన్నారు. స్వాస్థభారత్‌కు వ్యాక్సిన్ల వృద్ధిలో బయోటెక్నాలజీ విభాగం ఎంతో కీలకపాత్ర పోషించిందని భవిష్యత్తులో కూడా మరింతగా కృషి చేయగలదని మంత్రి ఆకాంక్షించారు.

## ప్రపంచదేశాల్లో 67.96 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

### 68 లక్షలకు చేరువవుతున్న మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.96 కోట్లమందికి కరోనా సోకిన వారిలో 67.97 లక్షలమంది చనిపోయారు. మరో 40,546 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.61 కోట్లమందికి కరోనాసోకి మరో 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6468 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమందిచనిపోయారు. మరో 7754 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.97 కోట్లకుపైగా నమోదు కాగా మరో 31.19లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.36 లక్షల మంది చనిపోయారు. మరో 15,525మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.97కోట్ల మందికి పైగా కరోనా కేసులుంటే వారిలో 13.50లక్షలమంది చనిపోయారు. మరో 10,188మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 6.62కోట్లకుపైగా నమోదు కాగా మరో 4.11 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తు న్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,576 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,58,097మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతమవుతున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,076 మందిచనిపోయారు. రికవరీలు1.38కోట్లకుపైగా నమోదుకాగా మరో1,34,825 మంది ఆందోళనకర పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో కొన సాగుతున్నట్లు తేలింది.

### జి 20 సదస్సు చర్చలను పక్కదారి పట్టించేందుకు

## పాశ్చాత్య దేశాలు విఫలయత్నం చేశాయి: రష్యా విమర్శ

**బెంగళూరు, ఫిబ్రవరి 26:** భారత్‌లో జరిగిన జి 20 ఆర్థిక మంత్రుల సమావేశంలో జరగాల్సిన చర్చలను పక్కదోవ పట్టించేందుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నించాయని రష్యా ఆరోపించింది. ఉక్రెయిన్ సంక్షోభంపై సదస్సు నుంచి సంయుక్త ప్రకటన చేయించేందుకు విఫలయత్నం చేశాయని విమర్శించింది." జి 20 సదస్సును అస్థిరపరిచేందుకు పశ్చిమ దేశాలు సమిష్టిగా ప్రయత్నాలు కొనసాగిస్తుండటం బాధాకరం. ఈ క్రమంలో వారి అజెండాను వేదికపై రుద్దేందుకు యత్నిస్తున్నారు. ఇది కచ్చితంగా బెదిరింపే.. ఉక్రెయిన్ సంక్షోభంపై వారి కోణంలోనే సంయుక్త ప్రకటన ఉండేలా లాబీయింగ్, అల్టిమేటంల ద్వారా బెదిరింపులకు పాల్పడు తున్నారు. వీలైనంత త్వరగా ఈ వినాశకర విధానాన్ని వదిలిపెట్టాలి. బహుకేంద్ర ప్రపంచం లక్ష్యాలను గుర్తించాల్సి అని రష్యా విదేశాంగశాఖ పేర్కొంది. జి 20ని ఆర్థిక వేదికగానే ఉంచాలని, భద్రతకు సంబంధించిన అంశాలను ఈ వేదిక ద్వారా జరిగే చర్చల్లోకి తీసుకురావొద్దని రష్యా స్పష్టం చేసింది.



ఉక్రెయిన్ సంక్షోభంపై సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడంతో సంయుక్త ప్రకటన లేకుండానే బెంగళూర్‌లో శనివారం జరిగిన జి 20 ఆర్థిక మంత్రుల సదస్సు ముగిసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండించాలని సదస్సులో పలు దేశాలు అభిప్రాయపడ్డాయి. అందుకు తగ్గట్లు ప్రకటన కూడా రూపొందించాయి.అయితే, రష్యా,చైనాలు దానిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. మరోవైపు జి 20 సదస్సుకు ఆతిథ్య దేశంగా ఉన్న భారత్ కూడా ఉక్రెయిన్ అంశాన్ని ప్రస్తావించడానికి ఇది సరైన వేదిక కాదని అభిప్రాయపడింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 214, మృతి ఒకరు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,86,017

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 214 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,017కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,099మంది కోలుకోగా 2149మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,769కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,548కి చేరగా,79,88,977 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,627కి చేరింది.అందులో 67,57,759మంది కోలుకున్నారు.71,585మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,670చేరింది.అందులో 40,33,120మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,840కి చేరింది. అందులో 35,56,715 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

### 1.1 బిలియన్ డాలర్ల రుణం పొందేందుకు

## ఐఎంఎఫ్ షరతులకు అంగీకరించిన పాక్



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 26:** అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) నుంచి అప్పు పొందేందుకు విధించిన ముందస్తు షరతుల్లో కీలకమైన వడ్డీ రేట్ పెంపునకు పాకిస్థాన్ అంగీకరించింది. మొదట అభ్యంతరాలు తెలిపిన పాక్ గత్యంతరంలేని పరిస్థితుల్లో ఐఎంఎఫ్ విధించిన ముందస్తు షరతులన్నిటికీ అంగీకరించక తప్పలేదు. ఇప్పటికే కొన్ని షరతులకు అంగీకరించిన పాక్..తాజాగా రుణ వడ్డీ రేట్‌ను 17 శాతం నుంచి 19 శాతానికి పెంచడానికి కూడా ఓకే చెప్పింది. దాంతో, 6.5 బిలియన్ డాలర్ల ఉద్దీపన ప్యాకేజీ కింద మొదటి విడతలో 1.1 బిలియన్‌డాలర్ల అత్యవసర రుణంమంజూరుకు మార్గం సుగమం అయింది. రుణానికి సంబంధించి ఐఎంఎఫ్ అధికారులతో జరిగిన వర్చువల్ చర్చల్లో ఈమేరకు అంగీకారం కుదిరినట్లు పాక్ ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొంది. ప్రస్తుతం రుణ వడ్డీ 17 శాతం ఉండగా, ఇప్పుడు మరో రెండు శాతం లేదా 200 బేసిస్ పాయింట్లు పెరగనుంది. గతంలో ఈ రుణ వడ్డీ గరిష్ఠంగా 1996 లో 19.5 శాతంగా రికార్డయింది. ఉద్దీపన ప్యాకేజీ కోసం పాకిస్థాన్ గత కొన్ని రోజులుగా ఐఎంఎఫ్‌తో చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలో ఐఎంఎఫ్ విధించిన షరతులకు పాక్ మొదట అంగీకరించలేదు.దాంతో, ఇటీవల పాక్‌కు వచ్చి చర్చలు జరిపిన ఐఎంఎఫ్ అధికారులు ఎలాంటి ఒప్పందాలు చేసుకోకుండానే తిరిగి అమెరికాకు వెళ్లిపోయారు. తాజాగా మరోసారి వర్చువల్‌గా జరిపిన చర్చల్లో వడ్డీరేట్ విషయంలో ఐఎంఎఫ్ విధించిన ముందస్తు షరతుకు పాక్ అంగీకరించింది.

## గుజరాత్‌లో మరోసారి భూకంపం

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 26:** గుజరాత్‌లో మరోసారి భూకంపం సంభవించింది. ఆదివారం మధ్యాహ్నం 3.21గంటల సమయంలో రిక్టర్‌స్కేలుపై 4.3 తీవ్రతతో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రాజ్‌కోట్‌కు ఉత్తరవాయవ్యంగా 270 కిలో మీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు సీస్మాలజీ కేంద్రం ప్రకటించింది. భూమిలో పదికిలోమీటర్ల లోతున భూకంపకేంద్రం ఉందని తెలిపింది. ఇప్పటివరకూ నష్టానికి సంబంధించి ఎలాంటి నివేదికలు అందలేదని అదికారులు తెలిపారు. ఉత్తరభారతంలో భూకంపాలు రావడం ఇది మూడోసారి. ఈనెల 22న ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో ప్రకంపనలు సంభవించాయి. భూకంపకేంద్రాన్ని నేపాల్‌లో గుర్తించారు. ఇదేనెల 4న గుజరాత్‌లోని అమ్రేలిలో భూకంపం సంభవించింది. ఉదయం 7.41 గంటలకు 3.2 తీవ్రతతో భూమి కంపించింది.రెండురోజుల వ్యవధిలోనే మూడుసార్లు భూప్రకంపనలు నమోదు కావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# ప్రయోగాలకు కేరాఫ్ ఆది సాయికుమార్



**హీరోగా 12ఏళ్ల సినీ కెరీర్**

సినిమా ప్రపంచంలో హీరోలు సక్సెస్ అవ్వటం ఒకెత్తయితే ఆ సక్సెస్‌ను కాపాడుకునేందుకు పడేకష్టం ఒకెత్తు.. అభిమానుల అంచనాలు అందుకుంటూ నిర్మాతలకు లాభాలు తెచ్చిపెట్టే హీరోగా నిలదొక్కుకోవటం ఎంతో కష్టం.. అయితే బాలీవుడ్‌కు సాయికుమార్ కుమారడిగా, వారసత్వ హీరోగా ఆది ఎంట్రీ ఇచ్చారు.. ప్రేమకావాలి చిత్రంతో హీరోగా పరిచయం అయ్యారు. తనకంటూ నటుడిగా ఓ ప్రత్యేక ముద్రను వేశారు.. ఆది నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టి నేటికి పన్నెండేళ్లు పూర్తయ్యాయి. ఈ పుష్కర కాలంలో ఆది ఎన్నో ప్రయోగాలు చేశారు. ఫలితంతో సంబంధం లేకుండా తన అభిమానులను అలరించేందుకు విభిన్న జానర్లను ప్రయత్నిస్తూనే వచ్చారు. ఆయన కెరీర్‌లో ప్రేమకావాలి. లవ్‌లీ, సుకుమా రుడు, శమంతకమణి, ఆపరేషన్ గోల్డ్‌ఫిష్, బుర్రకథ, శశి ఇలా అనే రకాల కాన్సెప్ట్‌లతో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించారు. గత ఏడాది అయిదు సినిమాలతో అభిమానుల ముందుకు వచ్చారు. కరోనా వల్ల ఆది నటించిన సినిమాలు కాస్త ఆలస్యం అయ్యాయి. దీంతో గత ఏడాది తీన్‌మార్‌ఖాన్, క్రేజీఫెలో బ్లాక్, అతిథి దేవోభవ, టాప్‌గేర్ అంటూ ఇలా వరుసగా ప్రేక్షకుల ముందకు వచ్చారు. చివరిగా వచ్చి టాప్‌గేర్ సినిమాకు కూడ మంచి స్పందన వచ్చింది. ఇపుడు ఆది సాయికుమార్ ఓటిటిలోనూ ఎంట్రీ ఇచ్చారు. పులి మేక అనే వెబ్‌సిరీస్‌లో నటించారు.. ప్రస్తుతం ఈ వెబ్‌సిరీస్ జీ5లో ట్రెండ్ అవుతోంది.. ఫోరెన్సిక్ టీమ్ హెడ్ ప్రభాకర్ శర్మ పాత్రలో ఆది కన్పించిన తీరు, నటించిన సీన్ల గురించి అంతా చర్చించుకుంటున్నారు.. ఓవైపు సినిమాలతో బిజీగా ఉన్నా కూడ ఇలా ఓటిటిలోనూ నటించి ఇపుడు ట్రెండింగ్‌లోకి వచ్చారు. ఇలా ఆది తన పన్నెండేళ్ల కెరీర్‌లోఎన్నో ప్రయోగాలు చేశారు. మంచిసినిమాలు ప్రేక్షకులకు అందించాలనే ప్రయత్నాన్ని మాత్రం ఎపుడూ ఆపలేదు.. త్వరలోనే ఆది నుంచి రాబోతున్న కొత్త ప్రాజెక్టుల వివరాలు అధికారికంగా ప్రకటించనున్నారు.

# 'దిల్ వాలా'

పూలరంగడు, చుట్టాలబ్బాయి వంటి సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు వీరభద్రమ్ చౌదరి దర్శకత్వంలో నరేష్ అగస్త్య హీరోగా డెక్కన్ డ్రీమ్స్ వర్క్స్ బ్యానర్‌పై నభిషేక్ తూము నర్సింహం పటేల్ నిర్మిస్తున్న చిత్రం దిల్‌వాలా, క్రైమ్‌కామెడీ జోనర్‌లో



రూపు దిద్దుకుంటున్న ఈచిత్రం వైజాగ్‌లో కంటిన్యూస్‌గా 20 రోజుల షూటింగ్‌తో టాకీపార్ట్ పూర్తిచేసుకుంది. వైజాగ్ షెడ్యూల్‌లో నరేష్ అగస్త్య, రాజేంద్రప్రసాద్, హీరోయిన్ శ్వేత అవస్తి, సెకండ్ హీరోయిన్ ప్రగ్యానైనా, ఆలీ రెజాలపై కీలకసన్నివేశాలతోపాటు ఓ పాటను చిత్రీకరించారు. దీంతో 95శాతం చిత్రీకరణ పూర్తయింది.. మరో రెండు పాటల చిత్రీకరణ మిగిలి ఉంది.. ఈ రెండు పాటలను బ్యాంకాక్‌లో ప్లాన్‌చేస్తున్నారు. ఏప్రిల్‌లో విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.

# 'బలగం' సినిమాలో అద్భుతం జరిగింది

దిల్‌రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్న చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి , మురళీధర్‌గౌడ్ తదితరులు నటిస్తున్నారు. వేణు ఎల్లండి దర్శకత్వం వహించారు. ఈసినిమా సెన్సార్ పూర్తిచేసుకుంది.. మార్చి 3న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈక్రమంలో సినిమానుంచి మూడవ పాటను విడుదల చేశారు.



ఈపాటను మామిడి హరికృష్ణ విడుదల చేశారు. ఇప్పటిదాకా సినీ ప్రపంచంలో ఎన్నో రకాల చిత్రాలు వచ్చాయని, మెయిన్‌స్ట్రీమ్ కమర్షియల్ ఫార్మాట్‌లో ఓ చక్కటి బతుకు చిత్రాన్ని తీయొచ్చని నిర్మించారన్నారు. ఇది గేమ్ చేంజర్ సినిమా అవుతుందన్నారు. కొత్త ఆలోచనలతో సినిమాను తీశారన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, ఇప్పటిదాకా నాలుగు షోలు వేశామన్నారు. ఇది సినిమా కాదు జీవితం అని సెన్సార్‌వారు ప్రశంసించినటన్టు తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు భీమ్స్, డైరెక్టర్ వేణు, ప్రియదర్శి మాట్లాడారు.

# నూతన నిర్మాణ సంస్థ ఎఎస్ఆర్ లాంచ్

భారీ బడ్జెట్ చిత్రాలు మాత్రమే థియేటర్లలో విడుదల అవుతూచిన్న బడ్జెట్ చిత్రాలు విడుదలకు నోచుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారికి చేయూత నిచ్చేందుకు ముందుకు వచ్చారు ప్రముఖ వ్యాపారవేత్త బి.శ్రీరంగం శ్రీనివాస్. తను చేపట్టిన ప్రతిపనిలోనూ




సక్సెస్ సాధిస్తూ రాణిస్తున్నారు. తనకు సినిమాపై ఉన్న ఆసక్తితో నూతనంగా ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి ఎఎస్ఆర్ పేరుతో సినిమా రంగంలోకి అడుగుపెడుతున్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. ప్రముఖ దర్శకుడు సముద్ర, నిర్మాతలు శోభారాణి, లగడపాటి శ్రీనివాస్, అర్జున్, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ బి.సత్యనారాయణ,ఎల్‌బి నగర్ పివికె మల్టీప్లెక్స్ అధినేత పి.విజయ్‌కుమార్ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సంస్థ లోగోను విడుదల చేశారు.

# 'బిగ్ స్నేక్ కింగ్' రిలీజ్ డేట్

ఏలూరు సురేంద్రరెడ్డి సమర్పణలో బుద్ధ భగవాన్ ప్రై.లి. పతాకంపై వస్తున్న సినిమా బిగ్ స్నేక్ కింగ్.. ట్రైలర్‌కు మంచిస్పందన వచ్చింది. ఈ సందర్భంగా సురేంద్రరెడ్డి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా మార్చి 3న





అన్ని భాషల్లో విడుదల అవుతుందన్నారు. తెలుగులోతాను రిలీజ్ చేస్తున్నానని అన్నారు. కథ విషయానికొస్తే.. చైనాలోని ఒక గ్రామానికి చెందిన లీ.. కొందరు గ్రామస్థులను అక్రమ తవ్వకాల కోసం ఒక గుహ దగ్గరకు వెళతారు. అయితే వారి కారణంగా వందేళ్లుగా నిద్రపోతున్న అతిపెద్ద పాము నిద్ర లేస్తుంది.. దీని నుంచి తప్పించుకునే ప్రయత్నంలో లీ మాత్రమే బతికి బయటపడతాడు.. కొన్ని రోజుల తర్వాత దాన్ని తరిమి కొట్టటానికి గ్రామస్థులు యాగాలు చేయటం ప్రారంభిస్తారు. మహారాజు కుమారుడు చింగ్ చాంగ్ వచ్చి ఆ గ్రామానికి సాయం చేస్తాడు. లీ కుమార్తె మింగ్ యు అతనితో కలిసి గ్రామస్థులను దూరంగా పంపి ఆ పెద్దపామును డైనమైట్ బాంబ్‌తో పంపిస్తారు. చివరగా భూమిపై ఏ ప్రాణికి హాని చేయకూడదని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేస్తారు. ఈసిరీస్‌లో వాళ్లు దాదాపు 10 చిత్రాలు చేశారని, వాటిని తానే నెలకి ఒకటి చొప్పున రిలీజ్ చేస్తున్నానని అన్నారు. మార్చి3న తెలుగు ప్రేక్షకులకు ఈచిత్రాన్ని చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు,.

# 'యాంగర్ టేల్స్'ట్రైలర్ రిలీజ్

రోజువారి జీవితంలో అసహనం, చిరాకు, విసుగు తెప్పించే పరిస్థితులు మధ్య కోపాన్ని అనుచుకోవటం, దాచుకోవటం కత్తిమీద సాము వంటిదే అవుతుంది.. అలాంటి విపరీతమైన పరిస్థితుల్లో కొన్ని సంఘటనల మధ్య ఇరుకున్న పాత్రల కోపాలు, ప్రతిచర్యలు స్వభావానుసారంగా ఎలా బయట పడ్డాయి.. వాటివల్ల ఏం జరిగింది.. వంటి ఆసక్తికరమైన సన్నివేశాలతో వాస్తవానికి దగ్గరగా చూపించారు. యాంగర్ టేల్స్ ట్రైలర్.. తిలక్ ప్రభాత దర్శకత్వంలోశ్రీధర్‌రెడ్డి, సుహాస్ నిర్మిస్తున్న ఈచిత్రంలో వాస్తవాలకు దగ్గరగా ఉండే పాత్రల కోసం చుట్టూ తిరిగే కథ .. ఉత్కంఠభరితమైన స్క్రీన్‌ప్లే, ఆకట్టుకునే నేపథ్య సంగీతం, వెంకటేష్ మహా సుహాస్, బిందు మాధవి, తరుణ్‌భాస్కర్, మడోన్నా సెబాస్టియన్ వంటి భారీ తారగణంతో అనూహ్యమైన అంచనాల మధ్య యాంగర్ టేల్స్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మార్చి 9న విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.



# 'భువన విజయమ్' ఫస్ట్‌లుక్

సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిశోర్, ధనరాజ్. నూతన దర్శకుడు యలమంచిలి చరణ్, హిమాలయ స్టూడియో మాస్టర్స్, మిర్త్ మీడియా కామెడీ డ్రామా భువన విజయమ్. ఫస్ట్‌లుక్ ను తాజగా విడుదల చేశారు. వేసవిలో విడుదలకు సిద్ధమవుతోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను దర్శకుడు వేణు ఉడుగుల విడుదల చేశారు. పోస్టర్‌లో ప్రధాన తారాగణం సునీల్, శ్రీనివాస్‌రెడ్డి వెన్నెల కిశోర్, వైవా హర్ష, బిగ్‌బాస్ వాసంతి థర్టీ ఇయర్స్ పృధ్వీ,, ధనరాజ్ సీరియస్ లుక్‌లో



కన్పించటం క్యూరియాసిటీని పెంచింది.. శ్రీమతి లక్ష్మీ సమర్పిస్తున్న ఈచిత్రంలో గోపరాజు రమణ, రాజ్ తిరందాసు, జబర్దస్త్ రాఘవ, అనంత్, సోనియా చౌదరి , స్నేహల్ కామత్, తదితరులు నటిస్తున్నారు. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు. వేసవిలో ఈసినిమా విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'దోచేవారెవరురా..'

ఐక్యూ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణవ చంద్ర, మాళవిక సతీషన్ అజయ్ గోష్ తదితరులు నటీనటులుగా సీనియర్ దర్శకుడు శివ నాగేశ్వరరావు దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం దోచేవారెవరురా... బొడ్డు కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో కోట శ్రీనివాసరావు, తనికెళ్ళ భరణి, బెనర్జీ అతిథి పాత్రల్లో కన్పించనున్నారు. ఇప్పటికే దర్శకుడు రాంగోపాల్‌వర్మ విడుదల



చేసిన ఫస్ట్‌లుక్‌కు , రాజమౌళి విడుదల చేసిన టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి11న విడుదల కానుంది.. ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ విడుదల చేశారు. ఉత్తేజ్, హర్షవర్ధన్, దర్శకుడు ప్రణీత్‌లు యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు. ఈసందర్భంగా హరీశ్ శంకర్ మాట్లాడుతూ, ప్రతి హీరోలో ఒక డైరెక్టర్ ఉంటాడని, ప్రతి డైరెక్టర్‌లో ఒక హీరో ఉంటాడని అన్నారు. అయితే వీరిలోని వారు వారిలోని వీరు బయటకు రాకూడదు.అని ఒక సందర్భంలో చెప్పారని అన్నారు. అలాగే చాలా మంది సినిమాను సెలక్ట్ చేసుకున్నాం అంటారని, కానీ సినిమా మీద ప్యాషన్ ఉన్నవాడిని సినిమానే.. మనల్ని సెలక్ట్‌చేసుకుంటుందని తప్ప, సినిమాను మనం సెలక్ట్ చేసుకోమని అన్నారు. శివనాగేశ్వర రావుగారు చాలా సెన్సాఫ్ హ్యూమర్ ఉన్న వ్యక్తి అని అన్నారు. తను ఎన్నో మంచి సినిమాలను ప్రేక్షకులకు అందించారన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు శివనాగేశ్వరరావు, చిత్ర నిర్మాత బొడ్డు కోటేశ్వరరావు, నటుడు ఉత్తేజ్, డైరెక్టర్ ప్రణీత్, అజయ్ ఘోష్, చిత్ర హీరో ప్రణవ్ చంద్ర, జెమిని సురేష్, హీరోయిన్ మాళవిక, ప్రణతి తదితరులు మాట్లాడారు.




న్యూ ఫొటోషూట్ రష్మిక మందన్నా

# 'రావణాసుర' షూటింగ్ కంప్లీట్

మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్ వర్మ కాంబినేషన్‌లో అభిషేక్ పిక్చర్స్, ఆర్టీ టీమ్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న హైఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర.. షూటింగ్ ఆదివారంతో పూర్తయింది.. ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో రవితేజ, హీరో హీరో



యిన్లపై వేసి భారీ సెట్‌లో శేఖర్ మాస్టర్ పర్యవేక్షణలో ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. సుధీర్‌వర్మ పర్ఫెక్ట్ ప్లానింగ్ వల్ల షూటింగ్ పార్ట్ అనుకున్న సమయానికి పూర్తయ్యేలా చేసింది. భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుశాంత్ కీలకపాత్రలో కన్పించనున్నారు. అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగరకర్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్ 7న రావణాసుర చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

## టీడీపీ ఆత్మీయ సమ్మేళనం



మందస, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండలంలో హరిపురం గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతు శిరీష ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను మరియు సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు. శిరీష మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు సైనికులు వలె పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిరీషతో పాటు జీకేనాయుడు, భావన దుర్యోధన, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడుల

గార, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చునని సెమినిస్ విత్తన సంస్థ టి.ఎస్.ఎం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం కోర్ని గ్రామంలో జరిగిన మిరప రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని అన్నారు. ఎస్.వి.హెచ్.ఎ 9093 రకంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆయన తెలిపారు. అలాగే పంటలకు వచ్చే చీడపీడల నివారణకు బాయర్ క్రాప్ సైన్స్ మరియు ఎస్.హెచ్.పి 4884 పురుగు మందులు వాడాలని బిజినెస్ మేనేజర్ అచ్యుత్ తెలిపారు. పై కార్యక్రమంలో గున్న రాజారావు, ఎవి సిహెచ్ నాయుడు ముద్దపు రమేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన రాజమ్మ తల్లి యాత్ర

గార, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

వత్స వలసలోని రాజమ్మ సంబరాలు 4వ వారం సంబరం ఆదివారం ముగిసింది. ఈ సంబరాలకు సంబంధించి ఎటువంటి సంఘటనలు జరగకుండా అలాగే ట్రాఫిక్ సమస్య లేకుండా గార ఎస్సై పి.మధుసూదనరావు బందోబస్తు నిర్వహించారు.

## ఎంపిపి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

సోంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



సోంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ఆధ్వర్యంలో మండలంలో ఉన్న సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ డాక్టర్ దాసుతో పాటు మత్స్యకార డైరెక్టర్ మద్దు రాజారావు, మంగి గణపతి, వైస్ ఎంపీపీ రేగు ప్రేమ, ఎంపీడీఓ వెంకటరమణ, మండలంలో గల వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



మందస, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండలంలో బేతాళపురం పంచాయతీలో సిగలపుట్టుగ గ్రామంలో మద్దు రామారావు (45) గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. రామారావుకి భార్య మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు. గుజరాత్‌లో ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్న రామారావు వారం క్రితం చిన్నాన్న కుమారుడి పెళ్లికి వచ్చారు. ఇంతలోనే ఘోరం జరిగిందని గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామంలో అందరితో మంచితనంతో ఉన్న రామారావుకి గ్రామపెద్దలు, యువకులు శ్రద్ధాంజలి ఘటించారు.

## మేఘవరంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, మేఘవరం పంచాయతీలో సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గంగాధర్ నర్సింగ్‌హోం ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి మేరుగు రాజేశ్వరి అప్పారావు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం జెడ్పీటిసి పాల వసంతరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పల్లెల్లో ప్రజలకు ఉచితంగా చికిత్స చేసి మందులుపంపిణీ చేస్తున్న గంగాధర్ నర్సింగ్ హోం వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్యశిబిరాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మండల పరిధిలో మరిన్ని పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు నక్క భీమారావు, కోటబొమ్మాళి మండల వైస్ ఎంపీపీ దుక్క రామకృష్ణరెడ్డి, అక్కయ్యవలస సర్పంచ్ సుంకరి జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ సూరాడ రాజారావు, సీనియర్ నాయకులు పరపటి మేనకేతన్‌రెడ్డి, తిప్పన వసంతరెడ్డి, తిప్పన మణికంఠరెడ్డి, తిప్పన శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, అబ్బాయ్‌రెడ్డి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌బాబుతో కలిసి నడిచిన కలమట

పాతపట్నం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ యువనేత రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న యువగళం పాదయాత్రలో చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పర్యటనలో పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కలమట వెంకట రమణ, మాజీ మంత్రి, యువ నాయకుడు నారా లోకేష్‌బాబుతో కలిసి సంఘీభావం వ్యక్తం చేసి కలమట పాదయాత్రలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యువగళంకు ఆదరణ అభిమానం ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని లోకేష్‌బాబుకు అభినందించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. కలమటతో పాటు నియోజకవర్గం నుంచి ఆయా మండలాలకు చెందిన టీడీపీ నాయకులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

## మంచు చంద్రయ్యకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



పాతపట్నం మండల కొరసవాడకు చెందిన మంచు చంద్రయ్య రాష్ట్ర దేవాంగుల సంఘ డైరెక్టర్‌గా నియమితులైనందుకు పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అభినందనలు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం చంద్రయ్యకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలుపుతూ దేవాంగులకు ఆ సంఘానికి సేవలు చేస్తూ వైసీపీ పార్టీకి, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం చంద్రయ్య దేవాంగుల సంఘ నాయకులతో వచ్చి ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఘన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ అహర్నిశలు శ్రమించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, అదేవిధంగా ఇంతటి గుర్తింపు వచ్చినందుకు ఎమ్మెల్యే రెడ్డి శాంతికి, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, కొరసవాడ, కాగువాడ సర్పంచ్‌లు డొక్కర ఉమా, నల్లి రాజారావులు, కాగువాడ ఎంపీటిసి అమర ఉష, కాగువాడ వైస్ సర్పంచ్ మధు, కోఆప్షన్ మెంబర్ మాధవ పొల్లాయి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏనుగుతల సూర్యం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, కోదూరు సర్పంచ్ పనుకు మోహనరావు, చేనేత కార్మికులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండస్ ప్రతిభా పరీక్షకు విశేష స్పందన

పాతపట్నం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



రొంపివలస ఉన్నతపాఠశాలలో జరిగిన ఇండస్ ప్రతిభా పరీక్షకు వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచి 140 మంది 9వ తరగతి విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వల్లభవరావు పర్యవేక్షణలో జరిగినట్లు నిర్వాహకులు రమణ, హేమసుందర్, ఈశ్వరరావు తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించి 10వ తరగతిలో స్టడీ మెటీరియల్, మెమెంటోలు అందిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రమణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభ వెలికి తీయడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

## జిల్లా మాజీ సైనికుల జనరల్ బాడీ సమావేశం

ఆమదాలవలస, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



జిల్లాలోని మాజీ సైనికులు, వీర మాతలు మరియు సైనిక వితంతువుల జనరల్ బాడీ మీటింగ్ పెద్ద రెల్లివీధిలో తమ కార్యాలయం ఆవరణలో ఆదివారం జరిగిందని శ్రీకాకుళం జిల్లా మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షుడు పూర్ణచంద్రరావు కటకం తెలిపారు. ముఖ్యంగా మాజీ సైనికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక మార్గాలు వున్నాయని వాటిని ఎలా వినియోగించుకోవాలో అని వాటిని వివరించేందుకు బయట నుంచి ఎక్స్‌పర్ట్స్ రియల్ ఎస్టేట్ రంగంలో ఈశ్వర్ చంద్ర అలానే సెక్యూరిటీ రంగంలో అగ్గల హనుమంతరావు వచ్చి తమతమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఓఆర్ఓపి 2 లో తమకి జరిగిన అన్యాయాలకు తమ వంతు ప్రొటెస్ట్ చేస్తామని వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇచ్చి తద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తామని నిర్ణయించారు. త్వరలో ఈ కార్యక్రమం వుంటుందని అన్నారు. అలానే రథసప్తమి రోజున భక్తుల సేవలో పాల్గొన్న మాజీ సైనికులకు మెమోంటోలతో సత్కరించి ఇలా ప్రతి ఒక్కరు సొసైటీ గురించి చేసే సేవలో అందరూ పాల్గొనాలని మాజీ సైనికుల అందరికీ అభినందనలు తెలుపుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మాజీ సైనికుల సమాఖ్య చైర్మన్, గ్రూప్ కెప్టెన్ పి.ఈశ్వరరావు, గౌరవ చైర్మన్ ఎస్.ఎస్.ఎల్.మూర్తి, గౌరవ ప్రెసిడెంట్ బి.సంజీవరావు, మరొక గౌరవ ప్రెసిడెంట్ టి.కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్ వి.సూర్యనారాయణ, జాయింట్ సెక్రటరీ పి.మురళీధరరావు, ట్రెజరర్ ఐ.ఢిల్లేశ్వరరావు, మహిళా సెక్రటరీ పి.పద్మావతి, పెనాన్షియల్ అడ్వైజర్ ఎ.వి.జగన్మోహన్‌రావు, కరస్పాండెంట్ టి.జనార్ధనరావు, సభ్యులు ఎస్.లక్ష్మణరావు, ఎస్.రామకృష్ణ, ఎం.సింహాచలం, వి.గౌరీశంకర్, డి.విజయలక్ష్మి, పి.భారతమ్మ, కె.జగ్గమ్మ మరియు జిల్లా నలుమూలల నుంచి మాజీ సైనికులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరపున ఇంటింట ప్రచారం

ఆమదాలవలస, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమదాలవలస నియోజకవర్గం, మున్సిపాలిటీ కృష్ణాపురం వార్డులో గల పట్టభద్రుల ఓటర్లను కలిసి జగనన్న పాలన గూర్చి వివరిస్తూ తమ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు 1వ ప్రాధాన్యత ఓటు వేయమని కోరిన ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు చింతాడ రవికుమార్. రాష్ట్ర చరిత్రలో ఏ రాజకీయ నాయకులు చేయనంతగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మన జిల్లాకు జగనన్న చేసియున్నారని, మన ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రత్యేకించి లబ్ధి చేకూరే విధంగా మన రాష్ట్రానికి రాజధానిగా విశాఖపట్నంను ప్రకటించి మన ఉత్తరాంధ్ర ప్రాంత యువతకు, ప్రజానీకానికి ఎంతో మేలు చేయడం జరిగిందన్నారు. రాజధానిగా విశాఖపట్నం మన ఉత్తరాంధ్ర ప్రాంత వాసులకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా మన ఉత్తరాంధ్ర ప్రాంత భూముల విలువలు పెరిగి ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతోలాభ పడతారని రవికుమార్ అన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సుమారు 2లక్షల ఉద్యోగాలు ఇచ్చి చదువుకున్న యువతకు ఉపాధి కల్పనలో కాని, విద్య విధానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని సంస్కరించడంలో కాని జగనన్నకు ఉన్న నిబద్ధతను గుర్తించి విద్యావంతులమైన మనం జగనన్నకు మద్దతు తెలియజేయాలని అందుకు వచ్చే నెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో మన వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు 1వ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఓటరుపేరు, పోలింగ్ కేంద్రం అడ్రస్, పోలింగ్ బూత్ నంబర్ల వివరాలతో కూడిన కరపత్రాలను కూడా ఓటర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## 'అమృత ఆహారం'తోనే మనిషి మంచి ఆరోగ్యం సాధించవచ్చు



కొత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

అమృత ఆహారంతోనే మనిషి మంచి ఆరోగ్యాన్ని సాధించవచ్చని ప్రపంచ ఆరోగ్య పోకడలు గ్రహించి సకల రోగాలకు కారణాలను అవపోశన చేసిన వైద్యులు పార్వతీపురం మన్యం జిల్లా వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ రామ్మోహనరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తూరు రామాలయంలో పాతపట్నం నియోజకవర్గ నేత, కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఆధ్వర్యంలో అమృత ఆహారంపై అవగాహన సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఆహారం మారితే ఖచ్చితంగా ఆరోగ్యం మారుతుందన్నారు. ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరూ ఎన్నో రకాల ఆరోగ్యసమస్యలతో సతమతమవుతున్న సంగతిని గుర్తు చేశారు. అలాగే వాటి నివారణ గురించి సదస్సుకు హాజరైన వారందరికీ అవగాహన కల్పించారు. అంతకంటే ముందు కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ డాక్టర్ రామ్మోహనరావు వైద్య వ్యక్తిగత నేపథ్యం గురించి తెలిపారు. ఇంత వరకూ 30వేలకు పైగా ఆపరేషన్లు చేసిన ఘనత ఆయనకే దక్కిందని ఆయన గొప్పతనాన్ని తెలియజేశారు. కావున డాక్టర్ రామ్మోహనరావు సూచనలు ప్రతి ఒక్కరూ తూచ తప్పకుండా పాటించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పాతపట్నం జెడ్పీటిసి లింగాల ఉషారాణి హిరమండలం ఎంపిపి తూలుగు మేనక లింగాల మధుబాబు, తూలుగు తిరుపతిరావు, విశ్రాంత సివిల్ సర్జన్ శశిభూషణరావులతో పాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వందలాది మంది గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నారా లోకేష్ చంద్రగిరి పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కలమట

కొత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్ర గురించి పాఠకులందరికీ తెల్సిన విషయమే. ఈ మేరకు ఆదివారం పాతపట్నం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం తెదేపా ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొని ఆయనను మర్యాదపూర్వకంగా నారా లోకేష్‌బాబుతో కలిసి కొంత దూరం పాటు నడిచి వెళ్లినట్లు స్థానిక తెదేపా వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా నారా లోకేష్ పాతపట్నం నియోజకవర్గం పరిస్థితులను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. రానున్న 2024 ఎన్నికల్లో నియోజకవర్గంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని ఆయన కలమటకు సూచించినట్లు తెలిసింది. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తితో పాటు పాతపట్నం నియోజకవర్గానికి చెందిన కొంత మంది తెదేపా శ్రేణులు, ముఖ్య నేతలు కూడా హాజరయ్యారు.

## ఇద్దరు ఈదుపురం విద్యార్థులు అదృశ్యం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఈదుపురం కంద్రవార్డు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అదృశ్యమైనట్లు రూరల్‌పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. 9వ తరగతి చదువుతున్న గయా దిలీప్‌బెహరా, 10వ తరగతి చదువుతున్న గయా రవీంద్రబెహరాలు కనిపించడం లేదంటూ గయా లక్ష్మణబెహరా ఫిర్యాదు చేశారు. దిలీప్ బెహరా సైకిల్ తొక్కుతూ పడిపోవడంతో పాఠశాలకు వెళ్లడం లేదని ఇటీవల ఈ విషయమై మందలించడంతో పక్కింటిలో ఉన్న రవీంద్ర బెహరాతో కలిసి ఈ నెల 24న స్కూల్‌కు వెళ్తామని చెప్పి తిరిగి ఇంటికి చేరలేదని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రూరల్ ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెదేపా ఎమ్మెల్సీని గెలిపించండి



కంచిలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ మద్ధతుదారు ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఆదివారం కంచిలి మండలం ఎంఎస్‌పల్లి గ్రామంలో గ్రాడ్యుయేట్ చేసిన అభ్యర్థులకు కలిసి కరపత్రాలను అందజేశారు. తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థిగా నిలబడిన చిరంజీవిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, బుడ్డెపు కామేష్‌రెడ్డి, వాసాల రమేష్, బొడ్డ హరిబాబు, కొత్తకోట శ్రీకాంత్, పైల రామారావు, పైల సూర్యనారాయణరెడ్డి, సిద్ధూ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ఎంపిడిఓకు ఆహ్వానం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మార్చి నెల 1న శ్రీకాకుళం వస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ పర్యటన నేపథ్యంలో కోటబొమ్మాళి తాలుకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రఘుపాత్రుని యోగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కృష్ణప్రసాద్, కార్యదర్శి బోకర నరేష్‌లు ఎంపిడిఓ ఫణేంద్రకుమార్‌కు మండల పరిషత్‌సిబ్బందికి ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండలంలోని కురుడు పంచాయతీ పరిధి పాకివలస గ్రామానికి చెందిన రొక్కం యంకమ్మ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో అదే పంచాయతీకి చెందిన పలువురు సీనియర్ టీడీపీ కార్యకర్తలు ఆదివారం పరామర్శించారు. ఈ మేరకు గంగు సుదర్శనరావు, చింతల సింహాచలం, బోర అప్పారావులు పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే టెక్కలి శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మృతురాలి కుమారుడు జగన్‌తో పాటు చరవాణిలో మాట్లాడి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని ఉద్యమాల ద్వారా రక్షించుకుందాం



కొత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యారంగాన్ని ఉద్యమాల ద్వారా రక్షించుకుందాం విద్యపై దాడి మన కర్తవ్యం అనే సదస్సును మండల కేంద్రమైన కొత్తూరులో ఆదివారం సత్యసాయి కళ్యాణమండపంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.మాధవరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎంఎల్‌సి ఐ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానం పేరిట ప్రభుత్వ విద్యారంగాన్ని ముక్కలు చేయడం, విద్యారంగానికి పునాదిగా ఉన్న ప్రాథమిక పాఠశాలలను ధ్వంసం చేయడం, బలవంతంగా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులపై రుద్దడం, ఉపాధ్యాయులపై మానసిక ఒత్తిడిని, దాడిని కొనసాగించడం ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేసే అంశాలను తెలిపారు. ఈ విధానాలను ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. శాసన మండలిలో విద్యారంగానికి సంబంధించిన అన్ని అంశాలను ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) ఎంఎల్‌సిలుగా ప్రశ్నిస్తామన్నారు. సదస్సులో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్, జిల్లా సహాధ్యక్షులు లండ బాబురావు, జిల్లా కార్యదర్శిలు ఎం.వి.రమణ, శ్రీరంగనాయకులు, మన్యం జిల్లా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దండు ప్రకాశరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మక అప్పన్న, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవడానికి పోరాటాలు నిర్వహణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సదస్సుకు యుటిఎఫ్ కొత్తూరు, హిరమండలం, పాతపట్నం, ఎల్.ఎన్.పేట, మెళియాపుట్టి మండలాల నాయకులు బి.పురుషోత్తం, క్రాంతికుమార్, బోడ శ్రీను, విజయ్, నారా శంకర్, ఎల్.వి.రమణ, ఎ.నారాయణ, రాధాకృష్ణ, జయరాం, చిన్నారావు, లచ్చయ్య, అప్పలస్వామి, శంకర్, సిద్దేశ్వర, లక్ష్మణరావు, కొండలరావు, తదితరులు నాయకత్వం వహించారు.

## పోలీసుల ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమాలు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా ఎస్పి రాధిక ఆధ్వర్యంలో స్ఫూర్తి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో మహిళల భద్రత పోలీసులు బాధ్యత అనే అంశంపై సంతబొమ్మాళి మండలం, నౌపడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు నౌపడలోని హైస్కూల్, కళాశాల, సీతానగరం ఎంపీపీ స్కూల్, చిన్న మర్రిపాడు ప్రాథమిక పాఠశాలలో కళాబృందాలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నౌపడ ఎస్సై లావణ్య మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాలపై ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు నిరోధించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నౌపడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉదయం పూట పాఠశాలల్లో చైతన్య కార్యక్రమాలు, సాయంత్రం గ్రామాల్లో స్ఫూర్తి పోలీస్ కళా బృందంతో నాటికలు ప్రదర్శిస్తున్నామన్నారు. ఎస్పి రాధిక వినూత్న ఆలోచనతో ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంతో మహిళల్లో చైతన్యం కలుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మెట్ట చంద్రరావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకరి రక్తదానంతో ముగ్గురికి ప్రాణదానం

### రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



ఒకరి రక్తదానంతో ముగ్గురికి ప్రాణదానం చేయవచ్చునని, విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం స్ఫూర్తిదాయకమని జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ పి.జగన్మోహనరావు కొనియాడారు. యువత దీన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక పిఎన్.కాలనీలో గల న్యూసెంట్రల్ స్కూల్ నందు పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానంపై విద్యార్థులే వారి తల్లిదండ్రులు, బంధువులు రక్తదానం చేసేలా అవగాహన కల్పించడం స్ఫూర్తిదాయకమన్నారు. సుమారు 300 మంది రక్తదానం చేయడం ఆనందదాయకమన్నారు. రక్తదానం చేయడం వలన అనారోగ్యం పాలవుతారనే అపోహలు విడనాడాలని, ఆరోగ్యవంతులైన వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చుని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి రక్తనిల్వలు పెంపొందించేందుకు సహకరించాలన్నారు. అనంతరం రక్తదాతలకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కొందరు విద్యార్థులు10 నుంచి 20 మంది వరకురక్తదాతలను తీసుకు వచ్చారని, ఇదే స్ఫూర్తితో మరింత మంది ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరానికి రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు, గాంధీ మందిర వ్యవస్థాపక సభ్యులు ఎం.వి.ఎస్.ఎస్.శాస్త్రి, నిక్కు అప్పన్న, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

27-2Pg10:Layout 1 2/27/23 1:06 AM Page 1





# పాక్‌స్టేడియంలో దొంగలుపడ్డారు..

## సెక్యూరిటీ కెమెరాల చోరీ

**కరాచి:** పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో వింత సంఘటన చోటుచేసుకుంది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో పిఎస్ఎల్‌మ్యాచ్‌నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసారు. అక్కడ సిసిటివి కేమేరాలు కూడా ఏర్పాటుచేసారు. మ్యాచ్‌లైవ్ టెలికాస్ట్‌కోసం సామగ్రిని కూడా సిద్ధంచేసారు. ఈ విషయం తెలుసుకున్న కొందరికి ఆ సామగ్రిపై కన్నుపడింది. భద్రతకోసం ఉంచిన ఎనిమిది సెక్యూరిటీ కెమేరాలను కొందరు దొంగలు దోచుకెళ్లారు.
వీళ్లు తీసుకెళ్లడం స్టేడియం బయట ఉన్న సిసి కెమేరాల్లో రికార్డయింది. ఈ కెమేరాలతోపాటు మ్యాచ్‌లను లైవ్ టెలికాస్టింగ్‌చేసేందుకు ఉపయోగించే రికార్డింగ్ మానిటర్‌లను కూడా దొంగలు ఎత్తుకెళ్లారు. వీటి విలువ కొన్ని లక్షల్లోనే ఉంటుందని స్టేడియం నిర్వాహకులు చెప్పారు. కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తుప్రారంభించినా నిందితులు ఎవరూ కూడా పోలీసులకు చిక్కలేదు. పిఎస్ఎల్ లీగ్‌లో సెక్యూరిటీ సమస్యలు ఎక్కువ ఉన్నాయి. మ్యాచ్‌లు జరుగుతున్నప్రతిచోటా ఈ సమస్యలు ఎదురవుతున్నాయి. పాక్ సూపర్‌లీగ్ నిర్వాహకులు ప్రభుత్వానికి నయాపైసా కూడా ఇవ్వలేదని తేలింది. దాంతో పంజాబ్‌ప్రభుత్వం ఈమ్యాచ్‌లకు సెక్యూరిటీ ఇచ్చేందుకు నిరాకరిస్తోంది.



## అశ్విన్‌ను ఊరిస్తున్న అరుదైన రికార్డు

**ఇండోర్:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ మూడో టెస్టులో స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను అరుదైన రికార్డు ఊరిస్తోంది. ఈ ట్రోఫీలో అశ్విన్‌మరో తొమ్మిది వికెట్లు తీస్తే అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా ఈట్రోఫీలో రికార్డుసాధిస్తాడు. ఇప్పటివరకూ ఈరికార్డులో అనిల్‌కుంబ్లే 111 వికెట్లతో టాప్‌లో ఉన్నాడు. కానీ ఇప్పటికే బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో 103 వికెట్లుతీసిన రవిచంద్రన్ అశ్విన్ మరో తొమ్మిది వికెట్లు తీసి అనిల్‌కుంబ్లే రికార్డునుబ్రేక్‌చేసేందుకు పట్టుదలతో ఉన్నాడు. అశ్విన్,జడేజా వ్యక్తిగత రికార్డుల్ని ఎక్కువ పట్టించుకుంటారని కెప్టెన్‌రోహిత్‌శర్మ ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. నాగ్‌పూర్‌వేదికగా జరిగిన తొలిటెస్టులో అశ్విన్ ఎనిమిది వికెట్లు తసీప్తే భారత జట్టు ఇన్నింగ్స్ 132 పరుగులతేడాతో విజయం సాధించింది. ఢిల్లీ టెస్టులోనూ అశ్విన్ ఆరువికెట్లు తీస్తే టీమిండియా ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఇండోర్‌పిచ్‌కూడా స్పిన్‌కు అనుకూలించినా అశ్విన్‌ను ఎదుర్కొనడం ఆసీస్ బ్యాటర్లకు కష్టమే. దానికతోడు నాలుగు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే 0:2తో వెనకబడిన ఆసీస్‌జట్టు ఒత్తిడిలో ఉంది. ఇప్పటికే నలుగురు ప్యేలర్లు స్వదేశానికి వెళ్లిపోయారు. పాట్‌కమిన్స్, డేవిడ్ వార్నర్, జోష్ హేజిల్‌వుడ్‌లు, స్పిన్నర్ ఆస్టిన్ ఆగర్‌లు వెనక్కిపోయారు.

## స్వదేశంలో మ్యాచ్‌లకు వైస్ కెప్టెన్ అనవసరం

### టీమిండియా మాజీకోచ్ రవిశాస్త్రి

**న్యూఢిల్లీ:** టీమిండియా బ్యాటర్ కెఎల్‌రాహుల్ కొంతకాలంగా ఫామ్‌కోల్పోయి పరుగులు రాబట్టడానికి ఇబ్బందులు పడుతున్నాడు. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఇప్పటివరకూ జరిగిన రెండు టెస్టుల్లోను విఫలం అయ్యారు. ఈ క్రమంలోనే మిగిలిన రెండు టెస్టులకు జట్టుని ప్రకటించిన బిసిసిఐ కెఎల్‌రాహుల్ పేరుపక్కన వైస్‌కెప్టెన్ ట్యాగ్ తొలగించింది. ఆబాధ్యతలు మరెవ్వరికీ ఇవ్వలేదు. రోహిత్‌కు ఇపుడు డిప్యూటీగా ఎవరు వస్తారన్న చర్చ నడుస్తోంది.



కొందరు మాజీలు జడేజా పేరుసూచిస్తుంటే మరికొందరు అశ్విన్‌పేరును చెపుతున్నా రు. అయితే స్వదేశంలోజరిగే ఈ సిరీస్‌కు వైస్ కెప్టెన్ అవసరం లేదని భారత మాజీ కోచ్‌రవిశాస్త్రి వెల్లడించాడు. వైస్‌కెప్టెన్ ఫామ్‌లో లేనపుడు తుది జట్టు ఎంపిక క్లిష్టతరంగా ఉంటుందన్నాడు. కెఎల్ రాహుల్ ఫామ్ ఆతడి మానసికస్థితిగురించి జట్టు యాజమాన్యానికి తెలుసని శాస్త్రి అన్నాడు. మంచిఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్‌ని ఎలా ఉపయోగించుకోవాలనేదానిపై టీమ్‌మేనేజ్‌మెంట్ స్పష్టతతో ఉందన్నాడు. టీమిండియాకు వైస్‌కెప్టెన్ అవసరం లేదన్న నమ్మకం ఎప్పుడూ ఉందని,వైస్‌కెప్టెన్ ఆడకపోతే ఆతడి స్థానం ఎవరైనా తీసుకోవచ్చని, స్వదేశంలో మ్యాచ్‌లకు వైస్‌కెప్టెన్ ఉండాల్సిన అవసరం లేదన్నాడు. భారత్‌లో ప్రతిభకు కొదవేలేదని, ఆటగాడు జట్టులో కొనసాగాలంటే నిలకడగా రాణించాలనిచెప్పాడు. ఫామ్‌లో లేనపుడు ఆటగాళ్లు కొంత విరామం తీసుకోవడం మంచిదని విరామంతర్వాత వారు బలంగాపుంజుకునిరాణిస్తారన్నాడు. తాను కోచ్‌గా ఉన్నపుడు ఫామ్‌లో లేనందుకు పుజారాను తప్పించామని, తర్వాత జట్టులోకి వచ్చిన ఆతడు శతకాలు బాదాడని గుర్తుచేసాడు. కెఎల్‌రాహుల్‌ని పక్కనపెట్టామని, అనంతరం బలంగా తిరిగొచ్చి రాణించాడన్నాడు.

# ఒకే ఒక్కపరుగుతో చివరినిమిషంలో గెలుపు

## సౌత్ ఆస్ట్రేలియాపై టాస్మానియా విక్టరీ

**హోబర్ట్:** ఆస్ట్రేలియా వుమన్స్ నేషనల్ క్రికెట్‌లీగ్ ఫైనల్ మ్యాచ్‌లో ఆసక్తికర పరిణామాలు జరిగాయి. మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠతో నడిచింది. దక్షిణ ఆస్ట్రేలియా టాస్మానియా జట్లమధ్య జరిగిన ఈ ఫైనల్‌మ్యాచ్ ఆసాంతం ఉత్కంఠను రేకెత్తించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన టాస్మానియా నిర్ణీత 50 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత వర్షం ఆటంకంతో మ్యాచ్‌ను 47 ఓవర్లకు కుదించి డక్‌వర్త్‌లూయిస్ పద్దతిలో దక్షిణ ఆస్ట్రేలియాకు 243 పరుగుల టార్గెట్ ఇచ్చాడు. ఈ క్రమంలో చివరినిమిషం వరకూ సౌత్‌ఆస్ట్రేలియా గెలుపుదిశగా సాగింది. చివరి ఓవర్‌కుముందుసమీకరణలు మారిపోయాయి. చివరి ఓవర్‌లో దక్షిణ ఆస్ట్రేలియా విజయానికి నాలుగుపరుగులు కావాలి.చేతిలో ఐదు వికెట్లు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సౌత్ ఆస్ట్రేలియా జట్టు గెలుపు ఖాయం అనుకున్నారు. సౌత్ ఆస్ట్రేలియా జట్టు చివరి ఓవర్‌లో ఐదు వికెట్లు నష్టపోయి కేవలం ఒకే ఒక్కపరుగుమాత్రమే చేసి పరుగు తేడాతో ఓటమి పాలయింది. టాస్మానియా బౌలర్ కోయటే ఆఖరి ఓవర్‌లో మ్యాజిక్‌చేసింది. కేవలం ఒక్కపరుగు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీయడంతోపాటు రెండురనౌట్లుచేసి తన జట్టును వరుసగా రెండో ఏడాదికూడా ఛాంపియన్‌గా నిలిపింది.



## అరుదైన రికార్డుకు చేరువగా రోహిత్‌శర్మ



**న్యూఢిల్లీ:** భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన రికార్డుముంగిట ఉన్నాడు. ఆస్ట్రేలియాతో ప్రస్తుతం బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో టీమిండియా తలపడుతుండగా ఇప్పటికే ముగిసిన తొలిరెండు టెస్టుల్లోనూభారత్ గెలిచింది. ఇక మూడో టెస్టుమ్యాచ్ ఇండోర్‌వేదికగా మార్చి ఒకటిన ప్రారంభం కానుంది. మూడో టెస్టులోభారత్‌జట్టు గెలిస్తే కెప్టెన్ రోహిత్‌శర్మ ఖాతాలో అరుదైన రికార్డు చేరుతుంది. భారత జట్టు పగ్గాల్ని కోహ్లీనుంచి అందుకున్న రోహిత్‌శర్మ ఇప్పటివరకూ నాలుగు టెస్టుల్లో టీమిండియాని నడిపించాడు. నాలుగు టెస్టుల్లోను భారత్ జట్టు విజయం సాధించింది. ఇండోర్‌టెస్టుమ్యాచ్ ఐదోదికాగా ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత క్రికెట్ చరిత్రలో కెప్టెన్‌గా ఐదు టెస్టుల్లో విజయాలు సాధించిన తొలి క్రికెటర్‌గా రోహిత్‌శర్మ రికార్డుసాధిస్తాడు. మాజీ కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, మహేంద్రసింగ్‌ధోనీ, విరాట్‌కోహ్లీకి ఈరికార్డుసాధ్యం కాలేదు. రోహిత్‌శర్మ సాధిస్తే ఆతడే నంబర్‌వన్ రికార్డు హోల్డర్‌గా ఉంటాడు. భారత్ జట్టు ఇప్పటికే 2:0తో ఆధిక్యంలో ఉంది. తొలిరెండు టెస్టుల్లో భారత స్పిన్నర్లు జడేజా, అశ్విన్ దెబ్బకి ఆస్ట్రేలియా బ్యాటర్లు విలవిల్లాడారు. ఇండోర్‌పిచ్‌కూడా స్పిన్‌కు అనుకూలించే సూచనలున్నాయి. దాంతో ఈమ్యాచ్‌లోనూ టీమిండియానే గెలుస్తుందన్న అంచనాలు ఎక్కువయ్యాయి.

# ఉజ్జయిని దేవాలయంలో రాహుల్ పూజలు



**ఇండోర్:** ఫామ్‌లేక సతమతం అవుతున్న టీమిండియా స్టార్ ఓపెనర్ కెఎల్‌రాహుల్ దేవాలయాలు సందర్శిస్తున్నాడు. గడ్డుపరిస్థితులనుంచి బైటపడేందుకు పూజలుచేస్తున్నాడు. బాలివుడ్‌స్టార్ సునీల్‌శెట్టికుమార్తె అతియాశెట్టిని పెళ్లాడిన రాహుల్ తన ఫామ్‌లేమిపై నిరాశతో ఉన్నాడు. ఢిల్లీ టెస్టు మూడురోజుల్లోనే ముగియడంతో భారత ఆటగాళ్లకు బిసిసిఐ ఆరురోజులు విశ్రాంతి ఇచ్చింది. దీనితో రాహుల్ తన ఫ్యామిలీతో గడుపుతున్నాడు. సతీమణి అతియాశెట్టితోకలిసి ఇండోర్‌క సమీపంవలోనే ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయాన్ని దర్శించుకున్నాడు. రాహుల్ అతియాతోపాటు కుటుంబసభ్యులు కూడా పాల్గొన్నారు. తెల్లవారుఝామున శివుడికి ఇచ్చే భస్మ హారతిలో రాహుల్ అతియా దంపతులు పాల్గొన్నారు. నవగ్రహాల పూజలుకూడాచేసారు. ఇండోర్‌వేదికగా మార్చి ఒకటినుంచి మూడో టెస్టుప్రారంభం అవుతుంది. రాహుల్‌కు చివరిఛాన్స్‌గా తుదిజట్టులోకి తీసుకోనున్నారు. ఈ మ్యాచ్ విఫలం అయితే రాహుల్‌కెరీర్‌ప్రమాదంలోపడినట్లే. దక్షిణాఫ్రియాలోని సెంచూరియన్ వేదికగా సెంచరీచేసిన తర్వాత రాహుల్ ఒక్క ఇన్నింగ్స్‌కూడా చెప్పుకోదగిన రీతిలో లేదు. ఆ మ్యాచ్తర్వాత రాహుల్‌సగటు 15.90 మరీ దారునంగా ఉంది. గడచిన పది ఇన్నింగ్స్‌లో రాహుల్ కనీసం 30 పరుగులుకూడాచేయలేదు.

# ఐపిఒకు మీషో మెగా ప్లాన్..

**ముంబై, ఫిబ్రవరి 26:** ఇ-కామర్స్ రంగంలో దేశీయ సంస్థ మీషో వేగంగా ముందుకు సాగుతోంది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఈ స్టార్టప్ విజయవంతంగా వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఫండింగ్ వింటర్ కారణంగా దేశంలోని స్టార్టప్ కంపెనీలు ప్రస్తుతం ఫండింగ్ క్రంచ్



ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలో మీషో చివరగా నిధుల సేకరణ దాదాపు 15 నెలల క్రితం సెప్టెంబరు 2021లో నిర్వహించింది. అప్పట్లో ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, బి కేపిటల్ గ్రూప్ నేతృత్వంలో 570 మిలియన్ డాలర్లు సిరీస్ ఎఫ్ రౌండ్‌ను సేకరించింది. దీనికి ఆరు నెలల ముందు సిరీస్ ఇ రౌండ్ కింద సాఫ్ట్ బ్యాంకు విజన్ ఫండ్ నేతృత్వంలో 300 మిలియన్ డాలర్లను సేకరించింది. ఫండింగ్ శీతాకాలం మధ్య బెంగళూరుకు చెందిన మీషో తన తదుపరి రౌండ్ నిధుల సమీకరణ కోసం ముఖ్యంగా చివరి దశ డీల్స్ విషయంలో కంపెనీ సహ వ్యవస్థాపకుడు, సిఇఒ విదిత్ ఆత్రే నిరుత్సాహంగా ఉన్నారు. అయితే ప్రస్తుతం మీషో ఒక రౌండ్ నిధుల కోసం ప్రయత్నించాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు. 2021లో తమకు అవసరమైన దానికంటే ఎక్కువ డబ్బును సేకరించడం తమ అదృష్టమని ఆయన వెల్లడించారు. కావాల్సిన దానికంటే ఎక్కువ నిధులు బ్యాంకుల్లో ఉన్నాయని, వాటితో వ్యాపారాన్ని ఆరోగ్యకరంగా నిర్వహించగలమని స్పష్టం చేశారు. రానున్న కాలంలో తదుపరి రౌండ్ నిధులను ఐపిఒ రూపంలో ఈక్విటీ మార్కెట్ నుంచి సేకరించే అవకాశం ఉందని ఆత్రే అన్నారు. అయితే వీలైనంత త్వరగా లాభదాయకత సాధించాలనేది కంపెనీకి 2023లో ఉన్న లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఇది జరిగితే బయటి నుంచి నిధులను సేకరించాల్సిన అవసరం చాలా తక్కువగా ఉంటుందని వివరించారు. ఇ-కామర్స్ స్టార్టప్ మీషో దేశీయ, గ్లోబల్ ఇన్వెస్టర్ల నుంచి అత్యధి కంగా ఒక బిలియన్ డాలర్ల వెంచర్ కేపిటల్‌ను సేకరించిన స్టార్టప్‌లలో ఒకటిగా ఉంది. ఆగస్టు 2019-సెప్టెంబరు 2021 మధ్య కాలంలో కంపెనీ విలువ 700 మిలియన్ డాలర్ల నుంచి 4.9 బిలియన్లకు చేరుకుంది. అయితే కంపెనీ ప్రస్తుతం లాభదాయకంగా మారినవెంటనే ఐపిఒకు వెళ్లేందుకు సిద్ధంగా ఉందని సమాచారం. రానున్న కొన్ని నెలల్లోనే కంపెనీ లాభదాయకతమైనదిగా మారుతుందని యాజమాన్యం ఆశిస్తోంది.

# టెలికంలోనూ ఉద్యోగుల కోత షురూ

**ముంబై, ఫిబ్రవరి 26:** ఆర్థిక మాంద్యం భయాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు కూడా ఉద్యోగులను తొలగించక తప్పని పరిస్థితి నెలకొందని చెబుతున్నాయి. ఖర్చులను తగ్గించుకునేందుకు కంపెనీలు నానా బాధలు పడుతున్నాయి. ఐటి సంస్థలే కాకుండా ఇతర రంగాలకూ ఈ ట్రెండ్ విస్తరిస్తోంది. తాజాగా ఈ లిస్టులోకి మరో కంపెనీ వచ్చి చేరింది. 8వేలకు పైగా సిబ్బందిని సాగనంపనున్నట్లు ప్రకటించింది. భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించనున్నట్లు టెలికమ్యూనికేషన్ పరికరాల తయారీ సంస్థ ఎరిక్సన్ తెలిపింది. ఖర్చులు తగ్గించుకునే చర్యల్లోభాగంగా ప్రపంచవ్యాప్తంగా 8,500 మంది సిబ్బందిని ఇంటికి పంపనున్నట్లు వెల్లడించింది. ఇందులో అదనంగా స్వీడన్ లోని తన శ్రామిక శక్తిలో దాదాపు 1,400 మందిని తీసివేయాలని చూస్తున్నట్లు చెప్పింది. ఇప్పటివరకు టెక్ కంపెనీల నుంచి ఎక్కువగా వింటున్న లేఆఫ్‌లు, ప్రస్తుతం టెలికం పరిశ్రమకూ వ్యాపించినట్లు అర్థమవుతోంది.



'ఆయా దేశాల్లోని స్థానిక చట్టాలను అనుసరించి ఉద్యోగుల తొలగింపు కొంత భిన్నంగా ఉంటుంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లోని సిబ్బందికి విషయం తెలిపాం' అని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్జే ఎఖోల్మ్ తన మెమోలో తెలిపారు. వరుసగా నాలుగవ త్రైమాసికం లోనూ సంస్థ ఆదాయం అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. 5జి పరికరాల అమ్మకాల్లో అధిక మార్జిన్ ఉన్న అమెరికాలోనూసేల్స్ మందగించాయి. తద్వారా ఈయేడాది చివరి నాటికి 880 మిలియన్ డాలర్ల ఖర్చు తగ్గించుకోవాలని కంపెనీ చూస్తోంది. ఇందులో భాగంగానే లేఆఫ్‌ల నిర్ణయం తీసుకుంది. ఖర్చులను తగ్గిం చుకోవడం కోసం ఉద్యోగుల సంఖ్యను కుదించడంతో పాటు కన్సల్టెంట్లు, రియల్ ఎస్టేట్ విభాగాల్లోనూ పొదుపు చర్యలు ప్రారంభించినట్లు కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ కార్ల్ మెల్లాండర్ గతంలో తెలిపారు.

# భారత్‌లోకి మరో ఇ-కామర్స్ దిగ్గజం

**ముంబై, ఫిబ్రవరి 26:** భారత్‌లోకి మరో ఇ-కామర్స్ దిగ్గజం అడుగుపెట్టిం ది. లిస్బన్ కేంద్రంగా నడిచే జూమ్ భారత్‌లోని ఎనిమిది నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించింది. ముంబై, న్యూఢిల్లీ, ఇండోర్, సూరత్, జైపూర్, రూర్కీ, లుథియానాలలో స్థానిక వ్యాపారులు, ఎగుమతిదారుల కోసం ఒక వేదికను ప్రారంభించింది. ఇందులో ఇప్పటికే 350 మందికిపైగా వ్యాపారులు నమోదు చేసుకున్నారు. వీరిలో సగం మంది డైరెక్ట్ టు కస్టమర్ వ్యాపారాల్లో ఇంతకుముందు ఎప్పుడూ తమ ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్‌లో విక్రయించలేదు. వారంతా ఇప్పుడు జూమ్ ద్వారా మొదటిసారి అంతర్జాతీయ మార్కెట్‌లను చేరుకోగలిగారని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఫ్యాషన్, జ్యుయెల్లరీ, క్రిస్టల్ హీలింగ్, హెల్త్ అండ్ బ్యూటీ, హెల్త్ సప్లిమెంట్స్, స్కిన్ కేర్, హెయిర్ కేర్, ఉమెన్స్ ఫ్యాషన్, యాక్సెసరీస్ వంటి విభాగాల్లో ఉత్పత్తులను అందిస్తోన్న



ఈ జూమ్ కంపెనీ భారత్‌లో హెల్మెట్‌లు, కవచాలు, తేనెటీగల పెంపకందారుల ఉత్పత్తులు, గుర్రాలకు జీనులు, వివిధ రకాల రత్నాలు, తివాచీలు, సాంప్రదా య వస్త్రాల వంటి ఉత్పత్తుల విక్రయాలను ప్రారంభించింది. తాము 2022 ప్రారంభం నుంచే భారత్‌లోని వ్యాపారులతో అనుసం ధానం కోసం ప్రయత్నిస్తున్నామని, ఇందులో పూర్తిగా విజయవంతం కాకపోయినప్పటికీ టాప్-5 కొత్త కంపెనీలలో ఒకటిగా నిలిచామని కంపెనీ ఆసియా-పసిఫిక్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ తెలిపారు. జూమ్ ఇ-కామర్స కంపెనీని 2016లో లాట్వియాలో స్థాపించారు. 2023 నాటికి భారత్ ఈ సంస్థకు టాప్2 గ్లోబల్ మార్కెట్‌గా నిలుస్తుందని, దీని బీటూసీ ఇ-కామర్స్ మార్కెట్ విలువ 2023 నాటికి 25.8 శాతం వృద్ధితో 5.57 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని గ్రాండ్‌వ్యూ రీసెర్చ్ అంచనా వేసింది.

# 2వేల మంది ఉద్యోగులను నియమిస్తున్న మెట్రో బ్రాండ్స్!

**ముంబై, ఫిబ్రవరి 26:** దేశీయంగా ఉద్యోగుల తొలగింపుల ట్రెండ్ కొనసాగుతున్న వేళ ప్రముఖ ఫుట్‌వేర్ కంపెనీ మెట్రో బ్రాండ్స్ వేలాది మంది ఉద్యోగులను నియమించుకోనున్నట్లు ప్రకటించింది. అందులో భాగంగా 2025 నాటికి కంపెనీ ప్రారంభించబోయే కొత్త స్టోర్లలో కంపెనీ 1500-2000 మంది సిబ్బందిని తీసుకుంటామని మెట్రో బ్రాండ్స్ సిఇఒ ఓ ప్రకటనలో తెలిపారు. గతేడాది చివరి నాటికి తాము దేశవ్యాప్తంగా 720 స్టోర్లను, సుమారు 4000 మంది ఉద్యోగులను కలిగి ఉన్నాం. కొత్తగా ఏర్పాటుచేసే స్టోర్ల కోసం ఎక్కువ మంది బ్యాక్ ఆఫీస్ సిబ్బంది అవసరం ఉంటుందని సిఇఒ నిస్సాన్ జోసెఫ్ అన్నారు.



అధిక ఖర్చుకు వెనకాడని వినియోగదారులు, వారి వ్యయం పెరగడం వంటి అంశాలు మెట్రో బ్రాండ్ అమ్మకాల వృద్ధికి దోహదపడుతున్నాయని ఆయన తెలిపారు. గత డిసెంబర్ ఆఖరు నాటికి ఈ ఆర్థిక సంవత్సరం తొమ్మిది నెలల కాలంలో కంపెనీ ఆదాయం 68శాతం పెరిగింది. దేశీయంగా మధ్యతరగతి కుటుంబాల ఆదాయంలో పెరుగుదలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో వినియోగదారుల నుంచి కొనుగోళ్లు పెరుగుతాయని, అందుకు అనుగుణంగా కొత్త స్టోర్ల ఏర్పాటు ప్రణాళిక వేగవంతం చేయాలని భావిస్తున్నట్లు జోసెఫ్ వెల్లడించారు. ముఖ్యంగా చిన్న నగరాలపై తాము దృష్టిసారిస్తామని ఆయన పేర్కొన్నారు.

## వాణిజ్యం

# ఇన్వెస్టర్లకు లాభాలు పంచిన మల్టీబ్యాగర్

**ముంబై, ఫిబ్రవరి 26:** స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన చాలా కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లు, స్టాక్ స్ప్లిట్, మధ్యంతర డివిడెండ్ వంటివి అందిస్తుంటాయి. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు బలమైన లాభాలను అందిస్తాయి. అలాంటి కోవకు చెందినదే జ్యోతి రెసిన్స్ అండ్ అడెసివ్స్ లిమిటెడ్ స్టాక్. ఈ స్మాల్‌క్యాప్ కెమికల్ స్టాక్ ఇటీవల 2:1 నిష్పత్తిలో బోనష్ షేర్లను జారీచేసింది. అంటే ఒక్కో షేరుకు రెండు బోనస్ షేర్లను అందించింది. యేడాది కాలంలో భారతీయ స్టాక్ మార్కెట్ సృష్టించిన మల్టీబ్యాగర్ స్టాక్‌లలో జ్యోతి రెసిన్ షేర్ కూడా ఒకటి. ఈ స్మాల్‌క్యాప్ కెమికల్ స్టాక్ ధర ఈ కాలంలో రూ.535 స్థాయి నుంఇచ రూ.1281 స్థాయికి పెరిగింది. దీంతో పెట్టుబడిదారులు 140శాతం రాబడిని పొందారు. గడచిన ఐదేళ్ల కాలాన్ని గమనిస్తే స్టాక్ ధర రూ.22.55 నుంచి రూ.1281 స్థాయికి చేరుకుంది. అంటే ఈ కాలంలో ఏకంగా 5600 శాతం రాబడిని అందించింది. అలాగే దశాబ్దకాలాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లయితే స్టాక్ ధర రూ.3.25 స్థాయి నుంచి రూ.1281 స్థాయికి పెరిగింది. అంటే దీర్ఘకాలం పెట్టుబడినికొనసాగించిన వారికి స్టాక్ 39,300 శాతం రాబడిని అందించింది. బిఎస్ఇ అధికారిక వెబ్‌సైట్ సమాచారం ప్రకారం కెమికల్ మల్టీబ్యాగర్‌స్టాక్ సెప్టెంబరు 8, 2022 న 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను జారీచేసింది. 10యేళ్ల కిందట ఎవరైనా ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో లక్షరూపాయలు ఇన్వెస్ట్ చేసే దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉంటే వారికి రూ.3.25 చొప్పున 30,769 షేర్లు ఉండేవి. దానిపై కంపెనీ ఇచ్చిన బోనస్ కలుపుకుంటే మొత్తం షేర్ల సంఖ్య 92,307కి చేరుకుంటుంది.



# ఎస్‌బిఐ యోనో యూజర్లపై సైబర్ హ్యాకర్ల నజర్

**ముంబై, ఫిబ్రవరి 26:** భారతీయ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) తమ వినియోగదారులపై సైబర్ నేరగాళ్లు వల విసురుతున్నారు. ముఖ్యంగా ఎస్‌బిఐ యోనో యాప్ వాడుతున్న వారిని టార్గెట్ చేశారు. యోనో విషయంలో వచ్చే సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి)సూచించింది. ప్రియమైన ఎస్‌బిఐ వినియోగదారుడా, మీ యోనో ఖాతా బ్లాక్ అవుతుంది. పాన్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవాలని ఈ కింద లింక్‌ను క్లిక్ చేయండి అంటూ మోసపూరిత సందేశాలను పంపుతూ ఎస్‌బిఐ వినియోగదారులను సైబర్ మోసగాళ్లు టార్గెట్ చేస్తున్నారని పేర్కొంది. ఇటువంటి సందేశాలు, ఇ-మెయిల్స్‌కు స్పందించవద్దని సూచించింది. సైబర్ నేరగాళ్లు పంపే ఈ సందేశాల్లోని లింక్స్ ఓపెన్ చేస్తే ఖాతాలో డబ్బులు మాయం అవుతాయని తెలిపింది. ఇలాంటి సందేశాలు వస్తే వెంటనే రిపోర్ట్‌డాట్‌పిషింగ్‌ఎస్‌బిఐడాట్‌కామ్‌డాట్‌ఇన్‌లో రిపోర్ట్ చేయాలని పిఐబి ప్రజలకు సూచించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఖాతా నంబర్, పాస్‌వర్డ్‌లు, ఒటిపి సహా ఇతర సున్నిత, వ్యక్తిగత సమాచారిన్న మెసేజ్‌ల రూపంలో పంపొద్దని ఎస్‌బిఐ చెబుతోంది. సైబర్ నేరగాళ్లు తమ లింక్స్ ద్వారా ఖాతాదారుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి మోసం చేస్తారని తెలిపింది. ఏదైనా సైబర్ నేరం గురించి నేరుగా ఫిర్యాదు చేయాలంటే 1930 నంబర్‌కు ఫోన్ చేసి చెప్పవచ్చని తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.